సాక్షి 24|7
సిద్దిపేట
శనివారం 19-8-2017

హుస్నాబాద్‌లో వంటావార్పుతో కార్మికుల నిరసన (ఫైల్)



ఉద్యమ ఫలం మీకే!

- సిద్దిపేటలో మెడికల్ కళాశాల
- డయాలసిస్ యూనిట్‌తో మేలు
- వైద్యారోగ్య శాఖ మంత్రి లక్ష్మారెడ్డి
- కిడ్నీ బాధితులకు ఉచిత బస్సుపాస్:
- మంత్రి హరీశ్‌రావు వెల్లడి
- డయాలసిస్ కేంద్రం ప్రారంభం



డయాలసిస్ యూనిట్‌లో రోగితో మాట్లాడుతున్న మంత్రులు హరీశ్‌రావు, లక్ష్మారెడ్డి

సాక్షి, సిద్దిపేట:

తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన సిద్దిపేట జిల్లా వాసులు వాటి ఫలాలను పొందడంలోనూ ముందున్నారని వైద్యారోగ్యశాఖ మంత్రి లక్ష్మారెడ్డి అన్నారు. రాష్ట్రం ఏర్పాటైన తర్వాత మహబూబ్‌నగర్‌లో మెడికల్ కళాశాల ఏర్పాటు చేశామని, రెండవది సిద్దిపేటలో ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. దీంతో జిల్లాలోని విద్యార్థులతో పాటు, ప్రజలకు కూడా ఉపయోగకరంగా ఉంటుందన్నారు. శుక్రవారం సిద్దిపేట ప్రభుత్వ ఆస్పత్రిలో ఆయన మరో మంత్రి హరీశ్‌రావుతో కలిసి డయాలసిస్ సెంటర్‌ను ప్రారంభించారు. అనంతరం లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రానికి 40 డయాలసిస్ యూనిట్లు మంజూరయ్యాయని, మొదటిది సిద్దిపేటలో ప్రారంభిస్తున్నామన్నారు. భారీ నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ కిడ్నీ పేషంట్లకు ఉచిత బస్సుపాస్ అందచేస్తామని, పైసా ఖర్చులేకుండా

- మిగతా 2లో▸

‘రంగనాయకసాగర్’ పరిహారం పంపిణీ - 16లో

ఏదీ భద్రత?

- ట్రాన్స్‌ఫార్మర్ రిపేరు కార్మికుల దుస్థితి
- ప్రాణాలు పణంగా పెట్టి ప్రమాదకర పనులు
- అయినా, పనికి తగిన వేతనం కరువు
- 24 గంటలూ రైతులకు అందుబాటులో..
- దక్కే వేతనం మాత్రం అంతంతే..
- 20 రోజులుగా కొనసాగుతున్న ఆందోళన

వెట్టి చేయించుకుంటున్నారు..

పదిహేనేళ్లుగా ఎస్పీఎం కార్మికుడిగా పని చేస్తున్నాను. రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి కష్టపడి పని చేస్తున్నాం. అతి తక్కువ జీతాలతో వెట్టిచాకిరీ చేయించుకుంటున్నారు. మమ్మల్ని ఏజెన్సీ కిందకు తీసుకున్న వారు వేతనాలు చెల్లిస్తున్నా.. విద్యుత్ సంస్థ అధికారుల పర్యవేక్షణలోనే పని చేస్తున్నాం. మాపై పని భారం పెరిగింది.

– మర్యాల మహేందర్‌రెడ్డి, కార్మికుడు, హుస్నాబాద్



హుస్నాబాద్:

అత్యంత ప్రమాదకరమైన ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతులు.. హైటెన్షన్ తీగలతో చెలగాటం.. ప్రాణాలను లెక్క చేయకుండా ఇంజనీర్ చేసే పనుల్ని ఒంటిచేత్తో చేస్తున్న కార్మికుల బతుకులకు భద్రత కరువైంది. పనికి తగ్గ వేతనం లేదు. పైగా తాము చేసే పనిపై ఏఈ మొదలుకొని సీఎండీ వరకు పర్యవేక్షణ.. ట్రాన్స్‌ఫార్మర్ల టెస్టింగ్‌లో ఏదైనా ప్రమాదం జరిగితే మాత్రం వారి కర్మకే వారిని వదిలిపెడుతున్న వైనం.. ఇదీ ఎస్పీఎం కార్మికుల బతుకు చిత్రం. తమ ఉద్యోగాలకు భద్రత కల్పించాలంటూ వీరు కొనసాగిస్తున్న

- మిగతా 2లో▸




లోగుట్టేమిటో?!

అంతా గోప్యం..

గుట్టు చప్పుడు కాకుండా జడ్పీ స్థాయీ సంఘ సమావేశాలు

వివరాలు 2లో ▶

ఉసురుతీసిన అప్పు



అప్పు చేసి దాదాపు ఆరెకరాల్లో వరి, మొక్కజొన్న సాగు చేశాడు. చేతికందకుండానే పంటలు ఎండిపోయాయి. బతుకు భారమైంది. అప్పు ముప్పుగా మారింది. గత్యంతరం లేని పరిస్థితుల్లో ఓ రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. ఇప్పుడు మాకెవరు దిక్కంటూ భార్యాపిల్లలు రోదించడం కంటతడి పెట్టించింది. బండారుపల్లికి చెందిన రైతు తలారి అంజయ్య విషాదాంతమిది.– తొగుట(దుబ్బాక)

వివరాలు 3లో ▶

సంత సంబురం



పల్లెలో సందడి చెప్పడానికి మాటలు.. చూడటానికి కళ్లు సరిపోవు. వారాంతపు సంతే ఇందుకు ప్రత్యేక నిదర్శనం. ఇక్కడ గుండు పిన్నులు మొదలుకొని.. కూరగాయలు, వస్తువులు అందుబాటులో ఉంటాయి. సరసమైన ధరల్లో సరుకులు లభిస్తుండటంతో వారాంతపు సంతలకు గ్రామీణులు తరలివస్తుంటారు. మిరుదొడ్డి మండలంలో వారాంతపు సంతలో బంతిపూలు విక్రయిస్తున్న వ్యాపారి..

- మిరుదొడ్డి(దుబ్బాక)



వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర అధ్యక్షుడు గట్టు శ్రీకాంత్‌రెడ్డి మరిన్ని పదవులు పొందాలని సిద్దిపేట జిల్లా పార్టీ అధ్యక్షుడు జగదీశ్వర్‌గుప్త ఆకాంక్షించారు. శ్రీకాంత్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఆయనను హైదరాబాద్‌లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

– బెజ్జంకి(సిద్దిపేట)

అంతా గోప్యం

- గుట్టుగా స్థాయీ సంఘ సమావేశాలు
- నామమాత్ర ప్రకటనల్లో వివరాల వెల్లడి
- మీడియా ప్రవేశంపై ఆంక్షలు కొనసాగింపు
- వచ్చే సమావేశాల్లో అనుమతిస్తాం: సీఈఓ

సాక్షి, సంగారెడ్డి: జిల్లా పరిషత్ స్థాయీ సంఘం సమావేశాలు క్రమం తప్పకుండా జరుగుతున్నా.. అందులో చర్చిస్తున్న అంశాలు మాత్రం బయటకు వెల్లడించడం లేదు. ప్రభుత్వ శాఖల పనితీరుపై ఎలాంటి చర్చ జరుగుతుందనే అంశంపై స్పష్టత ఉండటం లేదు. గతంలో జిల్లా పరిషత్ సీఈఓగా పనిచేసిన ఓ అధికారిణి.. స్థాయీ సంఘ సమావేశాల వివరాలు బయటకు పొక్కకుండా నిషేధం విధించారు. సదరు అధికారిణి బదిలీపై వెళ్లి పది నెలలు కావస్తున్నా.. పాత విధానమే కొనసాగుతోంది. సమావేశాలు జరిగాయంటూ తూతూ మంత్రంగా పత్రికా ప్రకటనలతో సరిపెడుతున్నారు. మూడు నెలలకోసారి నిర్వహించే జిల్లా పరిషత్ సాధారణ సర్వ సభ్య సమావేశంలో 60కి పైగా ప్రభుత్వ శాఖల పనితీరుపై సమీక్ష జరపాల్సి ఉంటుంది. సమయాభావంతో వ్యవసాయం, విద్యుత్, గ్రామీణ నీటి సరఫరా, గ్రామీణాభివద్ధి వంటి కొన్ని శాఖల పనితీరుపై మాత్రమే చర్చ జరుగుతోంది. అన్ని ప్రభుత్వ విభాగాల పనితీరుపై లోతుగా చర్చించేందుకు జిల్లా పరిషత్ పాలక మండలి సభ్యులతో కూడిన ఏడు స్థాయీ సంఘాలకు బాధ్యత అప్పగించారు. జెడ్పీ చైర్‌పర్సన్‌తో పాటు ఉమ్మడి మెదక్ జిల్లా పరిధిలోని 46 మంది జెడ్పీటీసీ సభ్యులు, ఇద్దరు లోక్‌సభ సభ్యులు, ఆరుగురు ఎమ్మెల్సీలు, పదిమంది ఎమ్మెల్యేలు, ఇద్దరు జెడ్పీ కో ఆప్షన్ సభ్యులు ఈస్థాయీ సంఘాల్లో సభ్యులుగా ఉన్నారు. మొదటి కమిటీ ఆర్థిక, ప్రణాళిక, రెండో కమిటీ గ్రామీణాభివృద్ధి, మూడో కమిటీ, వ్యవసాయం, నాలుగో కమిటీ విద్య, ఆరోగ్యం, ఐదో కమిటీ స్త్రీ, శిశు సంక్షేమం, ఆరో కమిటీ సాంఘిక సంక్షేమం, ఏడో కమిటీ ఇంజినీరింగ్ విభాగాల పనులపై ప్రతీ రెండు నెలలకోమారు సమీక్షలు నిర్వహిస్తాయి. ఆయా అంశాలపై సభ్యులు లేవనెత్తే అంశాలకు అధికారులు వివరణ ఇవ్వడంతో పాటు, సమావేశంలో జరిగిన చర్చలు, తీర్మానాలపై చర్యా నివేదికలు (ఏటీఆర్) సమర్పించాల్సి ఉంటుంది. అయితే స్థాయీ సంఘ సమావేశాల్లో సభ్యులు లేవనెత్తే అంశాలేవీ బయటకు రావడం లేదు.

మారని పాత పద్ధతులు..

జెడ్పీ స్థాయీ సంఘ సమావేశాలకు మీడియా ప్రతినిధులు హాజరు కాకుండా సీఈఓగా పనిచేసిన ఐఏఎస్ అధికారిణి అలుగు వర్షిణి ఆంక్షలు విధించారు. సమావేశ వివరాలు ఇవ్వరాదంటూ ఆదేశాలు జారీ చేయడంతో పాటు ఏటీఆర్‌లు బయటకు రాకుండా తొక్కిపెట్టారు. చైర్‌పర్సన్ సహా, సభ్యుల సూచనలు, సలహాలు ఖాతరు చేయకుండా నిర్ణయాలు తీసుకున్నారు. ఆంక్షలు, నిర్ణయాలపై పాలక మండలి సభ్యులు నిరసన వ్యక్తం చేసినా పట్టించుకోలేదు. జిల్లాల పునర్విభజన నేపథ్యంలో సదరు అధికారిణి బదిలీపై వెళ్లినా.. ఇంకా పాత పద్ధతినే కొనసాగిస్తున్నారు.

ఇటీవలే నా దృష్టికి వచ్చింది ..



మీడియా ప్రవేశంపై గతంలో ఆంక్షలు నిషేధించిన విషయం ఇటీవలే నా దృష్టికి వచ్చింది. వచ్చే సమావేశం నుంచి అపవాదుకు తావులేకుండా, పారదర్శకంగా సమావేశాలు నిర్వహిస్తాం. జనరల్ బాడీ సమావేశాలు ముగిసిన కొద్ది రోజులకే స్థాయి సంఘ సమావేశాలు జరుగుతుండటంతో మీడియా ప్రకటనలు విడుదలచేస్తున్నాం. సమావేశ నివేదికలు అందరికీ అందుబాటులో ఉండేలా చూస్తాం.

– టి.రవి, జెడ్పీ సీఈఓ

పారదర్శకంగా నిర్వహించాలి

కాలుష్యం సహా ఎన్నో అంశాలను తరచూ అటు జనరల్ బాడీ సమావేశాలు, ఇటు స్థాయీ సంఘ సమావేశాల్లో ప్రస్తావిస్తున్నా.. అధికారులు స్పందించడం లేదు. మేము లేవనెత్తే అంశాలు బయటకు రాకుండా నామ మాత్ర మీడియా ప్రకటనలతో సరిపెడుతున్నారు. జనరల్ బాడీ సమావేశాల్లో కీలకమైన అంశాలు ప్రస్తావించకుండా అధికార పార్టీ సభ్యులు అడ్డుకుంటున్నారు. మేము లేవనెత్తే అంశాలు, వాటి పరిష్కారాలు ప్రజల వద్దకు చేరేలా చూడాలి.

– శ్రీకాంత్ గౌడ్, జెడ్పీటీసీ సభ్యుడు, పటాన్‌చెరు

ఉద్యమ ఫలం మీకే!

▶మొదటిపేజీ తరువాయి

డయాలసిస్ చేయించుకోవచ్చని చెప్పారు. 'పేదలకు ఆర్థికంగా ఇబ్బందులు కలగకుండా ప్రైవేట్‌కు ధీటుగా ప్రభుత్వ వైద్యం అందించేందుకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం. వాటిని సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత మీదే' అని అన్నారు. సిద్దిపేట ఆస్పత్రిలో కార్పొరేట్ ఆస్పత్రిని తలదన్నేలా వసతులు కల్పించామని, డాక్టర్లను నియమించామని చెప్పారు. సుఖ ప్రసవం కోసం ఎక్కడా లేని విధంగా బేబీకేర్ సెంటర్ ఏర్పాటు చేశామన్నారు. కేసీఆర్ కిట్ పథకం ఫలితంగా ఒక్క జూలైలోనే సిద్దిపేట ఆస్పత్రిలో 530 ప్రసవాలు జరిగాయని, ప్రభుత్వ ఆస్పత్రిపై ప్రజలకు కలుగుతున్న నమ్మకానికిది నిదర్శనమన్నారు. వ్యయ ప్రయాసలు పడి దూర ప్రాంతాలకు వెళ్లి కిడ్నీ జబ్బుకు డయాలసిస్ చేయించుకునే వారికి సిద్దిపేటలోనే దానిని ఏర్పాటు చేయడం వరం లాంటిదన్నారు. జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు 300 పడకల ఆస్పత్రి నిర్మిస్తున్నామని, కొద్దిరోజుల్లో అందుబాటులోకి రానుందన్నారు. లాభాపేక్షతో పనిచేసే ప్రైవేట్ వైద్యులు కావాలనే సిజేరియన్లు చేస్తున్నారని, దీన్ని కట్టడి చేయాలంటే ప్రభుత్వ ఆస్పత్రుల వైపు ప్రజలు మళ్లాలని మంత్రి పిలుపునిచ్చారు. నార్మల్ డెలివరీలు పెంచాలంటే గర్భిణిలు, వారి అత్త, తల్లి, కుటుంబసభ్యులకు అవగాహన కల్పించాలని, ఈ బాధ్యత అంగన్‌వాడి కార్యకర్తలు తీసుకోవాలని చెప్పారు. ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చుచేస్తుందన్నారు.

దుబ్బాక ఎమ్మెల్యే, రాష్ట్ర అంచనాల సంఘం చైర్మన్ సోలిపేట రామలింగారెడ్డి మాట్లాడుతూ కిడ్నీ వ్యాధికి చికిత్స ఖరీదైనదన్నారు. దూర ప్రాంతాలకు వెళ్లి డయాలసిస్ చేయించుకునేందుకు ఆస్తులు అమ్మకోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. సిద్దిపేటలో ఈ కేంద్రం ఏర్పాటుతో పేదలకు ఊరట కలుగుతుందన్నారు. అయితే కిడ్నీ జబ్బులు రాకుండా తీసుకోవాల్సిన చర్యలపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సి ఉందన్నారు. ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో వైద్యసేవలు అందుతున్నాయన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పద్మాకర్, మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్, డయాలసిస్ సెంటర్ నిర్వాహక బృందం తదితరులు పాల్గొన్నారు.

ఏదీ భద్రత?

▶మొదటిపేజీ తరువాయి

సమ్మె 20వ రోజుకు చేరింది. రాష్ట్రంలో ఎస్‌పీఎం (సెక్షన్ పవర్ మెకానిక్ వర్క్స్) షెడ్లు 220 ఉన్నాయి. ఇందులో 2,500 మంది కార్మికులు పని చేస్తున్నారు. జిల్లాలో హుస్నాబాద్, సిద్దిపేట, తుక్కాపూర్, గజ్వేల్‌లో ఒక్కొక్కటి, బెజ్జంకి, ముత్యాలలో రెండు చొప్పున షెడ్లు ఉన్నాయి. వీటిలో 80 మంది కార్మికులు పని చేస్తున్నారు. రోజూ 8 గంటలు పని చేయాల్సి ఉండగా, 12 గంటలపైనే పనిచేస్తున్నారు. ఎప్పటికప్పుడు ట్రాన్స్‌ఫార్మర్లకు మరమ్మతులు చేసి రైతులకు అందుబాటులో ఉంచడంలో ముందుంటున్నారు. ఇక, సీజన్‌లోనైతే 24 గంటలూ పనే.. ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోవడం వంటి సంఘటనలతో పంటలు ఎక్కడ ఎండిపోతాయనే ఆందోళనతో రైతులు ఆతృతతో కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లను షెడ్లకు తెచ్చిన వెం టనే ఇక్కడి కార్మికులు స్పందిస్తారు. వైండింగ్‌తో పాటు ఇతరత్రా టెస్టింగ్‌లు చేసి రైతుల్ని ఆదుకుంటున్నారు. అయితే, ఇంత చేసినా.. వీరి పని విద్యుత్ సంస్థ రికార్డులకు ఎక్కడం లేదు.

రెంటికీ చెడిన తీరు..

ఎస్‌పీడీసీఎల్ సంస్థ ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతు నిర్వహణకు ఏజెంట్లకు అప్పగించింది. నిబంధనల ప్రకారం ప్రతి షెడ్డులో 12 మంది కార్మికులను నియమించాలి. 10 మందికి కంటే తక్కువగా కార్మికులను పనిలో పెట్టుకొని ఎక్కువ సమయం చేయిస్తున్నారు. ఏజెంట్లే కార్మికులకు వేతనాలు చెల్లిస్తారు. ఇటీవలే ప్రభుత్వం విద్యుత్ సంస్థల్లో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న 25 వేల మంది ఉద్యోగాలను క్రమబద్ధం చేసింది. అయితే, ఈ భాగ్యం ఎస్‌పీఎం కార్మికులకు దక్కలేదు. సంస్థ కింద పని చేసినప్పుడు ఆ సంస్థ ఒక్కో కార్మికుడిపై ఈపీఎఫ్, ఈపీఎస్ చెల్లించాలి. ఇటు సంస్థ కానీ, అటు ఏజెంట్లు కానీ ఆ పని చేయడం లేదు. సంస్థ ఆధీనంలో పని చేస్తున్నట్లుగా ఏజెంట్లు కార్మికుల పేర్లను ఇవ్వలేదు. సంస్థ అడగనూ లేదు. దీంతో వీరికి గుర్తింపు కరువైంది.

అధికారుల పర్యవేక్షణలోనే...

ఏఈ మొదలు సీఎండీ స్థాయి అధికారులంతా షెడ్డు నిర్వహణపై దృష్టి సారించడమే కాకుండా వారి కనుసన్నల్లోనే పని చేయాలి. ట్రాన్స్‌ఫార్మర్లను అన్ని రకాలుగా పరీక్షించాకే రైతులకు అందిస్తారు. టెస్టు చేసే సమయంలో హైటెన్షన్ కరెంట్‌తో ప్రమాదవశాత్తూ షార్ట్‌సర్క్యూట్ వచ్చి కార్మికులకు జరగరానిది జరిగితే పట్టించుకునే దిక్కు ఉండటం లేదు. వారు తమ సంస్థ ఉద్యోగులు కాదన్నట్టు వ్యవహరిస్తున్న దాఖలాలు ఉన్నాయి. తమ చేత ఇంత పకడ్బందీగా పనులు చేయించుకుంటున్న అధికారులు.. తమ పేర్లు మాత్రం సంస్థ జాబితా చేర్చకపోవడంపై ఆందోళనకు గురవుతున్నారు. సబ్‌స్టేషన్ ఆపరేటర్లకు రూ.22 వేల వేతనం ఇస్తుండగా, అత్యంత ప్రమాదపుటంచున పని చేస్తున్న వీరికి రూ.6 వేల నుంచి రూ.8 వేలు మాత్రమే అందిస్తున్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి



ఎన్నో ఏళ్లుగా ప్రాణాలను లెక్కచేయకుండా కష్టించి పని చేస్తున్నం. హైపవర్‌తో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను టెస్టింగ్ చేస్తుంటాం. అత్యంత ప్రమాదకర స్థితిలో పని చేస్తున్న మాకు ఉద్యోగ భద్రత లేదు. ఈపీఎఫ్, ఈపీఎస్ సాకుతో అధికారుల పొరపాట్ల వల్లనే మా బతుకులు రోడ్ల మీదకు వచ్చినయ్.

– రమేష్, కార్మికుడు, హుస్నాబాద్

నేరుగా సంస్థే వేతనాలు చెల్లించాలి



ట్రాన్స్‌ఫార్మర్ల రిపేరింగ్ కార్మికులుగా అధికారుల పర్యవేక్షణలో పని చేస్తున్నాం. అనుక్షణంగా మా పని విధానం, నిర్వహణపై నిఘా ఉంటుంది. కింది స్థాయి నుంచి పై స్థాయి అధికారులంతా మాపై ఒత్తిడి చేసి పని చేయించుకుంటారు. డిప్లొమా చేసిన వారు చేయాల్సిన పనులను మేం చేస్తున్నాం. మాకు ఉద్యోగ భద్రత కల్పించి సంస్థ ద్వారానే వేతనాలు చెల్లించాలి.

– శ్రీనివాస్, కార్మికుడు, హుస్నాబాద్

కలిసొచ్చిన కాలం



కాలం కాని కాలంలో మామిడి కాయలు కాయడం ఒకింత ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. మండల పరిధిలోని అల్వాలలోని ఎంపీటీసీ చుక్క శ్రీనివాస్ ఇంటి పెరటిలో ఉన్న మామిడి చెట్టు.. ఈ వర్షాకాలంలోనూ పూతతో పాటు కాపు కాసింది. దీంతో చుట్టుపక్కల వారు ఆసక్తిగా తిలకిస్తున్నారు. – మిరుదొడ్డి(దుబ్బాక)

రైతు ఉసురు తీసిన అప్పులు

- మూడున్నర ఎకరాల్లో మొక్కజొన్న
- రెండు ఎకరాల్లో ఎండిపోయిన వరి పంట
- పంటల సాగు కోసం చేసిన అప్పులు రూ.2 లక్షలు
- అప్పులు తీర్చే మార్గం కనిపించక తనువు చాలించిన రైతు



మృతదేహం వద్ద రోదిస్తున్న కుటుంబీకులు



అంజయ్య(ఫైల్) ఎండిపోయిన మొక్కజొన్న

తొగుట(దుబ్బాక): అప్పుల బాధతో పాటు సాగు చేసిన పంట కళ్లముందే ఎండిపోతుంటే తట్టుకోలేక రైతు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలోని బండారుపల్లిలో శుక్రవారం చోటు చేసుకుంది. బాధిత కుటుంబీకులు, గ్రామస్తుల కథనం ప్రకారం... బండారుపల్లి గ్రామానికి చెందిన తలారి అంజయ్య(43)కి 1.20 సాగు భూమి ఉంది. అదే గ్రామానికి చెందిన మ్యాకల రాజిరెడ్డి 4 ఎకరాల భూమిని కౌలుకు తీసుకున్నాడు. తన సొంత భూమిలో మొక్కజొన్న సాగు చేశాడు. కౌలుకు తీసుకున్న భూమి 2 ఎకరాల్లో వరి, 2 ఎకరాల్లో మొక్కజొన్న పంట సాగు చేశాడు. పంటల సాగు కోసం పెట్టుబడి, అవసరాల కోసం రూ.2 లక్షలు అప్పు చేశాడు. కాలం కలిసిరాక సకాలంలో వర్షాలు కురియక మూడున్నర ఎకరాల్లో సాగు చేసిన మొక్కజొన్న ఎండిపోయింది. రెండుసార్లు బోరు మోటారు కాలిపోయింది. సకాలంలో రిపేర్ చేయించకపోవడంతో వరి పంట కూడా ఎండిపోయింది. అప్పులు చేసి ఆరుగాలం శ్రమటోడ్చి సాగు చేసిన పంటలు ఎండిపోతుంటే తట్టుకోలేకపోయాడు. కాలం కలిసొచ్చి సాగు చేసిన పంటలు చేతికొస్తే చేసిన అప్పులు తీరిపోతాయని అంజయ్య భావించాడు. పంటలు ఎండిపోవడంతో అప్పులు తీర్చే మార్గం కనిపించకపోవడంతో తీవ్ర మనోవేదనకు గురయ్యాడు. గురువారం ఉదయం వ్యవసాయ పొలం వద్ద విషపు గుళికలు తిని ఇంటికి వచ్చాడు. ఇంటికి రాగానే తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. కుటుంబీకులు వెంటనే అతన్ని సిద్దిపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందాడు. మృతునికి భార్య సులోచన, కూతురు భవ్య(08), వృద్ధులైన తల్లిదండ్రులు ఉన్నారు. పెద్దదిక్కు మృతి చెందడంతో అనాథగా మారిన ఆ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సర్పంచ్ దాసరి రాజవ్వ, ఎంపీటీసీ సభ్యుడు యాదగిరి కోరారు. భార్య సులోచన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ రంగ కృష్ణాగౌడ్ వివరించారు.

భార్య కాపురానికి రావడం లేదని యువకుడి ఆత్మహత్య

హత్నూర(సంగారెడ్డి): భార్య కాపురానికి రావడం లేదని మనస్థాపానికి లోనైన యువకుడు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని దౌల్తాబాద్‌లో శుక్రవారం తెల్లవారుజమున చోటు చేసుకుంది. ఎస్ఐ రాజేష్‌నాయక్ కథనం ప్రకారం... దౌల్తాబాద్ గ్రామానికి చెందిన బొల్లారం దుర్గయ్య కుమారుడు రాము(25) భార్య లావణ్య గత నెల 30న పుట్టింటికి వెళ్లిపోయింది. కాపురానికి రావాలని పెద్దల సమక్షంలో పలుమార్లు పంచాయితీ పెట్టారు. గురువారం ఇరువురి కుటుంబాల మధ్య పెద్దల సమక్షంలో లావణ్యను కాపురానికి రావాలని నచ్చజెప్పారు. కాపురానికి రానని ఆమె తెగేసి చెప్పడంతో మనోవేదనకు లోనైన రాము రాత్రి 10 గంటలకు తన గదిలోకి వెళ్లిపోయాడు. తెల్లవారుజమున ఉదయం 4 గంటల సమయంలో తల్లి సుక్కమ్మ వరండాలోకి వచ్చి చూసింది. ఇంటి పైకప్పు రేకుల పైపుపై చున్నీతో ఉరేసుకుని కొడుకు మృతి చెంది ఉండటాన్ని చూసి ఒక్కసారిగా బోరుల విలపించింది. తన చావుకు భార్య లావణ్యనే కారణమని చీటి రాసి జేబులో పెట్టుకున్నాడని బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడి తండ్రి దుర్గయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ చెప్పారు.

డివైడర్‌ను ఢీకొన్న బైక్

- ఇద్దరికి తీవ్ర గాయాలు
- స్వల్ప గాయాలతో బయటపడిన రాజు



గాయపడిన అనిల్

పటాన్‌చెరు టౌన్: రోడ్డు మధ్యలో గల డివైడర్‌ను బైక్ ఢీకొన్న సంఘటన పటాన్‌చెరు పోలీసుస్టేషన్ పరిధిలో గురువారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం... పటాన్‌చెరు పట్టణానికి చెందిన రాజు, ప్రశాంత్, బీరంగూడకు చెందిన అనిల్ ముగ్గురు స్నేహితులు కలిసి గురువారం అర్ధరాత్రి పటాన్‌చెరు వైపు నుంచి సంగారెడ్డి వైపు వెళ్తున్నారు. ఈ క్రమంలో పటాన్‌చెరు పట్టణంలోని నవపాన్ సమీపంలో వీరు ప్రయాణిస్తున్న బైక్ డివైడర్‌ను ఢీకొంది. దీంతో అనిల్, ప్రశాంత్ తలకు తీవ్ర గాయాలయ్యాయి. రాజు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. తీవ్ర గాయలైన అనిల్, ప్రశాంత్‌ను పటాన్‌చెరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అనంతరం గాంధీకి తరలించారు.

చోరీ కేసులో నిందితుడి అరెస్టు



నిందితుడు గైని విఠల్

సిర్గాపూర్(నారాయణఖేడ్): దొంగతనానికి పాల్పడిన నిందితుడిని పోలీసులు అరెస్టు చేసి.. కోర్టుకు రిమాండ్ చేసిన సంఘటన సిర్గాపూర్ మండలంలోని అంతర్గామలో చోటు చేసుకుంది. ఎస్ఐ మురళీమోహన్ కథనం ప్రకారం... అంతర్గామలోని గైని సాయిలు కుమారుడు విఠల్(30) గ్రామంలోని చర్చిలో ఈ నెల 15, 16వ తేదీల్లో రాత్రి ఆంప్లీఫైయిర్, రెండు డీజే బాక్సులను దొంగతనం చేశాడు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు మరుసటి రోజు అతన్ని పట్టుకుని దేహశుద్ధి చేసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. తానే దొంగతనం చేసినట్లు నిందితుడు అంగీకరించాడు. అతని నుంచి వస్తువులను రికవరీ చేశారు. మైత్రి సాయిలు ఫిర్యాదు మేరకు శుక్రవారం నిందితుడిని కోర్టుకు రిమాండ్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

గంజాయి సాగుపై టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడి



గంజాయి మొక్కలను పీకేస్తున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు

- 2.24 ఎకరాల్లో పత్తి పంట మధ్యలో గంజాయి సాగు
- 410 మొక్కలను ధ్వంసం చేసిన పోలీసులు

సదాశివపేటరూరల్(సంగారెడ్డి): పత్తి పంట మధ్యలో గంజాయి సాగు చేస్తున్న సంఘటన మండల పరిధిలోని మాచిరెడ్డిపల్లి శివారులో శుక్రవారం వెలుగు చేసింది. టాస్క్‌ఫోర్స్ సీఐ శ్రీనివాస్‌రెడ్డి కథనం ప్రకారం... మండల పరిధిలోని కొల్కూర్ గ్రామానికి చెందిన ఫకీర్ దాదాసాహెబ్ మాచిరెడ్డిపల్లి శివారులో 322/4 సర్వే నెంబరు గల 2.24 ఎకరాల వ్యవసాయ భూమిలో పత్తి పంట మధ్యలో గంజాయి చేస్తున్నాడు. నమ్మదగిన సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ పోలీసులు గంజాయి సాగు చేసిన పొలంపై దాడి చేశారు. 2.24 ఎకరాల భూమిలో పత్తి పంటలో సాగు చేసిన 410 గంజాయి మొక్కలను పీకేసే కాల్చారు. నిందితుడు ఫకీర్ దాదాసాహెబ్‌పై కేసు నమోదు చేశారు. నిండితుడిని రిమాండ్ చేసినట్లు టాస్క్‌ఫోర్స్ సీఐ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. దాడిలో ఎస్ఐ భూమేశ్వర్, సిబ్బంది సోమయ్య, అలీమ్, జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

పాముకాటుతో బాలుడి మృతి



మృతిచెందిన శంకర్

రేగోడ్(మెదక్): పాముకాటుతో ఓ బాలుడు మృతి చెందిన సంఘటన మండలంలోని సిందోల్ గ్రామంలో గురువారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం... సిందోల్ గ్రామానికి చెందిన మంగళి లక్ష్మయ్యకు ఎకరమున్నర భూమి ఉంది. పంటలు సరిగ్గా పండకపోవడంతో కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. లక్ష్మయ్య కుమారుడు శంకర్(15) టి.లింగంపల్లిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్నాడు. గురువారం రాత్రి భోజనం చేసిన శంకర్ ఇంట్లో నిద్రపోయాడు. ఈ క్రమంలో శంకర్ నోట్లో నుంచి నురుగలు కక్కుతూ అస్వస్థకు గురయ్యాడు. విషయాన్ని గమనించిన కుటుంబీకులు నారాయణఖేడ్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. శంకర్‌ను పరీక్షించిన వైద్యులు పాము కాటేసిందని నిర్ధారించారు. మెరుగైన చికిత్స కోసం సంగారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యంలో శంకర్ మృతి చెందాడు. శుక్రవారం సాయంత్రం సిందోల్‌లో శంకర్ అంత్యక్రియలు నిర్వహించారు. శంకర్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామ సర్పంచ్ యాదగిరి కోరారు.

వాతావరణం

రానున్న 24 గంటల్లో మహారాష్ట్ర, తెలంగాణ, పశ్చిమ తీరప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. కర్ణాటక, ఒడిశా ఛతీస్‌గఢ్, కేరళ, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో చిరుజల్లుల నుంచి ఓ మోస్తరు వర్షాలు కురవోచ్చు. గుజరాత్, రాజస్తాన్, పంజాబ్, హరియాణాల్లో పొడి వాతావరణం ఉంటుంది.

సిద్దిపేటలో వాతావరణం

గరిష్టం కనిష్టం
28.9°/24.8°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	37.8	29.0
కోల్‌కతా	31.8	29.0
బెంగళూరు	28.9	20.4
ముంబై	31.5	26.0
చెన్నై	34.1	22.2

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట
చిత్తూరు	34.2/24.5	తాడేపల్లిగూడెం	29.4/24.7
తిరుపతి	34.2/24.5	విశాఖపట్నం	28.6/25.8
కడప	33.3/24.5	ఖమ్మం	28.1/19.6
నెల్లూరు	33.2/26.6	కాకినాడ	28.0/26.0
అనంతపురం	32.3/25.1	గుంటూరు	28.0/24.8
నల్లగొండ	31.2/25.6	మెదక్	27.8/21.8
ఒంగోలు	31.1/25.8	విజయవాడ	27.7/25.4
కర్నూలు	30.9/25.9	వరంగల్	27.6/24.5
మహబూబ్‌నగర్	29.7/24.5	ఆదిలాబాద్	27.0/22.6
శ్రీకాకుళం	29.5/25.5	కరీంనగర్	26.6/24.4
విజయనగరం	29.5/25.5	నిజామాబాద్	26.3/24.4
ఏలూరు	29.4/24.7	హైదరాబాద్	26.1/23.9
రాజమండ్రి	29.4/24.7	రంగారెడ్డి	26.1/23.9

బుల్లితెర


W

SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 ఈట్ అవుట్
ఉ.11.30 పొలిటికల్ కారిడార్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 సరదాగా కాసేపు
రా.08.30 బతుకు చిత్రం
రా.09.00 న్యూస్ 360
రా.09.30 జ్యాక్ బాక్స్
రా.10.30 మూవీ మ్యాటర్స్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.09.30 రాముడు భీముడు
మ.12.00 హరే రామ్
మ.03.00 సుబ్బు
సా.06.00 మురారి
రా.09.00 నేరస్థుడు



మూవీస్ నౌ
ఉ.07.00 అండర్ సీజ్ 2
ఉ.10.55 అండర్‌డాగ్
మ.02.45 మోడరన్ టైమ్స్
సా.04.30 ఫస్ట్ బ్లడ్
రా.09.00 శాన్ ఆండ్రియాస్




హెచ్‌బీవో
ఉ.06.00 టార్క్
మ.01.28 10,000 బి.సి.
మ.03.27 ఆర్మర్ ఆఫ్ గాడ్
రా.07.12 ద టక్సెడో
రా.09.00 ద అకౌంటెంట్



స్టార్ మూవీస్
ఉ.07.37 మెన్ ఇన్ బ్లాక్ 2
మ.12.18 ద అవెంజర్స్
మ.03.09 ఐరన్ మ్యాన్ 3
సా.05.51 కెప్టెన్ అమెరికా
రా.09.00 అవతార్



మా మూవీస్
ఉ.07.00 జ్యోతిలక్ష్మి
ఉ.09.00 ఆవారా
మ.12.00 ఎదురులేని మనిషి
మ.03.00 తూనీగ తూనీగ
సా.05.00 రఘువరన్ బీటెక్



జీ సినిమా
ఉ.08.03 ఘాతక్: ద డెస్ట్రాయర్
ఉ.09.55 యోధ నం.1
ఉ.10.59 చోరీ చోరీ చుప్‌కే చుప్‌కే
మ.02.30 మర్ద్
రా.11.30 డేరింగ్‌బాజ్ 2


తిరుమల సమాచారం

తిరుమలలో శుక్రవారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లూ నిండాయి .

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:
ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు
సహస్రదీపాలంకరణ సేవ – ఖాళీ లేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు



కొమురవెల్లి ఆలయ సమాచారం

కొమురవెల్లి(సిద్దిపేట): కొమురవెల్లిలోని శ్రీమల్లికార్జునస్వామి ఆలయంలో శుక్రవారం భక్తుల రద్దీ సాధరణంగా ఉంది. భక్తులు శ్రీమల్లికార్జునస్వామిని ఆలయ ముఖ మండపం నుంచి అర్థ మండపం ద్వారా దర్శించుకున్నారు.

నిత్య పూజలు:
ఆలయంలో తెల్లవారుజామున 4 నుంచి 4:30 వరకు స్వామి వారి మేలుకొలుపు (ఒగ్గ ప్రార్థన). 4:30 నుంచి 5 వరకు సుప్రభాతం. ఉ.5 నుంచి 6 వరకు శ్రీస్వామివారికి తీర్థపు బిందె తెచ్చుట (రుద్రాభిషేకం). మ.12కు మహానివేదన (ద్వార బంధనం). ఉ.6 నుంచి రాత్రి 7 వరకు దైవ దర్శనం. రాత్రి 7:30 స్వామి వారికి నిత్యాభిషేకం. రాత్రి 8:30 నిమిషాలకు ద్వార బంధనం.

ఆర్జిత సేవలు:
ఉ.6 నుంచి ఉ.10 వరకు అభిషేకాలు, ఉ.9 నుంచి సా.6 వరకు వాహనాల పూజలు, ఉ.10:30 నుంచి శ్రీస్వామి వారి నిత్య కల్యాణం, రాత్రి 8 గంటలకు ఒగ్గ ప్రార్థన (పవళింపు సేవ).

ఆలయంలో శనివారం గదుల సమాచారం:
రూ.300 గదులు 82 ఖాళీగా ఉన్నాయి.
రూ.600 గదులు 30 ఖాళీగా ఉన్నాయి.
దేవస్థాన కార్యాలయ ఫోన్: 08710-226201.
ఆలయ ఈఓ రామకృష్ణారావు ఫోన్: 9491000652.
గదుల విచారణ ఇన్‌చార్జి అధికారి ఎం.పోచయ్య ఫోన్: 9553783488.





Padi-Panta

పత్తికి తెగులు.. రైతన్న దిగులు

ఆకుముడత, తెల్లదోమతో రైతుల ఇబ్బందులు
వాతావరణ పరిస్థితులే కారణమంటున్న అధికారులు

కోహెడ(హుస్నాబాద్): వాతావరణంలో నెల కొన్న పరిస్థితులతో పత్తి పంటలు తీవ్రంగా దెబ్బతింటున్నాయి. పత్తి మొక్క వేర్లు కుళ్లిపోతూ.. మొక్క ఎరుపెక్కుతూ ఎండుముఖం పడుతోంది. ఆకుముడత, నల్లతెగులు, తెల్లదోమ పంటలపై ప్రభావంతో గూడ, పూత. పిందెలు నేల రాలుతూ పత్తి తీవ్ర స్థాయిలో దెబ్బతింటోందని రైతులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. అష్టకష్టాలు పడుతూ సాగు చేసిన పత్తి పంట కళ్లముందే పాడవుతుంటే రైతులు ఆందోళన చెందుతున్నారు.

15 వేలు ఎకరాల్లో పత్తి సాగు..

మండల వ్యవసాయ అధికారుల అంచనా ప్రకారం మండల వ్యాప్తంగా 15 వేలు ఎకరాల్లో పత్తి పంట సాగు చేశారు. ఇప్పటికి సుమారు 150 హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నట్లు సమాచారం. అధికారులు స్పందించి పత్తి పంట సాగు క్షేత్రాలను సందర్శించి ఆదుకోవాలని మండల రైతులు కోరుతున్నారు.



ఆకుముడత, తెల్ల దోమ సోకిన పత్తికి మందును పిచికారీ చేస్తున్న రైతు

ఏడెకరాలు సాగు చేస్తున్న..



తెల్లదోమ, ఆకుముడత, బంకపేనుతో పత్తి చేను చెడిపోతున్నది. గూడ, పూత రాలుతున్నది. సార్లు పంటను పరిశీలించాలి. మమ్ములను ఆదుకోవాలి.

– మంద ప్రభాకర్, పత్తి రైతు, కోహెడ

జాగ్రత్త పాటించాలి..



పత్తి పైరు మురిగిపోతూ.. ఎరుపెక్కుతున్న పత్తికి బ్లైయ్‌టాక్స్ (సీఓసీ), ట్రిబుల్ 19 మైక్రో న్యూట్రిన్స్ మందును లీటరు నీటిలో ఒక గ్రాము చొప్పున పత్తి మొక్క వేరు భాగంలో, పత్తి మొక్క ఆకులపై పిచికారీ చేయాలి. ఆకుముడత, తెల్లదోమ, నల్లపేను సోకిన పత్తికి మోనోక్రోటోఫాస్, స్టార్‌టీన్ పౌడర్‌ను కలిపి పిచికారీ చేయాలి.

– కాటంరాజు, ఏఈఓ, కోహెడ


సాగుకు యోగ్యమైన భూమిని అందజేస్తాం

నంగునూరు(సిద్దిపేట):

దళితులకు సాగుకు యోగ్యమైన భూమిని అందజేస్తామని జాయింట్ కలెక్టర్ పద్మాకర్ అన్నారు. శుక్రవారం ఖాత, ఘణపూర్ గ్రామాల్లో 260, 261 సర్వే నంబర్‌లో భూమిని పరిశీలించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ ఖాత గ్రామంలో మొదటి విడుత భూ పంపిణీ కార్యక్రమంలో రైతులకు అందజేసిన భూమిలో మంచి పంటలు పండుతున్నాయన్నారు. రెండో విడుతలో భాగంగా మిగతా రైతులకు సాగుకు అనువైన భూమిని త్వరలోనే అందజేస్తామన్నారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ చరణ్‌దాస్, తహసీల్దార్ విజయభాస్కర్, ఎంపీపీ ఉపాధ్యక్షుడు నర్సింలు గౌడ్, నాయకులు చంద్రారెడ్డి, తిరుపతి, వీఆర్వో యాదగిరి పాల్గొన్నారు.



ఘణపూర్‌లో భూమిని పరిశీలిస్తున్న జేసీ పద్మాకర్



చికెన్ (సుగుణ)	స్కిన్	స్కిన్‌లెస్
	125	145

భవిష్యం

మేషం: కొత్త విషయాలు తెలుసుకుంటారు. ప్రతిభ వెలుగులోకి వస్తుంది. ఉద్యోగలాభం. కార్యసిద్ధి. ఇంటాబయటా అనుకూలం. వ్యాపారాలలో లాభాలు. ఉద్యోగులకు నూతనోత్సాహం.

వృషభం: కొన్ని కార్యక్రమాలను వాయిదా వేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు. కుటుంబ సమస్యలు. అనారోగ్యం. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో కొద్దిపాటి గందరగోళం.



మిథునం: చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. కార్యసిద్ధి. పలుకుబడి కలిగిన వారితో పరిచయాలు. వ్యాపారాలు మరింత పుంజుకుంటాయి. ఉద్యోగులకు హోదాలు.

కర్కాటకం: పనుల్లో జాప్యం. ఆర్థిక లావాదేవీలలో నిరుత్సాహం. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. బంధువులతో మాటపట్టింపులు. వ్యాపార, ఉద్యోగాలలో ఒడిదుడుకులు.

సింహం: కొత్త వ్యక్తుల పరిచయం. శుభవార్తలు. ఆర్థికాభివృద్ధి. కుటుంబంలో శుభకార్యాలు. ఆకస్మిక ధనలాభం. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు పదోన్నతి సూచనలు.

కన్య: ఉద్యోగ ప్రయత్నాలు అనుకూలిస్తాయి. ఆలయాలు సందర్శిస్తారు. సంఘంలో ఆదరణ. వ్యవహారాలలో పురోగతి. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూల పరిస్థితి.

తుల: ఆదాయానికి మించిన ఖర్చులు. బంధువులతో విభేదాలు. శ్రమాధిక్యం. పనుల్లో అవాంతరాలు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి.

వృశ్చికం: ప్రయాణాలు రద్దు. ఆర్థిక ఇబ్బందులు. అనారోగ్యం. కుటుంబసమస్యలు. ఇంటాబయటా ఒత్తిడులు. వ్యాపారాలు, ఉద్యోగాలలో నిరుత్సాహం.

ధనుస్సు: నూతన పరిచయాలు. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. బాకీలు వసూలవుతాయి. దైవదర్శనాలు. విందు వినోదాలు. వ్యాపార, ఉద్యోగాలలో గందరగోళం తొలగుతుంది.

మకరం: సోదరులు,సోదరీలతో సఖ్యత. విందువినోదాలు. యత్నకార్యసిద్ధి. చిన్ననాటి మిత్రుల కలయిక. కార్యసిద్ధి. వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు.

కుంభం: పనుల్లో ఆటంకాలు. రాబడికి మించి ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. ఆలయాలు సందర్శిస్తారు. బంధువుల నుంచి ఒత్తిడులు. వ్యాపార, ఉద్యోగాలు మందగిస్తాయి.

మీనం: ఎంతగా కష్టపడ్డా ఆశించిన ఫలితం కనిపించదు. ఆస్తి వివాదాలు. ఆర్థిక లావాదేవీల్లో ఒడిదుడుకులు. సోదరులతో విభేదాలు. వ్యాపార, ఉద్యోగాలలో సమస్యలు.

– సింహంభట్ల సుబ్బారావు



కొమురవెల్లి(సిద్దిపేట): కొమురవెల్లి మండలం కిష్టంపేట బస్టాండ్ సమీపంలో బీటీ రోడ్డుకు ఆనుకుని నిరుపయోగంగా ఉన్న మంచినీళ్ల బావి ప్రమాదకరంగా మారింది. నిత్యం రద్దీగా ఉండే ప్రధాన రహదారికి సమీపంలో ఉండడంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9866553321

న్యూస్ బాక్స్

ప్రభుత్వంపై విమర్శలు తగవు

చిన్నకోడూరు(సిద్దిపేట): ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని విమర్శించడం ప్రతిపక్షాలకు తగదని టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ములకల కనకరాజు, పీఏసీఎస్ చైర్మన్ కీసరి పాపయ్య అన్నారు. శుక్రవారం వారు మాట్లాడుతూ తెలంగాణను సస్యశ్యామలం చేసేందుకు ప్రాజెక్టుల నిర్మాణం తలపెడితే ప్రతిపక్షాలు విమర్శలు చేయడం తగదన్నారు. ప్రాజెక్టులపై అవగాహనలేమితో ప్రతిపక్ష నాయకులు మాట్లాడటాన్ని ప్రజలు గమినిస్తున్నారన్నారు. తెలంగాణలో రైతుల ఆత్మహత్యలు నిర్మూలించాలనే సాహసోపేత నిర్ణయంతో సీఎం కేసీఆర్ మొదటగా సాగునీటి రంగానికి ప్రాధాన్యం కల్పించారన్నారు. భూ సేకరణలో రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా వారిని ఆదుకుంటూనే దేశంలో ఎక్కడా లేనివిధంగా అభివృద్ధి పనులు చేపడుతున్నారన్నారు. వచ్చే ఖరీఫ్ నుంచి రైతులకు పంట పెట్టుబడుల కింద ఎకరాకు రూ. నాలుగు వేలు అందించేందుకు సర్కారు నిర్ణయించిందన్నారు.

లోకల్ వాయిస్

దారిని బాగుచేయాలి



బెజ్జంకి(సిద్దిపేట): బెజ్జంకి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదుట నుంచి ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే రోడ్డుకు మరమ్మతులు చేయాలి. రోజూ వాహనాల రాకపోకలతో రద్దీగా ఉండే రోడ్డుపై గుంతలు పడి వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేయించి సమస్య పరిష్కరించాలి.

–కొలిపాక రాజు, బీజేపీ నాయకుడు

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో..

మధురస్మృతుల మణిహారం



- ఫొటో ఆల్బమ్– జ్ఞాపకాల సమాహారం
- నేడు ఫొటోగ్రఫీ డే..

కాలంతో పాటే కరిగిపోతున్న మధుర క్షణాలను ఒక్క 'క్లిక్'లో బంధిస్తే అదొక వర్ణశోభితమైన చిత్రం. అలాంటి జ్ఞాపకాలెన్నిటినో కుప్పగా పోసి పొందికగా అమరిస్తే అదో అందమైన ఫొటో ఆల్బమ్.. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా 'సాక్షి' పలు విశేషాలు పాఠకులతో పంచుకుంటోంది.

–చేర్యాల(సిద్దిపేట)

ఆప్తులతో అనుబంధాన్ని పదిలం చేసి, అనుభవాలను, అనుభూతులను భద్రపరిచి గత స్మృతులను తిరిగి కళ్ల ముందు ఉంచుతుంది ఫొటో ఆల్బమ్. మనుషులు దూరమైనా మమతానురాగాల తడియారనీయదు. బాల్యంలో స్నేహితులతో కలిసి చేసిన అల్లరి.. కొత్త బట్టలు వేసి అమ్మానాన్నలు ముచ్చట పడి తీసి దాచుకున్న ఫొటోలు చూసీచూడగానే ముఖం వెలిగిపోతుంది. పుట్టినరోజు, పెళ్లిరోజుల్లో తీసుకున్న చిత్రాలు ఆ ఆనందమయ క్షణాలు జీవితాంతం గుర్తుండేలా చేస్తాయి.

రకరకాల ఆల్బమ్‌లు...

గతంలో ఫొటో ఆల్బమ్‌లలో కొన్నిరకాలే ఉండేవి. ఆధునిక సాంకేతికత అందుబాటులోకి వచ్చాక అభిరుచుల మేరకు అవీ మారుతూ వచ్చాయి. ప్రస్తుతం వందల సంఖ్యలో నమూనాలు అందుబాటులో ఉన్నాయి.

వెబ్ ఆల్బమ్

దూరంగా ఉన్న బంధుమిత్రులతో మధురస్మృతులను పంచుకునేందుకు వెబ్‌ఆల్బమ్ మంచి అవకాశం. ఈ–మెయిల్ ద్వారా, ఆన్‌లైన్‌లో ఇతరులకు పంపేందుకు వెబ్ ఆల్బమ్ ఎంతో ఉపయోగకరం. ఫేస్‌బుక్, ట్విట్టర్, ఆర్కుట్, పికాస్, ఫ్లికర్ వంటి సైట్లలో వీటి వినియోగం ఎక్కువగా కనిపిస్తుంది.

డిజిటల్ ఆల్బమ్

గతంలో ఫొటోలను ప్రింట్ చేసిన తర్వాత ఆల్బమ్ రూపొందించేవారు. కానీ సాంకేతికత విస్తృతంగా అందుబాటులోకి వచ్చిన ప్రస్తుత తరుణంలో తేలికగా డిజిటల్ ఆల్బమ్‌లు తయారుచేస్తున్నారు. వెడ్డింగ్ ఆల్బమ్‌లో ఫొటోలు అందంగా ఆకట్టుకుంటున్నాయి. ఇప్పుడిక ఫొటో ప్రింట్‌లతో కూడిన ఆల్బమ్‌లకు కాలం చెల్లినట్లే.. పదేళ్ల నుంచి వెడ్డింగ్ ఆల్బమ్‌లు అధునాతన హంగులు సంతరించుకుంటున్నాయి. డిజిటల్ కెమెరాలతో తీసిన ఫొటోలను ఫొటోషాప్ ద్వారా కావలసిన పరిమాణంలో అందంగా డిజైన్ చేస్తున్నారు. నెట్ ప్రింట్, గ్లాస్ ప్రింట్, మెటాలిక్ ప్రింట్... ఇలా ఎన్నో రకాలు అందుబాటులోకి వచ్చాయి.

స్నాప్ బుకింగ్...

మధుర స్మృతులను క్రమపద్ధతిలో అమర్చుకుని దాచుకోవడమే స్నాప్ బుకింగ్. పుట్టిన రోజు, తొలిసారి బడికెళ్లిన వేళ, పిక్నిక్‌లు, టూర్లు, శుభకార్యాలూ... ప్రతీదీ సంబరమే.. ఆయా సందర్భాల్లో తీయించిన ఫొటోలను క్రమపద్ధతిలో పేర్చి దాచుకోవడమే స్నాప్‌బుకింగ్ ఆల్బ మ్.




ఖరీదైన ఆల్బమ్‌లు...

గతంలో మార్కెట్‌లో నచ్చిన ఆల్బమ్ కొనుగోలు చేసి వాటిలో ఫొటోలను నచ్చినట్లు అమర్చుకునేవారు. కొన్నాళ్లకు అవి రంగులు వెలిసిపోయినట్లయ్యేవి. కానీ, ఇప్పుడు రూపొందిస్తున్న డిజిటల్ ఆల్బమ్‌లతో అమూల్యమైన జ్ఞాపకాలు పదికాలాలపాటు వన్నె తగ్గకుండా పదిలంగా ఉంటున్నాయి. వాటి ఖరీదు కూడా కొంచెం ఎక్కువే.. మధ్యతరగతి కుటుంబాల వారు పెళ్లిల్లలో ఫొటోలు, వీడియోలు, ఆల్బమ్ కోసం రూ.30 వేల నుంచి రూ.50 వేల వరకు వెచ్చిస్తుండగా శ్రీమంతులైతే లక్షల రూపాయలు వెచ్చిస్తున్నారు. సెలబ్రిటీల విషయానికొస్తే ఫొగ్రాఫర్లకు కనీసం రూ.5లక్షల వరకు చెల్లిస్తున్నారంటే అతిశయోక్తి కాదు. కొన్ని ఆల్బమ్‌లు తెరిస్తే మల్లెల సువాసన, మరి కొన్నింటిలో మధురమైన సంగీతం... ఇలా అభిరుచికి తగినట్లు ఆల్బమ్‌లు తయారు చేయించుకుంటున్నారు. అయితే ఆధునికతను అందిపుచ్చుకోవడంలో మాత్రం పాతకాలం ఫొటోగ్రాఫర్లు కొందరు వెనుకబడుతున్నారనే చెప్పాలి.









గ్రామీణ ఫొటో గ్రాఫర్లకు కష్టమే...



ఆల్బమ్ తయారీలో కొత్తదనంతో గ్రామీణ ప్రాంత ఫొటోగ్రాఫర్లు కనుమరుగవుతున్నారు. గతంలో కుటుంబాల ద్వారా ఆర్డర్లు వచ్చేవి. ఇప్పుడంతా సోషల్ నెట్‌వర్క్‌లు, ఆన్‌లైన్ ద్వారానే ప్రచారాలు, బుకింగ్‌లు చేసుకుంటున్నారు. భారీ పెట్టుబడులు పెట్టి కెమెరాలు కొనుగోలు చేయలేక, చిన్నచిన్న ప్రోగ్రాంలు చేస్తూ కాలం వెల్లదీస్తున్నాం. చేర్యాల మండలంలో దాదాపు 40మంది ఫొటోగ్రాఫర్లున్నారు. టెక్నాలజీని అందిపుచ్చుకోలేక స్టూడియోల్లోనే ఫొటోలు తీసుకుంటున్నాం.

–మహేందర్‌రెడ్డి, చేర్యాల

మొక్కలకు ట్రీ గార్డులు ఏర్పాటు చేయాలి

సంగారెడ్డి అర్బన్:

హరితహారం మొక్కలకు ట్రీగార్డులు ఏర్పాటు చేసి సంరక్షించాలని జెడ్పీచైర్‌పర్సన్ రాజమణి మురళీ యాదవ్ అన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన స్థాయీ సంఘ సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారంలో గత సంవత్సరం నాటిన మొక్కలు చాలా వరకు చనిపోయినం దున ఈ సారి ట్రీగార్డులు ఏర్పాటు చేసి వర్ష భావ పరిస్థితుల్లో మొక్కలకు నీళ్లపోసి సంరక్షించాలన్నారు. సభ్యులు మాట్లాడుతూ గ్రామ, మండల, జిల్లా పరిషత్‌లకు సినరేజ్ గ్రాండ్ ట్రాన్స్‌ఫార్ నిధులు రానందున వెంటనే గ్రాంట్లు విడుదల చేయాలని కోరారు. అవసరమైన రూట్లల్లో కాలేజీ, స్కూల్ విద్యార్థులకు అనుగుణంగా బస్సులు నడుపాలన్నారు. కాలుష్యం వెదజల్లుతున్న పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలన్నారు. శిథిలావస్థలో ఉన్న పాఠశాలలను గుర్తించి కూల్చివేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ద్వారా అమలు చేస్తున్న మీజిల్స్ రూబెల్లా కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులకు ఫోటోకాల్ ప్రకారం ఆహ్వానించాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీసీఈఓ రవి, సభ్యులు రజిమోద్దీన్, శారద, నాగరాజి, రాములుగౌడ్, స్వరూప, కిషన్‌రావు పవార్, జెడ్పీ సూపరింటెండెంట్ ఎం.జెమ్లా ,ఉమ్మడి జిల్లాకు చెందిన ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీచైర్‌పర్సన్ రాజమణి

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

కొండాపూర్(సంగారెడ్డి): సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 8, 9 తేదీల్లో మండల కేంద్రాల్లో ఆందోళనలు చేపట్టారు. అందులో భాగంగానే సెప్టెంబర్ 1న కలెక్టరేట్ ముట్టడి చేపడుతున్నట్లు టీఎస్‌సీపీఎస్‌ఈఏ సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్ పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా స్థానిక అతిథిగృహంలో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్‌తో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఆయా వేదికల ద్వారా వివిధ రకాల ఆందోళన ,పోరాటాలను నిర్వహిస్తున్న ప్రభుత్వం ఏమాత్రం పట్టించు కోవడం లేదన్నారు. సెప్టెంబర్ 1న విద్రోహదినంగా పాటించాలని, ఉపాధ్యాయులందరూ నల్లబ్యాడ్జీలు ధరించి జిల్లా కలెక్టరేట్ ఎదుట నిర్వహించే సామూహిక ధర్నాలో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఉద్యోగులు పాల్గొన్నారు.


వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సంఘ నాయకులు

డిమాండ్ల పరిష్కారం కోసం ఆందోళన

సంగారెడ్డిజోన్: ఇందిర క్రాంతి పథకంలో పని చేస్తున్న మండల కంప్యూటర్ ఆపరేటర్లు, అకౌంటెంట్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు సాయిలు డిమాండ్ చేశారు. శుక్రవారం సంగారెడ్డి కలెక్టరేట్ ఎదుట మండలస్థాయి కంప్యూటర్ ఆపరేటర్లు, అకౌంటెంట్లు చేపట్టిన నిరవధిక సమ్మె మూడో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సీఐటీయూ క్లస్టర్ కార్యదర్శి సాయిలు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడో పీఆర్సీ కమిషనర్ సిఫారసు మేరకు కనీస వేతనం రూ.18 వేలు చెల్లించని పక్షంలో మనుగడ ప్రశ్నార్థక మవుతుందని తెల్పి చెప్పిందన్నారు. అమలు చేయాల్సిన అధికారులు రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరించడంతో ఆందోళన బాట చేపట్టాల్సి వచ్చిందని హెచ్చరించారు. పుష్కరకాలంగా క్షేత్రస్థాయిలో పని చేస్తున్న ఆపరేటర్లు, పని వేళకు మించి సకాలంలో డాటా ఎంట్రీ పూర్తి చేసుకున్న కనీస వేతనాలను అమలు చేయకపోవడం ప్రభుత్వ ద్వంద్వ వైఖరీని నిదర్శనమన్నారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేంత వరకు సీఐటీయూ సంపూర్ణ మద్దతు ఇస్తుందన్నారు. ధర్నాలో జిల్లా అధ్యక్షురాలు కవిత, శోభన్, మోహన్, మంజులతోపాటు వివిధ మండలాలకు చెందిన ఆపరేటర్లు పాల్గొన్నారు.



సమ్మెలో పాల్గొన్న ఆపరేటర్లు

నిరుద్యోగులకు ఉచిత శిక్షణ

సంగారెడ్డి జోన్: నిరుద్యోగ యువతకు ఉపాధిలో ఉచిత శిక్షణ అందిస్తున్నట్లు నేషనల్ అకాడమి ఆఫ్ కన్‌స్ట్రక్షన్ అసిస్టెంట్ డైరెక్టర్ రాము ఒక ప్రకటనలో తెలిపారు. నిర్మాణ రంగంలో వివిధ రకాల వృత్తివిద్యా కోర్సుల్లో శిక్షణ పొందడానికి 19 నుంచి 35 సంవత్సరాలు మధ్య వయస్సు కలిగి ఉన్నవారు శిక్షణకు అర్హులన్నారు. ఆసక్తి గలవారు ఈ నెల 22వ తేదీ వరకు సంగారెడ్డి ప్రభుత్వ ఐటీఐ ఆవరణలోని న్యాక్ శిక్షణ కేంద్రంలో సంప్రదించాలన్నారు. అభ్యర్థులు సర్టిఫికెట్లు, మెమో, బోనోఫైడ్, ఆధార్, రేషన్ కార్డు, ఐదు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలతో హాజరుకావాలన్నారు. జనరల్ వర్క్స్ సూపర్‌వైజర్ కోర్సుకు ఇంటర్ లేదా ఐటీఐ అర్హత కలిగిన వారు, ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్ కోసం 9 లేదా 10వ తరగతి అర్హత కలవారు, ప్లంబింగ్, శానిటేషన్ కోసం 6 నుంచి 10వ తరగతి వరకు చదివిన వారు అర్హులన్నారు. మరిన్ని వివరాల కోసం 9966057942, 9490866293, 9959206337,9640427913 నంబర్లకు సంప్రదించవచ్చన్నారు.

వందశాతం మరుగుదొడ్ల నిర్మాణానికి కృషి

ఝరాసంగం(జహీరాబాద్): జిల్లా పరిధిలో సీసీలు దత్తత తీసుకున్న గ్రామాల్లో ఈనెల చివరివరకు వంద శాతం మరుగుదొడ్లు నిర్మించుకునే విధంగా కృషి చేయాలని జిల్లా ప్రాజెక్టు మేనేజరు యాదయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన ఝరాసంగంలో జరిగిన మండల సమాఖ్య సమావేశంలో ఆయన పాల్గొన్నారు. సమావేశంలో బ్యాంక్‌లింకేజీ, కొత్త సంఘాల ఏర్పాటు, గ్రామ సంఘాల పనితీరు, రికవరీలు, వ్యక్తిగత మరుగుదొడ్లు తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సీసీ ఒక గ్రామాన్ని దత్తత తీసుకోవటం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా 2017–18 ఆర్థిక సంవత్సరంలో జూన్ వరకు రూ.42కోట్ల రుణాలు మంజూరు చేశామన్నారు. గ్రామాల్లోని మహిళా సంఘంలోని సభ్యులు ఆర్థికంగా ఎదిగి, సంఘాలు బలోపేతం కావాలన్నారు. అదే విధంగా గ్రామాల్లో ప్రతి ఇంట్లో వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించుకోవాలన్నారు. సమావేశంలో ఎంపీడీఓ ఎల్లయ్య, మండల సమాఖ్య అధ్యక్షురాలు రాణెమ్మ, ఏపీఎం బాలక్రిష్ణ, సీసీలు నర్సమ్మ, దస్తప్ప, యాదగిరి, మల్లేషం, సంఘాల సభ్యులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న డీపీఎం యాదయ్య

మెడికల్ కళాశాల సాధనకు ప్రజా ఉద్యమం

టీజేఏసీ జిల్లా కన్వీనర్ బీరయ్య యాదవ్

సంగారెడ్డి అర్బన్: సంగారెడ్డికి మెడికల్ కళాశాల సాధన కోసం ప్రజా ఉద్యమాన్ని చేపడతామని జేఏసీ జిల్లా కన్వీనర్ బీరయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం ఐబీ అతిథి గృహంలో విలేకర్లతో మాట్లాడారు. సంగారెడ్డి ప్రభుత్వాసుపత్రికి అనుబంధంగా మెడికల్ కళాశాల మంజూరు ప్రధాన సమస్యగా భావించి అఖిలపక్షం, ప్రజా సంఘాలను కలుపుకొని ఉద్యమిస్తామన్నారు. అందులో భాగంగా ఈ నెల 28న స్థానిక ఐబీ నుంచి పాత బస్టాండ్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహిస్తామన్నారు. జిల్లాలోని అన్ని పట్టణాలు, మండల కేంద్రాల్లో విడతల వారిగా ఉద్యమాలు చేపడుతామన్నారు. సింగూరు జలాలను స్థానిక అవసరాలను ఉపయోగించుటకు ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో జేఏసీ కో–ఆర్డినేటర్ పల్పనూర్ శేఖర్, కో–కన్వీనర్ కె.కళ్యాణ్, జి.లక్ష్మయ్య, నాయకులు ఆర్.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఖేడ్ ఇన్‌చార్జి సర్పంచ్‌గా నజీబ్

నారాయణఖేడ్: నారాయణఖేడ్ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అప్పారావు షెట్కార్‌ను కలెక్టర్ విధుల నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు నారాయణ ఖేడ్ ఇన్‌చార్జి ఈఓపీఆర్డీ వెంకటేశం తెలిపారు. పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఈఓపీఆర్డీ ఉప సర్పంచ్ ఎం.ఎ నజీ బ్‌కు ఇన్‌చార్జి సర్పంచ్‌గా బాధ్యతలు అప్పగించారు. ఈఓపీఆర్డీ ఈ సందర్భంగా మాట్లాడు తూ కలెక్టర్ ఆదేశానుసారం ఉప సర్పంచ్ నజీ బ్‌కు ఇన్‌చార్జి సర్పంచ్‌గా బాధ్యత అప్పగిస్తున్నట్లు తెలిపారు. నిధుల దుర్వినియోగం, వి. ధులపట్ల నిర్లక్ష్యం వహించడంతో కలెక్టర్ అ ప్పారావుషెట్కా ర్‌ను సస్పెండ్ చేసినట్లు తెలి పారు. బాధ్యతలు స్వీకరించిన ఇన్‌చార్జి సర్పం చ్ నజీబ్ మాట్లాడుతూ వార్డు సభ్యులు అంద రి సహకారంతో పట్టణం అభివృద్ధికి పాటుపడ తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓ మి స్కిన్, వార్డు సభ్యులు మారుతిరావు, దుర్గ య్య, యశోద గోపాల్, లచ్చమ్మ, నిర్మల, నా యకులు విఠల్, పరశురాం, జావిద్, దేవమ్మ, ప్రభాకర్, బాసిత్, ఎంపీటీసీ సభ్యులు ముజమిల్, మూఢ రామకృష్ణ, గౌసచిస్తి, మున్వర్ ఖురేషి, యూసుఫ్ పాల్గొన్నారు.

గిజిగాడు గూళ్లు



పచ్చని పొలాల మధ్య.. ఆకుపచ్చని గడ్డినారతో గిజిగాడు పక్షులు కట్టుకునే గూళ్లలో గొప్ప ఆర్కిటెక్చర్ దాగి ఉంటుంది. లేలేత ఆకుపచ్చని గడ్డి నారలను తీసుకొచ్చి.. పక్షులు ఒద్దికగా ఈ గూళ్లను నిర్మించుకుంటాయి. కొల్చారం వెళ్లే వరిగుంతం రహదారిలో ఇలాంటి గూళ్లు దర్శనమిస్తున్నాయి. – కొల్చారం(నర్సాపూర్)

'సాక్షి' ఫొటో జర్నలిస్టుకు రాష్ట్రస్థాయి అవార్డు



ఉత్తమ చిత్రంగా అవార్డుకు ఎంపికైన ఫొటో



శివప్రసాద్

సంగారెడ్డి టౌన్: ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ఐ అండ్ పీఆర్ శాఖ (సమాచార పౌరసంబంధాల శాఖ) నిర్వహించిన రాష్ట్రస్థాయి ఫొటోగ్రఫీ పోటీల్లో సాక్షి దినపత్రిక స్టాఫ్ ఫొటోగ్రాఫర్ శివప్రసాద్ ను అవార్డు వరించింది.బంగారు తెలంగాణ , తెలంగాణ పండుగలు , ఫొటో జర్నలిజం విభాగాల్లో హరితహారం , మిషన్ భగీరథ , ఆరోగ్యలక్ష్మి , బోనాలు ,బతుకమ్మ కాన్సెప్ట్ ల పై రాష్ట్రస్థాయి పోటీలను నిర్వహించారు . అందులో ఆరోగ్య లక్ష్మికి గాను సంగారెడ్డి జిల్లా సాక్షి ఫొటో జర్నలిస్ట్ శివప్రసాద్ రాష్ట్రస్థాయి ఫొటోగ్రాఫర్‌గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయనను 'సాక్షి' బృందం అభినందించారు . ఈ రోజు ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాద్ లోని స్టేట్ గాలరీ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ మాదాపూర్ లో నిర్వహించే అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో అవార్డు అందుకొనున్నారు .

అటెండరే.. ఉపాధ్యాయుడు

- ప్రసూతి సెలవులపై వెళ్లిన ఉపాధ్యాయురాలు
- ప్రస్తుతం కాంట్రాక్ట్ అటెండరే దిక్కు
- బండంపేట ప్రాథమిక పాఠశాలలో దుస్థితి

హత్నూర(సంగారెడ్డి)

తెలంగాణ ప్రభుత్వం విద్యాభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నది ప్రకటిస్తున్నప్పటికి విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం మూలంగా గ్రామీణ ప్రాంతాల్లోని పాఠశాలల పనితీరు పూర్తిగా అధ్వాన స్థితిలో దిగజారిపోతుంది. దీనికి నిదర్శనం హత్నూర మండలం బండంపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలే. ఈ పాఠశాలలో ఒకటి నుంచి ఐదో తరగతి వరకు 35 మంది విద్యార్థులు చదువుతున్నారు. అది ఏకోపాధ్యాయ పాఠశాల కావడంతో అక్కడా ఉపాధ్యాయురాలు స్రవంతి పనిచేస్తున్నారు. ఆమె ప్రస్తుతం ప్రసూతి సెలవుపై జూలై 20న వెళ్లారు. సుమారు నెల రోజులు గడుస్తున్నా ఈ పాఠశాలకు నూతనంగా ఒక ఉపాధ్యాయుడిని నియమించాలన్న ధ్యాస విద్యాశాఖ అధికారులకు లేకపోవడంతో సుమారు నెల రోజులుగా కాంట్రాక్ట్ పద్దతిలో పాఠశాలలో పని చేస్తున్న అటెండర్ కరీముద్దిన్ రోజు పాఠశాల తెరచి విద్యార్థులకు తెలిసిన కాడికి పాఠాలు బోధిస్తున్నాడు. ఉపాధ్యాయుడు లేకపోవడంతో నెల రోజులుగా తమ పిల్లలు నష్టపోతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల వరండాలో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు విద్యార్థులతో పాటే ఆందోళన చేపట్టడంతో విషయం బయటపడింది.





ఆందోళన చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు

డీఈఓ దృష్టికి తీసుకెళ్లాం

బండంపేట పాఠశాల ఉపాధ్యాయురాలు ప్రసూతి సెలవుపై వెళ్లడంతో ఇతర పాఠశాల ఉపాధ్యాయులను డిప్యూటేషన్‌పై వేస్తే ఎవరూ వెళ్లడం లేదన్న విషయాన్ని డీఈఓ దృష్టికి తీసుకెళ్లాం. త్వరలోనే ఒక ఉపాధ్యాయుడిని నియమిస్తాం. విద్యార్థులకు నష్టం జరిగిన మాట వాస్తవమే.

– వెంకటేశ్వర్లు, ఎంఈఓ

గత ఏడాది నుంచి ఆంగ్ల మాధ్యమం..

గత సంవత్సరం ఈ పాఠశాలను ఆంగ్లమాధ్యమ పాఠశాలగా మార్చడంతో సర్పంచ్ బుచ్చిరెడ్డి ప్రత్యేక చొరవతో ప్రైవేట్ పాఠశాలకు వెళ్లే విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు, నాణ్యమైన విద్యను అందిస్తున్నామని ప్రకటిస్తున్న ప్రభుత్వం క్షేత్రస్థాయి అధికారుల నిర్లక్ష్యం వల్ల పేద విద్యార్థులకు విద్య అందడం లేదు. ఇప్పటికైనా విద్యాశాఖ ఉన్నతాధికారులు ఈ నిర్లక్ష్యంపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేశారు.

పాపన్న గౌడ్ జయంతిని అధికారికంగా నిర్వహించాలి



నివాళులర్పిస్తున్న నాయకులు

దుబ్బాక

స్వాతంత్ర్య ఉద్యమంలో వీరోచిత పోరాటం చేసి ప్రాణాలు అర్పించిన సర్వాయి సర్దార్ పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించాలని తెలంగాణ గౌడ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు రాగుల సిద్ధిరాములు గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం రామక్కపేటలో గౌడ సంఘం ఆధ్వర్యంలో పాపన్న గౌడ్ జయంతిని పురస్కరించుకుని పాపన్న చిత్రపటానికి పూల మాలలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాపన్న గౌడ కులస్తులకే కాకుండా సమ సమాజ స్థాపన కోసం అవిశ్రాంత ఉద్యమం చేశారన్నారు. సర్ధార్ ఆశయ సాధన కోసం ప్రతి గౌడ్ ముందుకు సాగాలన్నారు. తెలంగాణ ప్రాంతంలో పుట్టి పెరిగిన సర్వాయి పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేశాడన్నారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు దొంతగొని ముత్తాగౌడ్, అమర్‌నాథ్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, స్వామి గౌడ్, శ్రీకాంత్ గౌడ్, రాజమణి, లక్ష్మి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌వి స్వార్థ రాజకీయాలు

టీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శేఖర్‌గౌడ్

సిద్దిపేటఅర్బన్: మెడికల్ కళాశాల అంశంలో కాంగ్రెస్ నేతలు దీక్షల పేరిట దొంగ నాటకాలాడుతూ స్వార్థ రాజకీయాలు చేస్తున్నారని టీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శేఖర్‌గౌడ్, జిల్లా సమన్వయకర్త మెరుగు మహేశ్‌లు ఆరోపించారు. ఇందిరగాంధీ హయాంలో దేశవ్యాప్తంగా ఒకే విధానంతో పనిచేస్తే నేటి కాంగ్రెస్ నేతలు జిల్లాకో విధానాన్ని అవలంబిస్తూ చిల్లర రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. మెడికల్ కళాశాల విషయంలో కాంగ్రెస్ నేతల తీరును నిరసిస్తూ జిల్లా కేంద్రంలోని ఇందిరాగాంధీ విగ్రహానికి శుక్రవారం వినతి పత్రాన్ని అందించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంగారెడ్డికి కేటాయించిన మెడికల్ కళాశాలను సిద్దిపేటకు తీసుకుపోయారని జగ్గారెడ్డి, కరీంనగర్‌కు మంజూరి అయిన కళాశాలను సిద్దిపేట తరలించారని పొన్నం ప్రభాకర్ ఇలా అవగహన లేకుండా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు.



వినతి పత్రాన్ని అందజేస్తున్న టీఆర్ఎస్వీ నాయకులు

కార్యక్రమంలో టీఆర్ఎస్వీ నాయకులు రామ్మోహన్, భిక్షపతి, నాగరాజు, వంశీ, శ్రీను, డిగ్రీ కళాశాల కన్వీనర్ సామల్ల రమాకాంత్, శ్రీను, రమేశ్, స్వామి, రాజేందర్, శివ, యశ్వంత్, ఆదర్శ్, రమేశ్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ శాఖలో విలీనం చేయొద్దు

కొండపాక (గజ్వేల్): రెవెన్యూ వ్యవస్థను వ్యవసాయ శాఖలో వీలీనం చేయకూడదని వీఆర్ఏల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అమ్ముల బాల్‌నర్సయ్య ప్రభుత్వాన్ని కోరారు. కొండపాకలో ఆయన మాట్లాడుతూ రెవెన్యూ వ్యవస్థలో కింది స్థాయిలో పని చేస్తున్న వీఆర్ఏ, వీఆర్వోలను గ్రామ రెవెన్యూ వ్యవస్థను రద్దు చేసి వ్యవసాయ శాఖలో వీలీనం చేయడానికి ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు. వీఆర్ఏ వ్యవస్థ నైజాం కాలం నాటి నుంచి ఏలాంటి ప్రభుత్వ స్కేల్ లేకుండా పార్టు టైం పేరుతో పని చేస్తూ వస్తుందన్నారు. ప్రభుత్వ ఆలోచనా విధానంలో మార్పు రాని యెడల ఉద్యమ బాట పట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. గ్రామాల్లో జనన మరణాలు, ప్రభుత్వం నిర్వహించే సమగ్ర సర్వేలు, ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి వెళ్లేలా చేయడంలో వీఆర్ఏలే కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నర్సింలు, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు ఒక రోజు రాష్ట్రస్థాయి సదస్సు

సిద్దిపేటఅర్బన్

ఉన్నత విద్యలో 'ఒపెన్ ఎడ్యుకేషనల్ రీసోర్సెస్' అనే అంశంపై ఒక రోజు రాష్ట్రస్థాయి సదస్సు సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాల గ్రంథాలయ విభాగం అధ్వర్యంలో అటానమస్ నిధులతో నిర్వహించే ఈ సదస్సుకు ఆర్గనైజింగ్ సెక్రటరీగా కళాశాల లైబ్రేరియన్ దుర్గాప్రసాద్ వ్యవహరిస్తారన్నారు. ఉచిత విద్య సమాచారం పొందే విధానాలు, పరిశోధనా సిద్ధాంతాలు, ఈ బుక్స్, జర్నల్స్, ఇన్ఫర్మేషన్ నెట్‌వర్క్ తదితర అంశాలపై సదస్సులో చర్చ ఉంటుందిని తెలిపారు. ముఖ్యఅతిథిగా తెలగాంణ రాష్ట్ర గ్రంథాలయ సంఘం అధ్యక్షుడు ప్రొఫెసర్ లక్ష్మణ్‌రావు, వక్తలుగా సుదర్శన్‌రావు, రవి, యాదయ్యతో పాటు ఉన్నత విద్యామండలి సభ్యులు డాక్టర్ పాపయ్యలు హాజరై మాట్లాడుతారని తెలిపారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

హుస్నాబాద్‌రూరల్: తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 21న రాష్ట్ర విద్యాశాఖ సంచాలక కార్యాలయం ముట్టడిని జయప్రదం చేయాలని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు శంకర్‌నాయక్ అన్నారు. శుక్రవారం పట్టణంలో నిర్వహించిన ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని అన్నారు. ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయులకు ఉన్నత చదువులకు ప్రతిబంధకంగా ఉన్న 26559 మెమోను రద్దు చేసి, 342 జీఓను పునరుద్ధరించాలన్నారు. సంఘాలకు అతితంగా ఉపాధ్యాయులు అందరూ పాల్గొని ముట్టడి కార్యక్రమంను జయప్రదం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం అక్కన్నపేట, హుస్నాబాద్ మండల అధ్యక్షులు నల్లగట్ల వెంకటేశ్, నెహ్రూనాయక్, తిరుపతి, కె.వెంకటేశ్వర్లు, హన్మంతు తదితరులు ఉన్నారు.



చివరకు మిగిలేది?

గతమెంతో ఘనం.. ఈ నానుడికి ఈ చిత్రం సరిగ్గా సరిపోతుంది. నాడు వ్యవసాయంలో ఎంతో కీలకంగా ఉన్న ఎండ్లబండ్లు క్రమంగా ప్రాభవం కోల్పోతున్నాయి. యాంత్రీకరణ, సాగులో నూతన పద్ధతులు రావడంతో దాదాపుగా ఎండ్లబండ్లను రైతులు వినియోగించడం తగ్గించుకుంటున్నారు. చివరకు పొలాల పక్కన ఇలా నిరుపయోగంగా కనిపిస్తున్న ఓ ఎండ్లబండి.. మిరుదొడ్డి మండలంలో కనిపించింది.

- మిరుదొడ్డి(దుబ్బాక)

సాక్షి
సిద్దిపేట I శనివారం I ఆగస్టు I 19 I 2017
స్థానికం
8-9

వెండి మబ్బులు


ప్రకృతి కాన్వాస్‌పై కొలువుదీరిన అద్భుతమైన పెయింటింగ్‌లా కనిపిస్తుంది కదా ఈ చిత్రం. అప్పుడప్పుడు మాత్రమే ఇలాంటి అద్భుతాలు ఆకాశంలో వెలుగుచూస్తుంటాయి. సాయంసంధ్య వేళ.. ఎర్రటి కిరణాలు నల్లబారే సమయంలో కనిపించే మబ్బులకు ఆ దేవుడు మాత్రమే రంగులు అద్దగలడు అనేలా కనిపిస్తున్న ఈ దృశ్యం.. ఝురాసంగం మండల పరిధిలోని వనంపల్లి గ్రామ శివారులో 'సాక్షి' క్లిక్‌మనిపించింది.

- ఝురాసంగం(జహీరాబాద్)



దృశ్యం

రెప్పపాటులో కనిపించే దృశ్యాలను క్షణంలో బంధించేదే కెమెరా. గడిచిన క్షణాలకు.. మాటలకందని భావాలకు.. సంస్కృతులకు, సంప్రదాయాలకు సజీవ సాక్ష్యం ఈ దృశ్యం. నేడు అంతర్జాతీయ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా 'సాక్షి' అందిస్తున్న అపురూప చిత్రమాలిక..




అనురాగం



అనుబంధం



ఆత్మీయం



ఆహ్లాదం

- మిరుదొడ్డి(దుబ్బాక)



సంబరం

- మిరుదొడ్డి(దుబ్బాక)



తీక్షణం

- శివప్రసాద్, సాక్షి ఫొటోగ్రాఫర్, సంగారెడ్డి



పులకరింత

- శివప్రసాద్, సాక్షి ఫొటోగ్రాఫర్, సంగారెడ్డి



భక్తి

- హుస్నాబాద్‌రూరల్



కేరింత



సందేహం

- శివప్రసాద్, సాక్షి ఫొటోగ్రాఫర్, సంగారెడ్డి



శక్తి

- హుస్నాబాద్‌రూరల్



సవ్వడి



సందడి

- దేవేంద్ర, సాక్షి ఫొటోగ్రాఫర్, మెదక్



వయ్యారం



దరహాసం



జీవనం

- మిరుదొడ్డి(దుబ్బాక)



రమణీయం

- దేవేంద్ర, సాక్షి ఫొటోగ్రాఫర్, మెదక్

శ్రమజీవుల సూపర్‌బజార్

పెరుగుతున్న ఆదాయం.. అంతకు మించి 80 ఏళ్ల చరిత్ర జోగిపేట సంతది. ప్రతి ఆదివారం ఈ సంత కిక్కిరిపోతుండటంతో పాటు రూ.కోటికి పైగా లావాదేవీలు జరగడం గమనార్హం. ముఖ్యంగా తాజా కూరగాయలు చౌకగా దొరుకుతాయనే అభిప్రాయం అక్కడి ప్రజల్లో ఉంది. అదీకాకుండా పశువుల అంగడికీ జోగిపేట సంత కీలకం.

- జోగిపేట సంతకు 80 ఏళ్ల చరిత్ర
- రూ.కోటికి పైగా వ్యాపారాలు
- పట్టణాభివృద్ధిలో ఈ ఆదాయం కీలకం
- గొర్రెల, పశువుల క్రయవిక్రయాలు
- ఇతర జిల్లాల నుంచి ప్రజల రాక
- సౌకర్యాలు కల్పించాలంటున్న వ్యాపారులు



జోగిపేట సంత రోజు కూరగాయల విక్రయాలు

జోగిపేట:

రైతుల ప్రయోజనాల నిమిత్తం 80 ఏళ్ల క్రితం జోగిపేట అంగడి ప్రారంభమైందని స్థానికంగా ఉండే వృద్ధులు చెబుతుంటారు. వివిధ గ్రామాలకు చెందిన రైతులు పండించిన ధాన్యం, కూరగాయలను పట్టాణానికి తీసుకొచ్చి.. విక్రయించడం, తమకు కావాల్సిన వస్తువులు కొనుగోలు చేయడానికి ఈ అంగడి ఏర్పాటుచేశారు. అప్పట్లో ఈ అంగడి క్లాక్ టవర్ ఏరియాలో కొనసాగేది. ఆపై కూరగాయల మార్కెట్, బసవేశ్వర విగ్రహం వరకు పెరిగింది. పశువుల సంతను వ్యవసాయ కార్యాలయం, మేకల అంగడిని మాసానిపల్లి చౌరస్తా ప్రాంతాల్లో నిర్వహిస్తున్నారు.

ఇతర జిల్లా నుంచి..

జోగిపేట సంతకు సంగారెడ్డి జిల్లా పరిధిలోని వివిధ ప్రాంతాల నుంచే కాకుండా మెదక్ జిల్లా పరిధిలోని రంగంపేట, నర్సాపూర్, కౌడిపల్లి, అల్లాదుర్గం, రేగోడ్, టేక్మాల్ ప్రాంతాల నుంచి కూడా ప్రజలు వస్తుంటారు. సంత రోజున వేలాది మంది జోగిపేటకు తరలివస్తారు. ముఖ్యంగా పశువులు, మేకల కొనుగోలు కోసం దూర ప్రాంతాల నుంచి వస్తుండటంతో విక్రయాలు భారీగా సాగుతుంటాయి.

కనిపించని సౌకర్యాలు

తైబజారు వసూళ్ల పేరుతో వేల రూపాయలు వసూలు చేస్తున్న నగర పంచాయతీ.. సంత రోజున వచ్చేవారి కోసం కనీస సౌకర్యాలను కల్పించడంలో అధికారులు విఫలమయ్యారు. కనీసం మంచినీటి సౌకర్యాన్ని కూడా కనిపించని దుస్థితి. పట్టణంలో ఎక్కడా కమ్యూనిటీ మూత్రశాలలు, మరుగుదొడ్లు లేవు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చేవారికి కనీసం నీడ లేదు. మండుటెండలోనే కూరగాయలు, ఇతర వస్తువులు విక్రయించుకోవాల్సిన పరిస్థితి. వర్షం వస్తే తలదాచుకోవడానికి షెడ్‌లు సైతం నిర్మించలేదు.

వ్యాపారాలు కిటకిట

ఈ సంత పేదోడి సూపర్ మార్కెట్‌గా పేరుగాంచింది. వారం రోజులు కష్టపడి.. కూడబెట్టిన సొమ్ముతో కుటుంబంతో కలిసి అనేక మంది ఇక్కడికి వస్తుంటారు. వారం రోజులకు సరపడా సరుకులతో పాటు తమ చినఆన్నారులకు ఇష్టమైన వస్తువులు కొనుగోలు చేస్తుంటారు. ఈక్రమంలో సంత రోజు జోగిపేటలోని హోటళ్లు, ఇతర వ్యాపారాలు కిటికిటలాడుతున్నాయి.

100 గ్రామాల ప్రజల రాక

ఆదివారం జరిగే సంతలో దాదాపు కోటి రూపాయల లావాదేవీలు జరుగుతాయని ఓ అంచనా. పశువులు, మేకల విక్రయాలతో పాటు ఎక్కువగా కిరాణం, దుస్తులు, స్టీలు సామాన్లు, ఎరువులు, చిల్లర వస్తువుల షాపులు కొనసాగుతున్నాయి. దాదాపు 100 గ్రామాల ప్రజలు సంతకు వస్తుంటారు.



ఎడ్లబండ్లలో వచ్చేటోళ్లు

నా చిన్నప్పటి నుంచే జోగిపేట అంగడి ఉంది. చుట్టుపక్కల గ్రామాల రైతులు ఆదివారం ఇక్కడకు వచ్చి కూరగాయలు, వస్తువులు అమ్ముతుండే. మొదట్లో క్లాక్‌టవర్ వద్ద దుకాణాలు నడిసేవి. దాదాపు 50 ఏళ్లుగా జనాలు మస్తుగా వస్తున్నరు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఎడ్లబండ్లు కట్టుకొని మరీ బట్టలు, బాసాన్లు, కిరాణ సామాన్లు తీసుకొని పోయేటోళ్లు. ఇప్పుడు సంత రోజున బజారులో నడచుకుంటూ వెళ్లే పరిస్థితి కూడా లేదు.

- అరిగె ఆశయ్య, స్వాతంత్ర్య సమరయోధుడు, జోగిపేట

40 ఏళ్లుగా మేకల కోసం..

40 ఏళ్లుగా మేకల సంతకు వస్తున్నా. ఏ కార్యమున్నా చుట్టు ప్రక్క ప్రాంతాల వారు జోగిపేటకే వచ్చి కొనుగోలు చేస్తారు. సంత రోజున మేకలు కొంత తక్కువ ధరలకు లభిస్తాయని మా నమ్మకం. ఆషాఢమాసంలో అయితే మేకలు, గొర్రెల అమ్మకాలు బాగా జరుగుతాయి. ఏడాదికి ఒక్కసారి సంత స్థలాలను మారుస్తుండటంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. అంతేకాకుండా కొన్ని గ్రామాలకు సంత దూరం అవుతుంది.

- మొగులయ్య, డాకూరు



సౌకర్యాలు కల్పిస్తాం

సంతలో ప్రజలకు అవసరమైన సౌకర్యాలను కల్పించేందుకు చర్యలు తీసుకుంటాం. కమ్యూనిటీ మూత్రశాలలు, మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలనే ఆలోచన ఉంది. రైతు బజార్ నిర్మాణం చేపట్టేందుకు స్థల సేకరణ కూడా పూర్తయ్యింది. ఎమ్మెల్యే నిధులు మంజూరు చేయిస్తున్నారు. ప్రస్తుతం నిర్మించిన మార్కెట్ భవనంలో మాంసం విక్రయాలు జరిపే అవకాశాలు ఉన్నాయి.

- కవిత సురేందర్‌గౌడ్, చైర్‌పర్సన్, జోగిపేట









'చూపు'లో మార్పు

ఇప్పటి క్షణాన్ని రేపటి తీపిగుర్తుగా మార్చడంలో ఫొటోలు కీలకం. ఈక్రమంలో కెమెరాలు రోజుకో విధంగా టెక్నాలజీని అందిపుచ్చుకుంటున్నాయి. పాతతరం నుంచి కొత్తతరం వరకు కెమెరాలను ఎలా రూపుదిద్దుకున్నాయో? ఈ చిత్రాల్లో చూడొచ్చు.

- బి.శివప్రసాద్, స్టాఫ్ ఫొటోగ్రాఫర్, సంగారెడ్డి

వలస.. వరుస..



గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కరువవడంతో అనేకమంది పట్టణాలకు వలసపోతున్నారు. వీరిలో కొందరు కంపెనీల్లో.. మరికొందరు రోజు కూలీలుగా పనిచేస్తున్నారు. ఇంకొందరు మాత్రం వంట చెరుకును పట్టణ శివారుల నుంచి తీసుకొచ్చి విక్రయిస్తుంటారు. మెదక్ పట్టణంలో ముగ్గురు మహిళలు ఒకరి వెనుక ఒకరు కట్టెలు మోసుకొస్తుండగా 'సాక్షి' క్లిక్‌మనిపించింది.

– దేవేంద్ర, ఫొటోగ్రాఫర్, మెదక్

పురాతన ఆలయాలపై ప్రత్యేక దృష్టి

సిద్దిపేటలో మంత్రి హరీశ్‌రావు పర్యటన



శివాలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న మంత్రి హరీశ్‌రావు తదితరులు



భూ నిర్వాసితులకు చెక్కు పంపిణీ చేస్తున్న మంత్రి

సిద్దిపేట జోన్:

జిల్లాలోని పురాతన ఆలయాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, ఆలయాల పునరుద్ధరణకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నట్లు రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక దోబీగల్లీలోని పురాతన శివాలయం, ఆంజనేయస్వామి దేవాలయాన్ని మంత్రి సందర్శించారు. శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రూ.32 లక్షలతో ఆలయం పునరుద్ధరణ పనులకు భూమి పూజ చేశారు. శ్రీరామ ఆలయంలో కూడా పూజలు చేశారు.

బెంగుళూర్‌కు బస్సు ప్రారంభం

సిద్దిపేట నుంచి హైదరాబాద్ మీదుగా బెంగుళూర్‌కు నూతన బస్సును మంత్రి హరీశ్‌రావు శుక్రవారం సాయంత్రం ఆర్టీసీ పాత బస్టాండ్ వద్ద జెండా ఊపి ప్రారంభించారు. ఈ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం బస్సులో మంత్రి హరీశ్‌రావు, రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ సోలిపేట రామలింగారెడ్డి, ఎంపీ ప్రభాకర్‌రెడ్డి ప్రయాణించారు. పట్టణ శివారులోని ఎన్సాన్‌పల్లి బైపాస్ మార్గంలో ఏర్పాటు చేసిన ఆర్‌అండ్‌బీ అతిథి గృహ నిర్మాణానికి శంకుస్థాపన స్థలం వరకు బస్సులో ప్రయాణించారు. అనంతరం శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, వైఎస్ చైర్మన్ అక్తర్ పటేల్, కౌన్సిలర్లు మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, మల్లికార్జున్, చిన్న, ప్రవీణ్, గ్యాదరి రవి, నర్సయ్య, లలితా రామన్న, సంధ్య శ్రీకాంత్, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

భూనిర్వాసితులకు పరిహారం పంపిణీ

సిద్దిపేట జోన్: కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా రంగనాయకసాగర్ కుడి కాల్వ నిర్మాణంలో భూములు కోల్పోతున్న భూ నిర్వాసితులకు రూ.2.25 కోట్ల పరిహారాన్ని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు శుక్రవారం రాత్రి పంపిణీ చేశారు. ఆర్డీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వెల్కటూరు గ్రామ భూ నిర్వాసితులు 36 మందికి చెందిన 29 ఎకరాల భూ సేకరణకు సంబంధించిన రూ.2.25 కోట్లను చెక్కు రూపంలో అందజేశారు. కోనాయిపల్లి, తిమ్మాయిపల్లి గ్రామాల రైతులకు కూడా త్వరలో పరిహారం అందిస్తామన్నారు.

టీఆర్‌ఎస్ పార్టీ పక్షాన రూ.రెండు లక్షల సహాయం

ఇటీవల కాళ్లకుంట కాలనీలో గుంతలో పడి ఇరువురు చిన్నారులు మృతి చెందిన వైనంపై మంత్రి మానవతా కోణంతో స్పందించారు. టీఆర్‌ఎస్ పార్టీ పక్షాన చిన్నారుల కుటుంబానికి రూ.లక్ష చొప్పున సహాయం అందిస్తానని అప్పట్లోనే హామీ ఇచ్చారు.

శుక్రవారం బాధిత కుటుంబానికి రూ.రెండు లక్షల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో ఓఎస్‌డీ బాల్‌రాజు, మున్సిపల్ చైర్మన్ రాజనర్సు తదితరులు పాల్గొన్నారు.

Zone Guide

దరఖాస్తుల ఆహ్వానం

గజ్వేల్‌రూరల్ : గజ్వేల్ పట్టణంలోని ఎడ్యుకేషన్ హబ్‌లో గల ఆదర్శ పాఠశాల(మోడల్ స్కూల్)లో ఖాళీగా ఉన్న సివిక్స్ సబ్జెక్టు బోధించేందుకు అతిథి ఉపాధ్యాయుల కోసం దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ గోపి తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఆసక్తిగల అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో పాటు జిరాక్స్‌తో ఈ నెల 21న ఉదయం 11 గంటలకు పాఠశాలలో జరిగే ఇంటర్వ్యూలకు హాజరు కావాలని సూచించారు. మరిన్ని వివరాలకు పాఠశాలలో సంప్రదించాలన్నారు.

ఆదర్శ పాఠశాలలో ప్రవేశాల కోసం..

జగదేవ్‌పూర్(గజ్వేల్): జగదేవ్‌పూర్‌లోని ఆదర్శ పాఠశాల, కళాశాలలో తరగతుల్లో ప్రవేశ కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపాల్ శివప్రసాద్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. 6వ తరగతిలో 22, 7వ తరగతిలో 19, 8వ తరగతిలో 25, 9వ తరగతిలో 32, 10వ తరగతిలో 33, ఇంటర్ ప్రథమలో ఎంపీసీ 37, బైపీసీలో 31, ఎంఈసీలో 38, సీఈసీలో 32, ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో 17, బైపీసీలో 12, ఎంఈసీలో 38, సీఈసీలో 27 సీట్లు ఖాళీలు ఉన్నాయని చెప్పారు. ఆసక్తి గల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు కళాశాలలో సంప్రందించాలని కోరారు.

29న క్రీడాకారులకు సన్మానం

సిద్దిపేటఅర్బన్: తెలంగాణ రాష్ట్ర వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 29వ తేదీ జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని క్రీడాకారులకు సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు తోట సతీష్ ఒక ప్రకటనలో తెలిపారు.

జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని పతకాలు సాధించిన క్రీడాకారులు, 2016–17 విద్యాసంవత్సరంలో స్కూల్‌గేమ్స్ అండర్ 14, 17లో గెలుపొందిన క్రీడాకారులు తమ వివరాలు, సర్టిఫికెట్లతో ఈ నెల 25లోగా పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు ఫోన్ 99481 10433లో సంప్రదించాలని తెలిపారు.

1న పెన్షన్ విద్రోహదినంగా పాటించాలి

దుబ్బాకరూరల్:

ఉపాధ్యాయులంతా సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహదినంగా పాటించాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు జి.తిరుపతిరెడ్డి తెలిపారు. శుక్రవారం దుబ్బాక మండలంలోని ఆయా గ్రామాల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ సెప్టెంబర్ 1న జిల్లా కలెక్టర్ కార్యాలయాల ఎదుట ధర్నా చేపతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టీపీటీఎఫ్ నాయకులు ఇంద్రసేనారెడ్డి, రాజేందర్, నరసింహారెడ్డి, ఆనంద్, శ్రీనివాస్, అనిల్, శ్రీకాంత్, మోహన్‌రావు, అమరేంద్రచారి, తిరుపతిరెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, మోహన్, రాములు, మధు, రాజు, బాలమోహన్ పాల్గొన్నారు.

తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో 22న జాబ్‌మేళా

నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి



వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

సిద్దిపేటఅర్బన్: ప్రధానమంత్రి కౌశల్, రోజ్‌గారి మేళాను స్థానిక శివమ్స్ గార్డెన్‌లో ఈ నెల 22 ఉదయం 9.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలంగాణ జాగృతి జిల్లా కన్వీనర్ ఎజాస్ అహమ్మద్ చెప్పారు. ఇందుకు సంబంధించిన వాల్‌పోస్టర్లను శుక్రవారం స్థానిక జాగృతి కార్యాలయంలో ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువకులకు ఇదో మంచి అవకాశమన్నారు. సేల్స్‌మెన్, బ్రాండ్‌ప్రొడక్ట్ మేనేజ్‌మెంట్, సెక్యూరిటీ, హౌస్‌కీపింగ్, టూరిజమ్, మార్కెటింగ్, హోటల్ మేనేజ్‌మెంట్, ఫైనాన్స్, బ్యూటీషియన్ తదితర ఉద్యోగాలకు ఎంపిక ఉంటుందన్నారు. లైఫ్‌స్టైల్, బిగ్ బజార్, అనూస్, మెట్రో ఆపోలఫార్మసీ, మ్యాక్స్ తదితర 25 కంపనీల ప్రతినిధులు పాల్గొని అభ్యర్థులను ఎంపిక చేస్తారని చెప్పారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే వారు రెజ్యూమ్, సర్టిఫికెట్ల జిరాక్స్, ఆధార్‌కార్డు, ఫొటోలు తెచ్చుకోవాలని సూచించారు. జాగృతి స్కిల్ కోఆర్డినేటర్ కొండూరి పవన్‌కుమార్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ యువకులు పెద్ద సంఖ్యలో జాబ్‌మేళాలో పాల్గొని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు తెలంగాణ జాగృతి స్కిల్ సెంటర్‌లోగానీ, ఫోన్ 08457–231234, 97018 09778లోగానీ సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తెలంగాణ జాగృతి జిల్లా అధికార ప్రతినిధి కసిరెడ్డి సురేష్‌రెడ్డి, ప్రతినిధులు జయపాల్ చింతమడక చందు, ప్రభుదాస్, హరినాథ్, నాగరాజ్, రాంగోపాల్, శాస్త్రి, కుమార్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

పనులను వేగవంతం చేయాలి

మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి



భవన నిర్మాణ పనులను పరిశీలిస్తున్న మంత్రి శ్రీనివాస్‌రెడ్డి

ములుగు(గజ్వేల్): ఉద్యానవన విశ్వవిద్యాలయం భవన నిర్మాణం పనులను వేగవంతం చేయాలని మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. శుక్రవారం సిరిసిల్లా నుంచి హైదరాబాద్ వెళ్తున్న మంత్రి ములుగులోని కొండబాపూజీ ఉద్యానవన విశ్వవిద్యాలయ భవన నిర్మాణం పనులను పరిశీలించారు. అనంతరం ఆయన అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పనులు నాణ్యత కలిగివుండాలన్నారు. కార్యక్రమంలో ఉద్యానవన శాఖ రిజిస్ట్రార్ రాజ్‌గోపాల్‌రెడ్డి, వ్యవసాయ శాఖ ప్రిన్సిపాల్ పార్థసారథి, ఈఓ నర్సింహారావు, గజ్వేల్ ఆర్డీఓ విజయేందర్‌రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కాలాలు మారిన.. తరాలు అంతరించిపోయినా.. పల్లె వాతావరణం ఎప్పటికీ ఆకర్షణీయంగానే కనిపిస్తుంటుంది. చిన్నారులు ఉదయం వేళలో పాఠశాలకు వెళ్తూ.. సాయంత్రం పూట కాసేపు ఆటలాడుకుంటూ ఎంజాయ్ చేస్తుంటారు. పట్టణాల్లో కనిపించని అనేక ఆటలు గ్రామాల్లో తరచూ కనిపిస్తుంటాయి. మిరుదొడ్డి మండలంలో ఓ ఇంటి వద్ద చిన్నారులు మట్టితో ఓ ఇంటిని నిర్మించేందుకు సిద్ధమవ్వగా 'సాక్షి' క్లిక్‌మనిపించింది.
- మిరుదొడ్డి(దుబ్బాక)

'రాచ'యోగం లేదా..?



కోతకు గురైన రాచకట్ట



ముళ్లపొదలతో నిండిన కాల్వ



కట్టపై ఏపుగా పెరిగిన పొదలు, చెట్లు

- కనుమరుగవుతున్న రాచకట్ట జలాశయం
- ఏపుగా పెరిగిన ముళ్లపొదలు
- శిథిలావస్థలో కాల్వలు, మత్తడి
- మూడు విడతల్లో 'మిషన్ కాకతీయ'కు నోచుకోని వైనం
- మంత్రి హరీశ్‌రావుపై రైతుల ఆశలు

జగదేవ్‌పూర్(గజ్వేల్) : జగదేవ్‌పూర్ మండలంలోని చేబర్తి గ్రామంలో వాల్దివాగు(కూడవెల్లి వాగు)కు జన్మనిచ్చింది. వాగు చేబర్తి, ఇటిక్యాల, అలిరాజ్‌పేట, తిగుల్, రాయవరం గ్రామాల మీదుగా దుబ్బాక మండలంలోని కూడవెల్లి వాగులో కలుస్తుంది. తిగుల్, రాయవరం గ్రామాల మధ్య రాచకట్టకు బీజం పడింది. రాచకట్టను అభివృద్ధి చేస్తే ఆయా గ్రామాల రైతుల భూమిలకు ప్రయోజనం ఉంటుందని భావించారు. కాంగ్రెస్ ప్రభుత్వం 2004లో రాచకట్ట జలాశయానికి రూ.394.40 లక్షలు మంజూరు చేసింది. ఏడాదిలో జలాశయం పనులు పూర్తి చేశారు. 1,560 ఎకరాలకు సాగునీరు అందించేలా లక్ష్యం నిర్ణయించారు. జలాశయం నిర్మాణంతో తిగుల్, తిమ్మాపూర్, రాయవరం గ్రామాల రైతులకు సంబంధించిన 560 ఎకరాల భూములు మునిగిపోయాయి. అనంతరం ఐదారు ఏళ్ల క్రితం మత్తడి నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు. మత్తడిని ఫీట్ ఎత్తు పెంచారు. రెండో విడతలో తిగుల్ గ్రామ రైతులకు సంబంధించిన 90 ఎకరాలు మునిగిపోవడంతో వారికి నష్టపరిహారం అందించారు. మిషన్ కాకతీయ పథకంలో అభివృద్ధికి నోచుకోక రాచకట్ట జలాశయం కనుమరుగయ్యే దుస్థితికి చేరుకుంది.

అడవిని తలపించేలా..

రాచకట్ట జలాశయం కట్టపై ఇరువైపులా సర్కారు తుమ్మ చెట్లు విపరీతంగా పెరిగాయి. మిషన్ కాకతీయ పథకం కింద అభివృద్ధికి నోచుకోకపోవడంతో రాచకట్ట జలాశయం రూపురేఖలు మారిపోతున్నాయి. కట్ట పూర్తిగా ముళ్లపొదలతో నిండిపోయింది. మత్తడి దగ్గర కూడా తుమ్మ చెట్లు పెరిగి కనిపించకుండాపోయింది. చెరువులో లొట్టపీచు చెట్లు ఏపుగా పెరిగాయి.

కాల్వ పారింది లేదు..

రాచకట్ట జలాశయం రిజర్వాయర్‌కు రెండువైపులా కుడి కాలవ్వ, ఎడమ కాల్వలు నిర్మించారు. కుడి కాల్వ నుంచి 7 గ్రామాల రైతులకు, ఎడుమ కాల్వ ద్వారా 8 గ్రామాలకు రైతులకు సాగునీరు అందించేలా నిర్మించారు. రాచకట్ట జలాశయం నిర్మించి 13 ఏళ్లవుతున్నా ఇంతవరకు చుక్క నీరు కాల్వల్లో పారింది లేదు. కాల్వలు కూడా పూర్తిస్థాయిలో నిర్మించకపోవడంతో ప్రస్తుతం ముళ్లపొదలతో పూడ్చుకుపోయాయి. రాచకట్ట జలాశయాన్ని నమ్ముకుని వరిపంట వేసింది లేదు. పత్తి, మొక్కజొన్న పంటలు ఎక్కువ శాతం సాగు చేస్తున్నారు. కాల్వల నిర్మాణం కోసం ఐదేళ్ల క్రితం రూ.15 లక్షలు మంజూరైనా పనులు జరగక పోవడంతో నిధులు వెనుక్కి మళ్లిపోయాయి.

ఆమడదూరంలో అభివృద్ధి

కాకతీయుల కాలంలోనే ఏర్పడిన రాచకట్ట చెరువు అభివృద్ధికి ఆమాడ దూరంలో ఉంది. కాంగ్రెస్ హయాంలోని 2004లో అప్పటి మంత్రి గీతారెడ్డి రాచకట్ట జలాశయానికి శ్రీకారం చుట్టారు. రూ.394.40 లక్షలతో రిజర్వాయర్‌గా మార్చారు. తర్వాత దశలవారీగా అభివృద్ధి చెస్తామని అధికారులు చెప్పారు. ఇప్పటి వరకు అభివద్ధికి నోచుకోవడం లేదు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం చెరువు, కుంటల అభివృద్ధికి ప్రవేశపెట్టిన మిషన్‌కాకతీయ పథకంలో రాచకట్ట జలాశయం పునరుద్ధరణకు నోచుకోవడం లేదు. రాచకట్టపై ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని ఆయకట్టు రైతులు వాపోతున్నారు.

రాచకట్టను అభివృద్ధి చేయాలి

రాచకట్టను నిర్మించినా రైతులకు ఎలాంటి లాభం లేదు. మొదట్లో రాచకట్ట కడుతున్నారంటే సంతోషించాం. కాల్వ పక్కనే ఎకరంలో పంట వేసుకుంటే నాలుగు గింజలు పండుతాయని అనుకున్నా. రాచకట్టను అభివృద్ధి చేయాలి. – **సత్తయ్య, తిగుల్**

చుక్కనీరు రాలేదు

రాచకట్ట నిర్మించి 13 ఏళ్లు అవుతోంది. ఇప్పటికీ చుక్క నీరు కాల్వ ద్వారా రాలేదు. కాల్వలను పూర్తిగా కట్టలేదు. కాల్వల ద్వారా నీరు వస్తే పంటలు పండించుకుంటామని ఆశగా ఉన్నాం. కాల్వలు, కట్టపై, చెరువులో పిచ్చిమొక్కలు పెరిగాయి. – **భూపతి, తిగుల్**

ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నాం

రాచకట్ట జలాశయం అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నాం. ప్రస్తుతం రాచకట్ట జలాశయం మత్తడి శిథిలమైంది. కట్ట, చెరువులో విపరీతంగా ముళ్లపొదలు పెరిగాయి. కట్టపై గుంతలు ఏర్పడ్డాయి. చెరువు మొత్తాన్ని సర్వే చేసే పనుల్లో ఉన్నాం. పూర్తిగానే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తాం.

– **పాండు, ఇరిగేషన్ ఏఈ**

భూస్వామ్య దోపిడీ వ్యవస్థపై తిరుగుబాటు చేసిన పాపన్న

హుస్నాబాద్: భూస్వామ్య దోపిడీ వ్యవస్థపై తిరుగుబాటు చేసి బహుజన ప్రజారాజ్యాన్ని ఏర్పాటు చేసిన సర్వాయి పాపన్న ఆశయాల సాధన కోసం కంకణబద్ధులు కావాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కొయ్యడ కొమురయ్య అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను శుక్రవారం పట్టణం లోని అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొమురయ్య మాట్లాడుతూ కోటల్లో దాచుకున్న సంపదను పేదలకు పంచిపెట్టి, బందీలుగా మగ్గుతున్న ప్రజలను విడిపించి స్వేచ్ఛా జీవితాన్ని కల్పించిన పాపన్న బహుజన ప్రజారాజ్య నిర్మాతగా ప్రజాదరణ పొందారని అన్నారు. సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎల్లమ్మ దేవాలయ కమిటీ చైర్మన్ పచ్చిమట్ల శ్రీనివాస్‌గౌడ్, గౌడ సంఘ నాయకులు పచ్చిమట్ల రవీందర్ గౌడ్, పచ్చిమట్ల సంపత్‌గౌడ్, పూదరి వర ప్రసాద్, బండారి రామస్వామి, రవీందర్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



సర్వాయి పాపన్న జయంతి వేడుకల్లో పాల్గొన్న గౌడ సంఘం నాయకులు

తెలంగాణ పంచాయతీరాజ్ చాంబర్స్ జిల్లా కన్వీనర్‌గా యాదగిరి



యాదగిరికి నియామకపత్రం అందజేస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు

నంగునూరు(సిద్దిపేట): తెలంగాణ పంచాయతీరాజ్ చాంబర్స్ సిద్దిపేట జిల్లా కన్వీనర్‌గా నంగునూరు సర్పంచ్ దేవులపల్లి యాదగిరి నియమితులయ్యారు. రాష్ట్ర అధ్యక్షుడు చింపుల సత్యనారాయణరెడ్డి శుక్రవారం యాదగిరికి నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం సర్పంచ్‌ల హక్కులను కాలరాస్తోందన్నారు. సర్పంచ్‌లను ఏకతాటిపైకి తెచ్చి హక్కుల సాధన కోసం పోరాటం చేస్తామన్నారు. త్వరలోనే అన్ని గ్రామాలు తిరిగి నూతన కమిటీని ప్రకటిస్తామని చెప్పారు. తన నియామకానికి సహకరించిన తెలంగాణ సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర కన్వీనర్ పురుషోత్తంరెడ్డి, చాంబర్స్ అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

కొనసాగుతున్న వేములఘాట్ దీక్షలు

తొగుట(దుబ్బాక): కొమురవెల్లి మల్లన్న సాగర్ రిజర్వాయర్ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ వేములఘాట్ గ్రామస్తులు చేపట్టిన నిరసన దీక్షలు నేటికీ 440వ రోజుకు చేరాయి. శుక్రవారం దీక్షలో గాండ్ల నాగయ్య, శ్రీశైలం, ఎర్రన్న గారి హన్మంతారెడ్డి, శేరుపల్లి నర్సింహారెడ్డి, దాతారుపల్లి పోశయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు పంటలు పండే మాగాణి భూమిల్లో రిజర్వాయర్ నిర్మించడం అన్యాయమన్నారు. 2013 చట్టం ప్రకారం భూసేకరణ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



దీక్షలో కూర్చున్న గ్రామస్తులు

సమస్యలను పరిష్కరించాలంటూ ఉద్యోగుల ధర్నా

సిద్దిపేటఅర్బన్: సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రామీణ పేదరికి నిర్మూలన సంస్థ (సెర్ప్) మండల స్థాయి ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షురాలు జ్యోతి, ప్రధాన కార్యదర్శి భాస్కర్ మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో పని చేస్తున్నామని చెప్పారు. వేతనాలు చాలక అకౌంటెంట్లు, ఆపరేటర్లు, అటెండర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. కనీసం వేతనం రూ.18,500 చెల్లించాలన్నారు. హెచ్ఆర్ అమలు చేయాలన్నారు. సంఘం కోశాధికారి బాలనారాయణ, ఉద్యోగులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న ఉద్యోగులు

మన సిద్దిపేట

సాక్షి సిద్దిపేట

శనివారం | ఆగస్టు | 19 | 2017



వెండితెర



సిద్దిపేటలో..

నేనే రాజు.. నేనే మంత్రి
వెంకటేశ్వరా కళామందిర్
11.15, 2.15, 6.00,9.00.

జయ జానకీ నాయక
శ్రీనివాస్ డీలక్స్
11.15, 2.15, 6.00,9.00

లై
బాలాజీ డీలక్స్ 11.00, 2.00, 6.00, 9.15.

ఫిదా
సీతారామాంజనేయ



బండ్లు, బోనాలు

చేర్యాల(సిద్దిపేట): ఏటా శ్రావణ మాసం చివరి వారంలో నిర్వహించే బండ్లు బోనాల పండుగను చేర్యాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆదివారం సాయంత్రం పోచమ్మ బోనాలతో కార్యక్రమం ముగియనుంది. తొలిరోజు మహంకాళి అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చున్నారు. ఆప్కో మాజీ చైర్మన్ శ్రీరాములు, ఎంపీపీ శ్రీధర్, సర్పంచ్ అరుణ, ఎంపీటీసీ ఫోరం అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, ఎంపీటీసీ నర్సింగరావు పాల్గొన్నారు.

కాల్వ నిర్మాణానికి రైతులు సహకరించాలి



నంగునూరు(సిద్దిపేట): రంగనాయక సాగర్ కాల్వ నిర్మాణానికి రైతులు సహకరించాలని సర్పంచ్ నర్సింలు యాదవ్ రైతులకు సూచించారు. శుక్రవారం తిమ్మాయిపల్లిలో జరుగుతున్న పనులను ఆయన ప్రారంభించారు. కోనాయిపల్లి నుంచి తిమ్మాయిపల్లి ద్వారా దానంపల్లి వరకు పనులు జరుగుతాయని తెలిపారు. కాల్వ నిర్మాణంతో నష్టపోతున్న రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని, తవ్వకాలతో సమీప రైతులు ఇబ్బందులు పడకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జలందర్‌రావు, హరీశ్‌రావు, చైతన్య, అమరేందర్, కృష్ణ, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

డయాలసిస్ సెంటర్ ఏర్పాటుపై హర్షం

చేర్యాల(సిద్దిపేట):

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు హర్షనీయమని ఎంపీపీ మేడిశెట్టి శ్రీధర్ అన్నారు. శుక్రవారం స్థానిక కార్యాలయంలో మండలాధ్యక్షుడు అంకుగారి శ్రీధర్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాకు డయాలసిస్ కేంద్రాన్ని మంజూరు చేయించిన మంత్రి హరీశ్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కేంద్రం ఏర్పాటుతో కిడ్నీ వ్యాధి గ్రస్తులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. గతంలో కిడ్నీ వ్యాధి గ్రస్తులు చికిత్స కోసం కార్పొరేట్ ఆస్పత్రుల్లో వైద్యం కోసం లక్షల రూపాయలు ఖర్చు చేసి ఇబ్బందుల పాలయ్యేవారన్నారు. సమావేశంలో ఎంపీటీసీ ఫోరం మండలాధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, టీఆర్‌ఎస్వీ మండలాధ్యక్షుడు మంగోలు చంటి, నాయకులు హరి, సతీశ్‌గౌడ్, కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

‘పరిహారం చెల్లింపులో వ్యత్యాసమా?’

చిన్నకోడూరు(సిద్దిపేట): రంగనాయకసాగర్ ప్రాజెక్టు నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లింపులో వ్యత్యాసం చూపుతున్నారని, భూములు కోల్పోయిన రైతులందరికి ఒకే విధమైన పరిహారం చెల్లించాలని చంద్లాపూర్ గ్రామానికి చెందిన భూ నిర్వాసితులు శుక్రవారం డిప్యూటీ తహసీల్దార్ రాజిరెడ్డికి వినతిపత్రం అందించారు. తమ భూములను గతంలో 123 జీఓ ప్రకారం తీసుకుని తక్కువ నష్టపరిహారం అందించారని రైతులు వాపోయారు. పక్కగ్రామమైన లింగారెడ్డిపల్లిలో భూములు కోల్పోయిన రైతులకు రూ. 13 లక్షల నష్టపరిహారం చెల్లించారన్నారు. పక్కపక్కనే ఉన్న తమకు ఇంత వ్యత్యాసం చూపడం సరికాదన్నారు. ప్రభుత్వం స్పందించి రంగనాయకసాగర్‌లో భూములు కోల్పోతున్న రైతుందరికి ఒకే విధమైన నష్టపరిహారం చెల్లించాలన్నారు. తమకు జీవనోపాధి కల్పించే ఈత, తాటి వనాలు కోల్పోతున్నామని, చట్టప్రకారం జీవనోపాధి కోసం నష్టపరిహారం లేదా ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు.



డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న రైతులు

‘నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలి’

కొమురవెల్లి(సిద్దిపేట): వడగండ్ల వానతో నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం అందించాలని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి గన్నబోయిన నర్సింహులు, బీజేవైఎం మండలాధ్యక్షుడు స్వామిగౌడ్ అన్నారు. శుక్రవారం ఐనాపూర్‌లో నిర్వహించిన మండల కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ వడగండ్ల వానతో నష్టపోయిన ఐనాపూర్, గురున్నపేట, పోసానిపల్లి, తపాస్‌పల్లి, కొమురవెల్లి రైతులకు పరిహారం అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే స్పందించకపోతే ఆందోళన చేస్తామన్నారు. కార్యక్రమంలో ప్రశాంత్, కరుణాకర్, వెంకట్‌గౌడ్, రాందాస్, రాజు, కిషన్, నర్సింహారెడ్డి, కిషన్, భాస్కర్, పరశురాములు, యశ్వంత్, ఆంజనేయులు, రమేశ్ పాల్గొన్నారు.



అంబులెన్స్ బోల్తా: ముగ్గురికి గాయాలు

బెజ్జంకి(సిద్దిపేట): బెజ్జంకి క్రాసింగ్ వద్ద రాజీవ్ రహదారిపై శుక్రవారం కరీంనగర్ వైపు వెళ్తున్న ప్రైవేట్ అంబులెన్స్ ప్రమాదవశాత్తు అదుపు తప్పి బోల్తాపడింది. ఈ సంఘటనలో డ్రైవర్‌తో పాటు మరో ఇద్దరికి స్వల్ప గాయాలు కాగా చికిత్స నిమిత్తం కరీంనగర్ ఆస్పత్రికి తరలించారు. కరీంనగర్ జిల్లా పెగడపల్లి మండలం రాములపల్లెకు చెందిన రాజయ్య ఇటీవల దుబాయిలో మృతిచెందారు. స్వదేశానికి వచ్చిన ఆయన మృతదేహాన్ని హైదరాబాద్ నుంచి ప్రైవేటు అంబులెన్స్‌లో ఆయన బంధువులు లక్ష్మీనారాయణ, రాజేశం స్వగ్రామానికి తరలిస్తుండగా బెజ్జంకి క్రాసింగ్ వద్ద అంబులెన్స్ బోల్తాపడింది. లక్ష్మీనారాయణ చేయి విరగగా.. రాజేశం, డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయని స్థానికులు తెలిపారు.

అభివృద్ధి పనుల కోసమే ఇసుక రవాణా

బెజ్జంకి(సిద్దిపేట): ఇసుక అక్రమంగా రవాణా చేయడం లేదని, అభివృద్ధి పనులు, గృహ అవసరాల కోసమే అనుమతులు తీసుకుని వినియోగిస్తున్నట్లు టీఆర్‌ఎస్ నాయకుడు, బెజ్జంకి ఎంపీటీసీ సభ్యుడు లింగాల లక్ష్మణ్ స్పష్టంచేశారు. శుక్రవారం బెజ్జంకిలో విలేకరులతో మాట్లాడారు.

ఉపాధ్యాయ సమస్యలపై నిరంతర పోరాటం

నంగునూరు(సిద్దిపేట): ఉపాధ్యాయుల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తామని తపస్ రాష్ట్ర బాధ్యుడు వంగ నర్సిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం సభ్యత్వ నమోదు సందర్భంగా నర్సిరెడ్డి మాట్లాడుతూ పాత పింఛన్ విధానం, సర్వీస్ రూల్స్ అమలు చేయకపోవడంతో ఉపాధ్యాయులకు నష్టం వాటిల్లుతోందన్నారు.

Zone Guide

పీఆర్టీయూ మండల కమిటీ

చేర్యాల(సిద్దిపేట): పీఆర్టీయూ టీఎస్ చేర్యాల మండల కమిటీని ముస్త్యాల ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడు కొత్త నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికలో మండలాధ్యక్షుడిగా జంగ శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా రాజయ్య, అసోసియేట్ అధ్యక్షుడిగా డాక్టర్ పి.శ్రీనివాస్, మహిళా విభాగం ఉపాధ్యక్షురాలిగా మమత, కార్యదర్శిగా శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో నంగునూరు మండలాధ్యక్షుడు రవిందర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ బిల్లుల వసూలు క్యాంపు

నంగునూరు(సిద్దిపేట): మగ్దుంపూర్, నంగునూరు, అక్కెనపల్లి గ్రామాల్లో శనివారం విద్యుత్ బిల్లుల వసూల్ క్యాంపు నిర్వహిస్తామని విద్యుత్ ఏఈ రియాజ్ అహ్మద్ తెలిపారు. ఉదయం ఎనిమిది గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు ఆయా గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద క్యాంపు నిర్వహిస్తామని చెప్పారు.

పాపన్న జయంతి వేడుకలు



సిద్దిపేటఅర్బన్: సిద్దిపేట మండలం ఇర్కోడులో శుక్రవారం సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో టీఆర్‌ఎస్ నేత మారెడ్డి రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

బెజ్జంకి(సిద్దిపేట): సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను బెజ్జంకి మండలంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బెజ్జంకి, గుండారం, దాచారం, గుగ్గిల్ల, గాగిల్లాపుర్ గ్రామాలలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేశారు. కేక్ కట్ చేసి ఆయన సేవలను గౌడ సంఘం నాయకులు కొనియాడారు. కార్యక్రమాల్లో గౌడ సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

వినోద్
అంశం: వైద్య సూచనలు
వైద్యాధికారి



సాక్షి: ఆరోగ్యకేంద్రంలో ప్రసవాలు ఎన్ని జరిగాయి? సంఖ్య పెరిగేలా ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

వైద్యాధికారి: ఇప్పటి వరకు ఐదు సాధారణ ప్రసవాలు జరిగాయి. గ్రామాల్లో ఆస్పత్రి సిబ్బందితో గర్భిణుల ఇళ్లకు వెళ్లి ఆస్పత్రిలోని వసతులు, ప్రభుత్వ పథకాలను వివరిస్తున్నాం.

సాక్షి: సాధారణంగా ఓపీ సంఖ్య ఎలా ఉంది? సరిపడా మందులున్నాయా?

వైద్యాధికారి: రోజూ వంద నుంచి 150 వరకు ఓపీ ఉంటుంది. అన్ని మందులూ ఉన్నాయి.

సాక్షి: సీజనల్ వ్యాధులపై ప్రజలకు ఎలా అవగాహన కల్పిస్తున్నారు?

వైద్యాధికారి: వైద్య సిబ్బంది గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి సూచనలు చేస్తున్నారు. మురుగునీరు నిలువ ఉన్న చోట్లను గుర్తించి పారిశుద్ధ్య చర్యలపై సూచిస్తున్నారు. ఆహారం, తాగునీటి విషయంలో జాగ్రత్తలను సూచిస్తున్నారు.

సాక్షి: ఎంఆర్ వ్యాక్సిన్స్ వేసేందుకు ఎంత మంది పిల్లలను గుర్తించారు?

వైద్యాధికారి: బెజ్జంకి ఆరోగ్య కేంద్రం పరిధిలో 6వేల400 పిల్లలను గుర్తించగా 900మందికి వ్యాక్సినేషన్ పూర్తయింది. అందరికీ వ్యాక్సిన్ వేస్తాం.

–బెజ్జంకి(సిద్దిపేట)

సీబీఎఫ్‌సీ నూతన చైర్మన్‌గా నియమితులైందెవరు?



ఎన్. విజయేందర్‌రెడ్డి
సబ్జెక్టు నిపుణులు,
హైదరాబాద్.





మాదిరి ప్రశ్నలు

1. ఐక్యరాజ్య సమితి సాధారణ సభ నూతన అధ్యక్షుడిగా ఎవరు ఎన్నికయ్యారు? (ఆయన 2017 సెప్టెంబర్‌లో బాధ్యతలు చేపట్టనున్నారు)
   1) మిరోస్లావ్ లాజ్ కాక్ (స్లావేకియా)
   2) జాన్ కానన్ (చెక్ రిపబ్లిక్)
   3) హారీ హోల్కేరీ (ఫిన్లాండ్)
   4) రజాలీ ఇస్మాయిల్ (మలేసియా)
2. 2017 ఆగస్టు 11న సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్‌సీ) నూతన చైర్మన్‌గా ఎవరు నియమితులయ్యారు?
   1) నరేంద్ర కోహ్లి 2) ప్రసూన్ జోషి
   3) శ్యాం బెనగల్ 4) వివేక్ అగ్నిహోత్రి
3. 2017 జూన్‌లో ప్రసార భారతి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈవో)గా ఎవరు నియమితులయ్యారు?
   1) రాజీవ్ సింగ్ 2) సునీల్ అలఘ్
   3) శశిశేఖర్ వెంపటి
   4) అశోక్ కుమార్ టాండన్
4. 2017 జూన్ 2న నిర్వహించిన సెయింట్ పీటర్స్‌బర్గ్ ఇంటర్నేషనల్ ఎకనమిక్ ఫోరమ్‌కు అతిథి దేశంగా కింది వాటిలో దేన్ని ఆహ్వానించారు?
   1) అమెరికా 2) జపాన్
   3) భారత్ 4) సింగపూర్
5. 2017 జూలై 1న టెడ్రోస్ అధనోమ్ గెబ్రేసస్ ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్‌గా బాధ్యతలు చేపట్టారు. ఆయన ఏ దేశానికి చెందినవారు?
   1) నైజీరియా 2) ఇథియోపియా
   3) ఈజిప్ట్ 4) అల్జీరియా
6. 2017 మేలో ఫోర్బ్స్ మేగజైన్ విడుదల చేసిన టాప్ టెన్ గ్లోబల్ కన్స్యూమర్ ఫైనాన్షియల్ సర్వీసెస్ కంపెనీల జాబితాలో స్థానం దక్కించుకున్న ఏకైక భారతీయ కంపెనీ ఏది?
   1) రిలయన్స్ కేపిటల్
   2) ఇండియా బుల్స్ 3) హెచ్‌డీఎఫ్‌సీ
   4) బజాజ్ కేపిటల్
7. ఫోర్బ్స్ టాప్‌టెన్ గ్లోబల్ కన్స్యూమర్ ఫైనాన్షియల్ సర్వీసెస్ కంపెనీల జాబితాలో అగ్రస్థానం దక్కించుకున్న కంపెనీ?
   1) అమెరికన్ ఎక్స్‌ప్రెస్
   2) వీసా 3) మాస్టర్ కార్డ్
   4) కేపిటల్ వన్ ఫైనాన్షియల్
8. భారత్‌లో అత్యంత పొడవైన ధోలా-సాదియా వంతెనను (9.15 కి.మీ.) ఏ నదిపై నిర్మించారు?
   1) గంగ 2) గోదావరి
   3) నర్మద 4) బ్రహ్మపుత్ర
9. ఏటా ఏప్రిల్ 24వ తేదీని ఏ దినంగా నిర్వహిస్తారు?
   1) జాతీయ బాలికా శిశు దినోత్సవం
   2) సివిల్ సర్వీసెస్ దినోత్సవం
   3) జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం
   4) జాతీయ సాంకేతిక దినోత్సవం
10. 2017 మేలో 'డేన్ డేవిడ్ పురస్కారం' ఏ భారతీయ శాస్త్రవేత్తకు లభించింది?
    1) శ్రీనివాస్ కులకర్ణి
    2) సందీప్ చక్రబర్తి
    3) సోమ్‌నాథ్ భరద్వాజ్
    4) తను పద్మనాభన్
11. 2017 మేలో ఇరాన్ అధ్యక్షుడిగా రెండోసారి ఎవరు ఎన్నికయ్యారు?
    1) ఇబ్రహీం రైసీ 2) అహ్మదీ నెజాద్
    3) హసన్ రౌహానీ 4) అబ్దుల్ హమీద్
12. ఐక్యరాజ్యసమితి 2011-2020 దశాబ్దాన్ని ఏ విధంగా గుర్తించింది?
    1) అక్షరాస్యత దశాబ్ది
    2) జీవ వైవిధ్య దశాబ్ది
    3) పేదరిక నిర్మూలన దశాబ్ది
    4) నిరాయుధీకరణ దశాబ్ది
13. కేవలం ఐదు రోజుల వ్యవధిలో ప్రపంచంలోనే ఎత్తైన ఎవరెస్ట్ శిఖరాన్ని రెండుసార్లు అధిరోహించిన తొలి మహిళగా చరిత్ర సృష్టించిన పర్వతారోహకురాలు ఎవరు?
    1) అరుణిమా సిన్హా 2) బచేంద్రి పాల్
    3) సంతోష్ యాదవ్ 4) అన్షు జంసేన్‌పా
14. 2017 మేలో కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) వెల్లడించిన గణాంకాల ప్రకారం ఆదాయ వృద్ధిరేటులో అగ్రస్థానంలో నిలిచిన రాష్ట్రం?
    1) గుజరాత్ 2) పశ్చిమబెంగాల్
    3) ఆంధ్రప్రదేశ్ 4) తెలంగాణ
15. 44వ జీ 7 సదస్సును 2018లో ఏ దేశంలో నిర్వహిస్తారు?
    1) ఫ్రాన్స్ 2) జర్మనీ
    3) కెనడా 4) జపాన్
16. సూపర్ కాప్‌గా పేరొందిన కేపీఎస్ గిల్ ఇటీవల మరణించారు. ఆయన ఏ రాష్ట్ర మాజీ డీజీపీ?
    1) రాజస్థాన్ 2) జమ్ము-కశ్మీర్
    3) హరియాణా 4) పంజాబ్
17. అమెరికాలో అప్పీళ్ల కోర్టు న్యాయమూర్తిగా ఇటీవల నియమితుడైన భారతీయ అమెరికన్ ఎవరు?
    1) రో ఖన్నా 2) రాజా కృష్ణమూర్తి
    3) అమూల్ థాపర్
    4) వివేక్ మూర్తి
18. హిందూ మహాసముద్రంలో చాగోస్ దీవులపై ఏ రెండు దేశాల మధ్య దీర్ఘకాలికంగా ఆధిపత్య పోరు కొనసాగుతోంది?
    1) చైనా, జపాన్
    2) మాల్దీవులు, ఫ్రాన్స్
    3) శ్రీలంక, ఫ్రాన్స్ 4) మారిషస్, యూకే
19. 2017 మార్చి 31తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో భారత్‌లో అత్యంత లాభదాయక ప్రభుత్వ రంగ సంస్థ ఏది?
    1) ఐఓసీ 2) ఓఎన్‌జీసీ
    3) హెచ్‌పీసీఎల్ 4) బీపీసీఎల్
20. 2016-17లో ప్రైవేట్ రంగ కంపెనీల్లో అత్యధిక లాభదాయక కంపెనీ ఏది?
    1) టీసీఎస్ 2) రిలయన్స్ ఇండస్ట్రీస్
    3) విప్రో 4) ఇన్ఫోసిస్
21. జామియా మిలియా ఇస్లామియా విశ్వవిద్యాలయం తొలి మహిళా చాన్స్‌లర్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?
    1) సునయన సింగ్ 2) మీరా కుమార్
    3) నజ్మా హెప్తుల్లా 4) మీనాక్షి లేఖి
22. జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్ చైర్మన్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?
    1) రాంశంకర్ కథేరియా
    2) ఎల్. మురుగన్ 3) కె. రాములు
    4) యోగేంద్ర పాశ్వాన్
23. మరియానో రజోయ్ ఏ దేశ ప్రధాని?
    1) ఫ్రాన్స్ 2) ఇటలీ
    3) స్పెయిన్ 4) ఇజ్రాయెల్
24. గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని ఏ హైకోర్టు సూచించింది?
    1) కేరళ హైకోర్టు
    2) అలహాబాద్ హైకోర్టు
    3) గుజరాత్ హైకోర్టు
    4) రాజస్థాన్ హైకోర్టు
25. 70వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రతిష్టాత్మక 'పామ్ డీ ఓర్' పురస్కారాన్ని 'ది స్క్వేర్' చిత్రం గెలుచుకుంది. ఈ సినిమా ఏ దేశానికి చెందింది?
    1) ఇరాన్ 2) దక్షిణ కొరియా
    3) స్వీడన్ 4) పోలాండ్
26. 2016-17లో స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) ఎంత శాతంగా నమోదైంది?
    1) 7.1 2) 7.5
    3) 8.1 4) 8.2
27. 2017 జూన్ 1న పారిస్ వాతావరణ ఒప్పందం నుంచి వైదొలగుతున్నట్లు ప్రకటించిన దేశం ఏది?
    1) చైనా 2) అమెరికా
    3) జర్మనీ 4) మెక్సికో
28. తమిళనాడులో కుడంకుళం అణు విద్యుత్ ఉత్పత్తి కేంద్రంలోని 5, 6 యూనిట్ల నిర్మాణానికి ఇటీవల ఏ దేశం అంగీకరించింది?
    1) ఫ్రాన్స్ 2) యూకే
    3) జపాన్ 4) రష్యా
29. ఏ దేశ ప్రధాని అధికార నివాస భవనాన్ని 'మంకోలా ప్యాలెస్' అని పిలుస్తారు?
    1) కెనడా 2) అర్జెంటీనా
    3) ఐస్‌లాండ్ 4) స్పెయిన్
30. 2017 జూన్ 1న 18వ భారత్ - రష్యా వార్షిక సదస్సును రష్యాలోని ఏ నగరంలో నిర్వహించారు?
    1) మాస్కో 2) వ్లాదివోస్తాక్
    3) సెయింట్ పీటర్స్‌బర్గ్
    4) ఎకాతెరిన్‌బర్గ్
31. 2018 డిసెంబర్‌లో ఐక్యరాజ్య సమితి వాతావరణ మార్పు సదస్సును ఏ దేశంలో నిర్వహిస్తారు?
    1) పోలాండ్ 2) దక్షిణాఫ్రికా
    3) కొలంబియా 4) పెరూ
32. అమెరికాలో నిర్వహించిన 2017 స్క్రిప్స్ నేషనల్ స్పెల్లింగ్‌బీ పోటీల్లో విజేతగా నిలిచిన భారత సంతతికి చెందిన బాలిక?
    1) శ్రీనిధి గోపాల్ 2) అనన్య వినయ్
    3) కావ్య శివశంకర్
    4) మీరా దెథియా
33. 2017 మేలో మాస్కో గ్రాండ్ ప్రి చెస్ టోర్నమెంట్‌ను గెలుచుకున్న క్రీడాకారుడెవరు?
    1) పెంటేల హరికృష్ణ (భారత్)
    2) పీటర్ స్వీడ్లర్ (రష్యా)
    3) అనీష్ గిరి (నెదర్లాండ్స్)
    4) డింగ్ లీరెన్ (చైనా)
34. 2017 ఫెడరేషన్ కప్ ఫుట్‌బాల్ టైటిల్‌ను ఏ జట్టు గెలుచుకుంది?
    1) బెంగళూరు ఎఫ్‌సీ
    2) మోహన్ బాగాన్
    3) చర్చిల్ బ్రదర్స్ 4) చెన్నై సిటీ
35. 2017 మేలో నాలుగు దేశాల వన్డే టోర్నీలో ఏ దేశ మహిళా క్రికెట్ జట్టు విజేతగా నిలిచింది?
    1) దక్షిణాఫ్రికా 2) ఇంగ్లండ్
    3) భారత్ 4) ఆస్ట్రేలియా
36. 2017 సంవత్సరానికి 'సియట్ ఇంటర్నేషనల్ క్రికెట్ ఆఫ్ ది ఇయర్' అవార్డు గెలుచుకున్న భారత క్రీడాకారుడెవరు?
    1) విరాట్ కోహ్లి
    2) రవిచంద్రన్ అశ్విన్
    3) రవీంద్ర జడేజా 4) చెతేశ్వర్ పుజార
37. 2017 మేలో మాల్దీవుల్లో నిర్వహించిన దక్షిణాసియా బాస్కెట్‌బాల్ చాంపియన్‌షిప్‌లో విజేతగా నిలిచిన జట్టు?
    1) నేపాల్ 2) భారత్
    3) బంగ్లాదేశ్ 4) శ్రీలంక
38. 2017 మేలో మొనాకో గ్రాండ్ ప్రి ఫార్ములా వన్ టైటిల్‌ను ఎవరు గెలుచుకున్నారు?
    1) సెబాస్టియన్ వెటెల్
    2) కిమీ రైకోనెన్
    3) లూయిస్ హామిల్టన్
    4) నికో రోస్‌బర్గ్
39. 2017 సుదిర్మన్ కప్ బ్యాడ్మింటన్ మిక్స్‌డ్ టీమ్ చాంపియన్‌షిప్ విజేత?
    1) చైనా 2) ఇండోనేసియా
    3) దక్షిణ కొరియా 4) భారత్
40. స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేసిన పృథ్వీ-2 క్షిపణిని ఇటీవల భారత సైన్యం విజయవంతంగా పరీక్షించింది. ఈ క్షిపణి ఎన్ని కిలోమీటర్ల పరిధిలోని లక్ష్యాలను ఛేదించగలదు?
    1) 350 కి.మీ. 2) 500 కి.మీ.
    3) 700 కి.మీ. 4) 290 కి.మీ.

సమాధానాలు


1) 1	2) 2	3) 3	4) 3	5) 2
6) 3	7) 1	8) 4	9) 3	10) 1
11) 3	12) 2	13) 4	14) 4	15) 3
16) 4	17) 3	18) 4	19) 1	20) 2
21) 3	22) 1	23) 3	24) 4	25) 3
26) 1	27) 2	28) 4	29) 4	30) 3
31) 1	32) 2	33) 4	34) 1	35) 3
36) 2	37) 2	38) 1	39) 3	40) 1

స్వతంత్ర భారత తొలి మంత్రి వర్గం

ఇటీవల భారత్ 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకొంది. ఈ సందర్భంగా స్వతంత్ర భారత్‌లో తొలి కేబినెట్ మంత్రులు, వారు నిర్వహించిన శాఖలను పరిశీలిద్దాం.

1947 ఆగస్టు 15న జవహర్‌లాల్ నెహ్రూ ప్రధానిగా 14 మందితో కూడిన కేబినెట్ ఏర్పడింది.

జవహర్ లాల్ నెహ్రూ: ప్రధానమంత్రి, విదేశీ వ్యవహారాలు, కామన్వెల్త్ వ్యవహారాలు, శాస్త్రీయ పరిశోధన
సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్: ఉపప్రధాని, హోం, సమాచార ప్రసార శాఖ, రాష్ట్రాలు
రాజేంద్రప్రసాద్: ఆహారం, వ్యవసాయ శాఖ
మౌలానా అబుల్ కలాం ఆజాద్: విద్యాశాఖ
జాన్ మతాయ్: రైల్వే, రవాణా శాఖ
సర్దార్ బల్దేవ్ సింగ్: రక్షణ శాఖ
జగ్జీవన్ రామ్: కార్మిక శాఖ
సి.హెచ్. బాబా – వాణిజ్యం
రఫీ అహ్మద్ కిద్వాయ్: కమ్యూనికేషన్స్
రాజ్‌కుమారి అమృత్ కౌర్: ఆరోగ్యం
బి.ఆర్. అంబేద్కర్: న్యాయశాఖ
ఆర్.కె. షణ్ముఖం చెట్టి: ఆర్థిక శాఖ
శ్యామప్రసాద్ ముఖర్జీ: పరిశ్రమలు
ఎన్.వి. గాడ్గిల్: గనులు, ఇంధనం



The synonym of Evidence is:



K. Lalitha Bai
Subject Expert

MODEL QUESTIONS

Directions (Q.No. 1 - 5): Read each sentence to find out whether there is any grammatical mistake /error in it. The error, if any, will be in one part of the sentence, mark the number of that part with error as your answer. If there is 'No error', mark (5) as your answer.

1. The arbitrary manner in which the Radcliffe Award drew up (1)/ the border lead to confusion and chaos (2)/ in determining what would be India (3)/ and what would be Pakistan. (4)/ No error (5)

2. The Central government has asked all firms to sell (1)/ Smartphone handsets in the country to share details of the processes they follow (2)/ to ensure there is no possibility (3)/ of data thefts or leakages from their devices. (4)/ No error (5)

3. The students of Tamil Nadu feel that the recent ordinance of the State government (1)/ to exempt Tamil Nadu from NEET this year (2)/ was merely political bargaining chip (3)/ which would affect the lives and careers. (4)/ No error (5)

4. The most frightening aspect of malnutrition (1)/ is that it was likely (2)/ to cause permanent damage (3)/ to the brain. (4)/ No error (5)

5. This summary highlight (1)/ some information (2)/ already included (3)/ in the prospectus. (4)/ No error (5)

Directions (Q.No. 6-10): Rearrange the following six sentences (A), (B), (C), (D), (E) and (F) in a proper sequence to form a meaningful paragraph and then answer the questions given below.

A) Five minutes from the Golden Temple, the Town Hall now houses the memories and history of the life and times that scarred two nations as they were born.

B) In the massively disruptive event that was the splitting of India and Pakistan in 1947.

C) August 17, 2017, is when the Museum begins its formal existence, for it is 70 years to the date that the process of partition was announced in 1947, rendering millions homeless and nationless overnight.

D) A strange amnesia and loss and lack of memory appear to be partly addressed by the Partition Museum, now formally open in Amritsar.

E) The trauma has diminished in memory for newer generations of Indians and Pakistanis even as it continues to be a life changing, nightmare inducing thought for those who lived through it.

F) Eighteen million lives were disrupted, people died, women were raped, plundered, displaced, and in many cases, dehumanized.

6. What is the FIRST sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

7. What is the THIRD sentence after rearrangement?
1) A 2) B 3) C 4) E 5) F

8. What is the FOURTH sentence after rearrangement?
1) A 2) B 3) D 4) E 5) F

9. What is the FIFTH sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

10. What is the LAST sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

Directions (Q.No 11-15): Each question below has a blank/ two blanks, each blank indicating that something has been omitted. Choose the word/ set of words from the five options for each blank that best fits the meaning of the sentence as a whole.

11. The ____ of the museum have now received ____documents.
1) curators, ample
2) caretakers, deficit
3) warden, surplus
4) steward, additional
5) guardian, extra

12. A parade of prominent Republicans and US ally Britain also ____ Trump, leaving him increasingly ____after his comments on Tuesday.
1) censure; remote
2) chided; lonely
3) scolded; inaccessible
4) reproach; secluded
5) rebuked; isolated

13. He would face ____ action for ____ in anti-party activities if he goes ahead with his protest.
1) stern, inviting
2) disciplinary; indulging
3) rigorous; propagating
4) violent; performing
5) necessary; getting

14. The Indian Medical Association has sent a three-member team to ____the BRD hospital ____and submit a report.
1) probe; irregularity
2) examine; victims
3) investigate; fatalities
4) inspect; loss
5) study; wounds

15. The speaker ____ his presentation by narrating jokes.
1) invigorated 2) vitalized
3) fatigued 4) exhausted
5) delivered





Directions (Q.No. 16 - 20) Read the following passage carefully and answer the questions given below it. Certain words have been printed in bold to help you locate them while answering some of the questions.

Given the widespread acceptance of the image of the ocean depths as **serene** and undisturbed, it is surprising that researchers initially greeted the **evidence** for powerful deep-sea storms and dynamic currents with disbelief. The earliest arguments in support of the **existence** of such powerful deep-sea currents were based on models of ocean circulation derived from hydrodynamic theory. Because the density of cold water is greater than that of warm water, cold water tends to sink. Thus, near the poles, the chilly water sinks, in theory, this sinking should create powerful, regular deep-sea currents flowing from the poles toward the warm equatorial regions.

16. The topic narrated in the passage is about ____
1) Ocean circulation
2) Corroboration
3) Deep sea currents
4) Theory of dynamics
5) Oceanography

17. Which statement is true according to the passage?
a) Deep-sea storms and dynamic currents came as a rude shock to the researchers.
b) Earlier arguments in support were ruled out.
1) Only a 2) Only b
3) Both a & b 4) Neither a nor b
5) Either a or b

18. The synonym of Evidence is:
1) Induction 2) Seduction
3) Procrastination
4) Stimulation 5) Confirmation

19. The antonym of Serene is:
1) Bustling 2) Tranquil
3) Pristine 4) Immaculate
5) Content

20. The antonym of Existence is:
1) Reality 2) Survival
3) Continuation
4) Extinction 5) Fossil

Directions: (Q.No. 21- 25) Which of the phrases (1), (2), (3), and (4) given below each sentence should replace the phrase underlined in the sentence to make it grammatically correct? If there is no error mark (5) No correction required as your answer.

21. Devotees of Salman <u>Rushdie's maintained that his writing has</u> all the qualities found in the highest order of Indian writers.
1) Rushdie's maintained that his writing have
2) Rushdie's maintained that his writing had
3) Rushdie maintained that his writing has
4) Rushdie maintained that his writing had
5) No correction required

22. Drinking milk enriched with vitamin D may significantly <u>reduce the risk of rickets and also aid for</u> sufferers of heart disease.
1) reduce risk of rickets and aid for
2) reduces the risk of rickets and also aid for
3) reduce the risk of rickets and aid
4) reduce the risk of rickets and aid for
5) No correction required

23. Many of these environmentalists proclaim <u>to save nothing less than</u> the planet itself.
1) to save nothing lesser than
2) that they are saving nothing lesser than
3) to save nothing less
4) that they save nothing less than
5) No correction required

24. Generally, in the fine print of insurance documents <u>lies the clauses that make a fool</u> out of the gullible consumer.
1) lies the clause that make a fool
2) lie the clauses that makes a fool
3) lie the clauses that make a fool
4) lies the clauses that makes fools
5) No correction required

25. The expedition did not enter the Himalayas because it believed that <u>to do it endangers</u> the team and might cause fatal injuries.
1) doing so would endanger
2) to do it is endangering
3) doing is endanger
4) doing it endangers
5) No correction required

Directions (Q.No. 26-35): In the following passage there are blanks, each of which has been numbered. These numbers are printed below the passage and against each, five words/ phrases are suggested, one of which fits the blank appropriately. Find out the appropriate word/ phrase in each case and mark your answer.

The Union Cabinet has ___ (26) a new policy for expanding and___ (27) metro rail services in cities across India. This is the first such policy document ____(28) by the Centre ___ (29) metro rail operations began in Delhi in 2002. The 14-page document approved on Wednesday has seven key points, of which the ___ (30) significant is the one on funding pattern. The policy gives a ___(31) boost to private players by making private participation __(32) for all the three funding options - be it a public-private partnership (PPP) model with central ___(33) under the Viability Gap Funding scheme of the Finance Ministry, a grant ___(34) the Centre under which 10% of the project cost would be given as a lump sum, or a 50:50 ___(35) sharing model between the Central and State governments.

26. 1) approved 2) accepted
3) standard 4) agreed
5) official

27. 1) adapting 2) regulating
3) flexible 4) variable
5) changing

28. 1) prepared 2) arranged
3) equipped 4) organized
5) ready

29. 1) while 2) for 3) as
4) since 5) from

30. 1) many 2) most 3) much
4) very 5) all

29. 1) robust 2) tough 3) big
4) strong 5) healthy

32. 1) binding 2) enforced
3) forced 4) compelling
5) mandatory

33. 1) assurance 2) supervision
3) prejudice 4) assistance
5) forceful


34. 1) of 2) for 3) with
4) from 5) since

35. 1) partner 2) equity
3) associate 4) pair
5) just

KEY

1) 2	2) 1	3) 3	4) 2	5) 1
6) 4	7) 2	8) 4	9) 1	10) 3
11) 1	12) 5	13) 2	14) 3	15) 1
16) 3	17) 1	18) 5	19) 1	20) 4
21) 4	22) 3	23) 4	24) 3	25) 1
26) 1	27) 2	28) 1	29) 4	30) 2
31) 3	32) 5	33) 4	34) 4	35) 2

ఈ రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి



నాన్నా చెప్పవా?

శనిగ్రహపు వలయాలు ఎంత మందంగా ఉంటాయి?



మన సౌరమండలంలో భూమి తరువాత చాలా అందంగా కనిపించే గ్రహం శనిగ్రహమని కొందరు అంటుంటారు. ఈ గ్రహపు అందమంతా దీని వలయాల్లోనే ఉంది అనడంలో సందేహం లేదు. సౌరమండలంలో రెండవ అతి పెద్ద గ్రహమైన శని సూర్యుడి నుంచి సుమారు 887 కోట్ల మైళ్ల దూరంలో ఉంది. ఇది సూర్యుడి చుట్టూ ఒక పరిభ్రమణం పూర్తిచేయడానికి 291/2 సంవత్సరాల సమయం తీసుకుంటుంది. ఈ గ్రహపు వ్యాసం74,000 మైళ్లు. అది మన భూమి వ్యాసంకన్నా 9 రెట్లు ఎక్కువ. 95 భూగోళాల ద్రవ్యరాశితో ఉండే ఈ మహా గ్రహానికి సైజుకి తగినట్లుగానే 60కి పైగా ఉపగ్రహాలు కూడా ఉన్నాయి. శని గ్రహం చుట్టూ ఈ ఉపగ్రహాలేగాక ... ఓ చిన్న గులకరాయి సైజు మొదలుకొని ఓ పెద్ద ఇల్లంత సైజు దాకా ఉండే లక్షలాది శకలాలు కూడా పరిభ్రమిస్తూ ఉన్నాయి. గిర గిరా తిరుగుతూ ఉండే ఈ శకలాలన్నీ కలసి మనకు అందమైన వలయాల్లాగా కనిపిస్తుంటాయి. శని గ్రహం చుట్టూ కనిపించే ఈ వలయాల్లోని ఖగోళ శకలాలు అడ్డంగా 1,70,500 మైళ్లదాకా వ్యాపించి ఉంటే, నిలువుగా కేవలం 10 మైళ్ల మందంతో మాత్రమే ఉన్నాయి. గతంలో ఎన్నడో శని గ్రహానికి చెందిన ఉప గ్రహాల్లో రెండు గాని, లేదాఅంతకన్నా ఎక్కువగాని పరస్పరం ఢీ కొట్టుకోవడం వల్ల ఈ శకలాలు రూపొంది ఉండవచ్చని శాస్త్రజ్ఞులు భావిస్తున్నారు.

గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పక్కన ఇచ్చిన గళ్లలో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి.

root	k	r	l	i	z	a	r	d	z
hike	r	n	e	k	c	i	h	c	g
nail	e	d	q	a	h	i	z	z	n
lizard	k	a	x	e	s	z	k	d	o
donkey	c	x	m	e	c	t	n	o	y
crayon	a	s	s	k	a	o	a	n	a
chicken	r	r	u	i	n	o	i	k	r
cracker	c	e	w	h	w	r	l	e	c
	k	f	o	r	x	q	u	y	d

దారి చూపండి

క్యారట్ లోపలి నుంచి గేటు బయటికి రావడానికి అక్కడ ఉన్న మూడు దారుల్లో నుండి ఏ దారిలో రావాలో దారి చూపండి.





ఇక్కడ వస్తున్న వ్యక్తి పౌండ్ నుండి బయటకు వచ్చే దారి చూపండి.

మీకు తెలుసా?



ఢాకా నగరంలో చదరపు కిలోమీటర్‌కు 44,500 జనసాంద్రత ఉంటుంది. ఈ భూమిపై అత్యంత రద్దీగా ఉండే నగరం ఢాకా




ఈజిప్టుకన్నా సూడాన్‌లో ఎక్కువ పిరమిడ్‌లు ఉన్నాయి




ఆస్తిని కాపాడుకోవడంకోసం ఎవరినైనా చంపడానికి టెక్సాస్‌లో చట్టం అనుమతిస్తుంది

కింద ఇచ్చిన బొమ్మను రెండవ భాగం పూరించండి.



అంకెలు కలపండి.. రంగులు వేయండి





ఉచితం
హోండా 2 వీలర్
రూ.69,999*
ఫర్నీచర్ కొనుగోలుపై
భారీ డిమాండ్ కారణంగా
పొడిగించబడింది
అమ్మకం
ఆగస్టు 20 వరకు
పొడిగించబడింది
AUG 11-15
5 DAYS SALE
Upto 80% off*
ఉచితం
రూ.19,999*
ఫర్నీచర్ కొనుగోలుపై
లియోనియా రిసార్ట్‌లో
2 రాత్రులు 3 రోజులు బస
చెల్లించండి ₹ 1
డౌన్ పేమెంట్
ఫర్నీచర్ ఇంటికి
తీసుకువెళ్ళండి మిగిలినది
24 EMIలలో చెల్లించండి
బోడుప్పల్
షోరూం ఇప్పుడు
ప్రారంభమయింది
డ్రీమ్‌హోమ్ ప్యాకేజ్ : (21 పీస్‌ల సెట్) బాటమ్ డ్రా స్టోరేజ్‌తో కాట్ + సోఫా 3+2+4 కుర్చీలతో డైనింగ్ టేబుల్ + షూ ర్యాక్ + సెంటర్ టేబుల్ + డ్రెస్సింగ్ మిర్రర్ +3 పీస్‌ల కిచెన్ సెట్ + 6 పీస్‌ల బెడ్ షీట్ సెట్ + ఉచితం హోండా 2 వీలర్
లియోనియో రిసార్ట్‌లో 2 రాత్రులు 3 రోజులు కోసం ఉచిత బస
HOT BUY
EMI ₹ 3,340
MRP ₹ 1,52,998
5 రోజుల ధర
₹ 69,999
బెవర్లి సోఫా : 3 సీటర్ + 2 సీటర్ + దివాన్ + 1 పఫ్ఫీ + సైడ్ టేబుల్ (9 సీటర్) + ఉచితం సెంటర్ టేబుల్
ఉచితం సెంటర్ టేబుల్ మరియు సైడ్ టేబుల్ రూ. 9,000 విలువ గలది
లియోనియో రిసార్ట్‌లో 2 రాత్రులు 3 రోజులు కోసం ఉచిత బస
MRP ₹ 69,998
5 రోజుల ధర
₹ 29,999
EMI ₹ 1,431
వెరోనా సోఫా : రిక్లైనర్ సోఫా సెట్ 3+1+1 (5 సీటర్)
ఆర్ట్ లెదర్ సోఫా 3+1+1
MRP ₹ 79,900
5 రోజుల ధర
₹ 39,999
EMI ₹ 1,908
లియోనియో రిసార్ట్‌లో 2 రాత్రులు 3 రోజులు కోసం ఉచిత బస
మాస్కో టేక్‌వుడ్ సోఫాసెట్ : ప్రీమియం ఫ్యాబ్రిక్‌తో
EMI ₹ 859
3+2 (5 seater)
MRP ₹ 38,500
5 రోజుల ధర
₹ 17,999
3+1+1 (5 seater)
MRP ₹ 42,500
5 రోజుల ధర
₹ 19,999
లండన్: ఎల్ టైప్ సోఫా (7 సీటర్)
లియోనియో రిసార్ట్‌లో 2 రాత్రులు 3 రోజులు కోసం ఉచిత బస
MRP ₹ 65,000
5 రోజుల ధర
₹ 21,999
EMI ₹ 1,050
యాంటియాక్ : సాలిడ్ ఉడెన్ డైనింగ్ టేబుల్
4 సీటర్ (2 కుర్చీలు + 1 బెంచ్)
MRP ₹ 43,500
5 రోజుల ధర
₹ 16,999
6 సీటర్ (4 కుర్చీలు + 1 బెంచ్)
MRP ₹ 47,500
5 రోజుల ధర
₹ 19,999
8 సీటర్ (3 కుర్చీలు + 1 బెంచ్ + ఆర్మ్స్‌తో 2 కుర్చీలు)
MRP ₹ 76,500
5 రోజుల ధర
₹ 29,999
EMI ₹ 810
డైసీ కాట్
గొప్ప ధర
క్వీన్ సైజ్
MRP ₹ 37,998
5 రోజుల ధర
₹ 16,999
కింగ్ సైజ్
MRP ₹ 41,998
5 రోజుల ధర
₹ 18,999
EMI ₹ 811
డైనింగ్ టేబుల్
4 సీటర్
MRP ₹ 30,900
5 రోజుల ధర
₹ 11,999
6 సీటర్
MRP ₹ 40,900
5 రోజుల ధర
₹ 15,999
EMI ₹ 572
జెస్సికా : డైనింగ్ టేబుల్
4 కుర్చీలతో
MRP ₹ 18,500
5 రోజుల ధర
₹ 6,999
6 కుర్చీలతో
MRP ₹ 26,500
5 రోజుల ధర
₹ 10,999
EMI ₹ 334
గాంజెల్స్ : సింగిల్ బెడ్
ఉచితం రూ. 6,000 విలువ గల పరుపు
MRP ₹ 17,995
5 రోజుల ధర
₹ 9,999
EMI ₹ 477
ప్రీమియం క్వాలిటీ వార్డ్‌రోబ్ : మెంబ్రేన్ ఫినిష్
ఎక్స్‌ట్రా లార్జ్ సైజ్
2 డోర్
MRP ₹ 32,500
5 రోజుల ధర
₹ 15,999
కొనండి 1 పొందండి 1 ఉచితం
4 డోర్
MRP ₹ 46,500
5 రోజుల ధర
₹ 26,999
EMI ₹ 763
షూ ర్యాక్
ఫెర్న్ : 2 డోర్
MRP ₹ 3,998
5 రోజుల ధర
₹ 1,999
వీనస్ : 3 డోర్
MRP ₹ 5,998
5 రోజుల ధర
₹ 2,999
సెంటర్ టేబుల్
క్రిస్టల్
MRP ₹ 5,500
5 రోజుల ధర
₹ 1,999
మొనాకో
MRP ₹ 9,500
5 రోజుల ధర
₹ 3,999
Buy 1 Get 1 FREE
మార్చుకోండి
మీ పాత ఫర్నీచర్ 20% వరకు తగ్గింపు
ఏదైనా కాట్ కొనండి & పొందండి పరుపు ఉచితం
ఏదైనా సోఫా సెట్ కొనండి & పొందండి సెంటర్ టేబుల్ ఉచితం
మ. 1.00 గం. లోగా షాపింగ్ చేయండి & ఆశ్చర్యకరమైన బహుమతి పొందండి
An ISO-9001:2008 Certified Company
BANTIA
Furnitures
Affordable Lifestyles Since 1955
ఉ. 11.00 ముందుగా షాపింగ్ చేయండి మరియు పొందండి అదనంగా 20% డిస్కౌంట్ కూపన్ కోడ్‌ను ఉపయోగించండి : Special20 www.bantia.in
సికింద్రాబాద్ : 040-27841562/63/65 కొంపల్లి : 93905 88000 / 27841563 అత్తాపూర్ : 32956006 / 35957007 కూకట్‌పల్లి : 23059000/32943003
ఎ.ఎస్.రావ్ నగర్ : 27141562 / 9393130908 దిల్‌సుఖ్‌నగర్ : 24556877 / 32954004 జూబ్లీహిల్స్ : 27841563/93931 30921 బోడుప్పల్ : 29704550 / 27841562/63

హలో సాక్షి..

సిద్దిపేట:	98665 53321
సిద్దిపేట రూరల్:	90109 09073
సిద్దిపేట అర్బన్:	99859 16666
చిన్నకోడూరు:	97054 44264
నంగునూరు:	97053 47326
బెజ్జంకి:	94405 01027
చేర్యాల:	80961 45250
కొమురవెల్లి:	95055 07605

సాక్షి సిద్దిపేట మన సిద్దిపేట

శనివారం | ఆగస్టు | 19 | 2017





కొమురవెల్లి(సిద్దిపేట): కొమురవెల్లి మండలం కిష్టంపేట బస్టాండ్ సమీపంలో బీటీ రోడ్డుకు ఆనుకుని నిరుపయోగంగా ఉన్న మంచినీళ్ల బావి ప్రమాదకరంగా మారింది. నిత్యం రద్దీగా ఉండే ప్రధాన రహదారికి సమీపంలో ఉండడంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9866553321

న్యూస్ బాక్స్

ప్రభుత్వంపై విమర్శలు తగవు

చిన్నకోడూరు(సిద్దిపేట): ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని విమర్శించడం ప్రతిపక్షాలకు తగదని టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ములకల కనకరాజు, పీఏసీఎస్ చైర్మన్ కీసరి పాపయ్య అన్నారు. శుక్రవారం వారు మాట్లాడుతూ తెలంగాణను సస్యశ్యామలం చేసేందుకు ప్రాజెక్టుల నిర్మాణం తలపెడితే ప్రతిపక్షాలు విమర్శలు చేయడం తగదన్నారు. ప్రాజెక్టులపై అవగాహనలేమితో ప్రతిపక్ష నాయకులు మాట్లాడటాన్ని ప్రజలు గమినిస్తున్నారన్నారు. తెలంగాణలో రైతుల ఆత్మహత్యలు నిర్మూలించాలనే సాహసోపేత నిర్ణయంతో సీఎం కేసీఆర్ మొదటగా సాగు నీటి రంగానికి ప్రాధాన్యం కల్పించారన్నారు. భూ సేకరణలో రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా వారిని ఆదుకుంటూనే దేశంలో ఎక్కడా లేనివిధంగా అభివృద్ధి పనులు చేపడుతున్నారన్నారు. వచ్చే ఖరీఫ్ నుంచి రైతులకు పంట పెట్టుబడుల కింద ఎకరాకు రూ. నాలుగు వేలు అందించేందుకు సర్కారు నిర్ణయించిందన్నారు.

లోకల్ వాయిస్

దారిని బాగుచేయాలి



బెజ్జంకి(సిద్దిపేట): బెజ్జంకి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదుట నుంచి ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే రోడ్డుకు మరమ్మతులు చేయాలి. రోజూ వాహనాల రాకపోకలతో రద్దీగా ఉండే రోడ్డుపై గుంతలు పడి వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేయించి సమస్య పరిష్కరించాలి.

–కొలిపాక రాజు, బీజేపీ నాయకుడు

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో..

మధురస్మృతుల మణిహారం



- ఫొటో ఆల్బమ్– జ్ఞాపకాల సమాహారం
- నేడు ఫొటోగ్రఫీ డే..

కాలంతో పాటే కరిగిపోతున్న మధుర క్షణాలను ఒక్క 'క్లిక్'లో బంధిస్తే అదొక వర్ణశోభితమైన చిత్రం. అలాంటి జ్ఞాపకాలెన్నిటినో కుప్పగా పోసి పొందికగా అమరిస్తే అదో అందమైన ఫొటో ఆల్బమ్.. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా 'సాక్షి' పలు విశేషాలు పాఠకులతో పంచుకుంటోంది.

–చేర్యాల(సిద్దిపేట)

ఆప్తులతో అనుబంధాన్ని పదిలం చేసి, అనుభవాలను, అనుభూతులను భద్రపరిచి గత స్మృతులను తిరిగి కళ్ల ముందు ఉంచుతుంది ఫొటో ఆల్బమ్. మనుషులు దూరమైనా మమతానురాగాల తడియారనీయదు. బాల్యంలో స్నేహితులతో కలిసి చేసిన అల్లరి.. కొత్త బట్టలు వేసి అమ్మానాన్నలు ముచ్చట పడి తీసి దాచుకున్న ఫొటోలు చూసీచూడగానే ముఖం వెలిగిపోతుంది. పుట్టినరోజు, పెళ్లిరోజుల్లో తీసుకున్న చిత్రాలు ఆ ఆనందమయ క్షణాలు జీవితాంతం గుర్తుండేలా చేస్తాయి.

రకరకాల ఆల్బమ్‌లు...

గతంలో ఫొటో ఆల్బమ్‌లలో కొన్నిరకాలే ఉండేవి. ఆధునిక సాంకేతికత అందుబాటులోకి వచ్చాక అభిరుచుల మేరకు అవీ మారుతూ వచ్చాయి. ప్రస్తుతం వందల సంఖ్యలో నమూనాలు అందుబాటులో ఉన్నాయి.

వెబ్ ఆల్బమ్

దూరంగా ఉన్న బంధుమిత్రులతో మధురస్మృతులను పంచుకునేందుకు వెబ్‌ఆల్బమ్ మంచి అవకాశం. ఈ–మెయిల్ ద్వారా, ఆన్‌లైన్‌లో ఇతరులకు పంపేందుకు వెబ్ ఆలబ్మ్ ఎంతో ఉపయోగకరం. ఫేస్‌బుక్, ట్విట్టర్, ఆర్కుట్, పికాస్, ఫ్లికర్ వంటి సైట్లలో వీటి వినియోగం ఎక్కువగా కనిపిస్తుంది.

డిజిటల్ ఆల్బమ్

గతంలో ఫొటోలను ప్రింట్ చేసిన తర్వాత ఆల్బమ్ రూపొందించేవారు. కానీ సాంకేతికత విస్తృతంగా అందుబాటులోకి వచ్చిన ప్రస్తుత తరుణంలో తేలికగా డిజిటల్ ఆలబ్మ్‌లు తయారుచేస్తున్నారు. వెడ్డింగ్ ఆల్బమ్‌లో ఫొటోలు అందంగా ఆకట్టుకుంటున్నాయి. ఇప్పుడిక ఫొటో ప్రింట్‌లతో కూడిన ఆల్బమ్‌లకు కాలం చెల్లినట్లే.. పదేళ్ల నుంచి వెడ్డింగ్ ఆల్బమ్‌లు అధునాతన హంగులు సంతరించుకుంటున్నాయి. డిజిటల్ కెమెరాలతో తీసిన ఫొటోలను ఫొటోషాప్ ద్వారా కావలసిన పరిమాణంలో అందంగా డిజైన్ చేస్తున్నారు. నెట్ ప్రింట్, గ్లాస్ ప్రింట్, మెటాలిక్ ప్రింట్... ఇలా ఎన్నో రకాలు అందుబాటులోకి వచ్చాయి.

స్నాప్ బుకింగ్...

మధుర స్మృతులను క్రమపద్ధతిలో అమర్చుకుని దాచుకోవడమే స్నాప్ బుకింగ్. పుట్టిన రోజు, తొలిసారి బడికెళ్లిన వేళ, పిక్నిక్‌లు, టూర్లు, శుభకార్యాలూ... ప్రతీదీ సంబరమే.. ఆయా సందర్భాల్లో తీయించిన ఫొటోలను క్రమపద్ధతిలో పేర్చి దాచుకోవడమే స్నాప్‌బుకింగ్ ఆల్బ మ్.



ఖరీదైన ఆల్బమ్‌లు...

గతంలో మార్కెట్‌లో నచ్చిన ఆల్బమ్ కొనుగోలు చేసి వాటిలో ఫొటోలను నచ్చినట్లు అమర్చుకునేవారు. కొన్నాళ్లకు అవి రంగులు వెలిసిపోయినట్లయ్యేవి. కానీ, ఇప్పుడు రూపొందిస్తున్న డిజిటల్ ఆల్బమ్‌లతో అమూల్యమైన జ్ఞాపకాలు పదికాలాలపాటు వన్నె తగ్గకుండా పదిలంగా ఉంటున్నాయి. వాటి ఖరీదు కూడా కొంచెం ఎక్కువే.. మధ్యతరగతి కుటుంబాల వారు పెళ్లిల్లలో ఫొటోలు, వీడియోలు, ఆల్బమ్ కోసం రూ.30 వేల నుంచి రూ.50 వేల వరకు వెచ్చిస్తుండగా శ్రీమంతులైతే లక్షల రూపాయలు వెచ్చిస్తున్నారు. సెలబ్రిటీల విషయానికొస్తే ఫొగ్రాఫర్లకు కనీసం రూ.5లక్షల వరకు చెల్లిస్తున్నారంటే అతిశయోక్తి కాదు. కొన్ని ఆల్బమ్‌లు తెరిస్తే మల్లెల సువాసన, మరి కొన్నింటిలో మధురమైన సంగీతం... ఇలా అభిరుచికి తగినట్లు ఆల్బమ్‌లు తయారు చేయించుకుంటున్నారు. అయితే ఆధునికతను అందిపుచ్చుకోవడంలో మాత్రం పాతకాలం ఫొటోగ్రాఫర్లు కొందరు వెనుకబడుతున్నారనే చెప్పాలి.









గ్రామీణ ఫొటో గ్రాఫర్లకు కష్టమే...



ఆల్బమ్ తయారీలో కొత్తదనంతో గ్రామీణ ప్రాంత ఫొటోగ్రాఫర్లు కనుమరుగవుతున్నారు. గతంలో కుటుంబాల ద్వారా ఆర్డర్లు వచ్చేవి. ఇప్పుడంతా సోషల్ నెట్‌వర్క్‌లు, ఆన్‌లైన్ ద్వారానే ప్రచారాలు, బుకింగ్‌లు చేసుకుంటున్నారు. భారీ పెట్టుబడులు పెట్టి కెమెరాలు కొనుగోలు చేయలేక, చిన్నచిన్న ప్రోగ్రాంలు చేస్తూ కాలం వెల్లదీస్తున్నాం. చేర్యాల మండలంలో దాదాపు 40మంది ఫొటోగ్రాఫర్లున్నారు. టెక్నాలజీని అందిపుచ్చుకోలేక స్టూడియోల్లోనే ఫొటోలు తీసుకుంటున్నాం. –మహేందర్‌రెడ్డి, చేర్యాల

వెండితెర



సిద్దిపేటలో..

నేనే రాజు.. నేనే మంత్రి
వెంకటేశ్వరా కళామందిర్
11.15, 2.15, 6.00,9.00.

జయ జానకీ నాయక
శ్రీనివాస్ డీలక్స్
11.15, 2.15, 6.00,9.00

లై
బాలాజీ డీలక్స్ 11.00, 2.00, 6.00, 9.15.

ఫిదా
సీతారామాంజనేయ



బండ్లు, బోనాలు

చేర్యాల(సిద్దిపేట): ఏటా శ్రావణ మాసం చివరి వారంలో నిర్వహించే బండ్లు బోనాల పండుగను చేర్యాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆదివారం సాయంత్రం పోచమ్మ బోనాలతో కార్యక్రమం ముగియనుంది. తొలిరోజు మహంకాళి అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఆప్కో మాజీ చైర్మన్ శ్రీరాములు, ఎంపీపీ శ్రీధర్, సర్పంచ్ అరుణ, ఎంపీటీసీ ఫోరం అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, ఎంపీటీసీ నర్సింగరావు పాల్గొన్నారు.

Zone Guide

పీఆర్టీయూ మండల కమిటీ

చేర్యాల(సిద్దిపేట): పీఆర్టీయూ టీఎస్ చేర్యాల మండల కమిటీని ముస్త్యాల ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడు కొత్త నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికలో మండలాధ్యక్షుడిగా జంగ శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా రాజయ్య, అసోసియేట్ అధ్యక్షుడిగా డాక్టర్ పి.శ్రీనివాస్, మహిళా విభాగం ఉపాధ్యక్షురాలిగా మమత, కార్యదర్శిగా శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో నంగునూరు మండలాధ్యక్షుడు రవిందర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ బిల్లుల వసూలు క్యాంపు

నంగునూరు(సిద్దిపేట): మగ్దుంపూర్, నంగునూరు, అక్కెనపల్లి గ్రామాల్లో శనివారం విద్యుత్ బిల్లుల వసూల్ క్యాంపు నిర్వహిస్తామని విద్యుత్ ఏఈ రియాజ్ అహ్మద్ తెలిపారు. ఉదయం ఎనిమిది గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు ఆయా గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద క్యాంపు నిర్వహిస్తామని చెప్పారు.

కాల్వ నిర్మాణానికి రైతులు సహకరించాలి



నంగునూరు(సిద్దిపేట): రంగనాయక సాగర్ కాల్వ నిర్మాణానికి రైతులు సహకరించాలని సర్పంచ్ నర్సింలు యాదవ్ రైతులకు సూచించారు. శుక్రవారం తిమ్మాయిపల్లిలో జరుగుతున్న పనులను ఆయన ప్రారంభించారు. కోనాయిపల్లి నుంచి తిమ్మాయిపల్లి ద్వారా దానంపల్లి వరకు పనులు జరుగుతాయని తెలిపారు. కాల్వ నిర్మాణంతో నష్టపోతున్న రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని, తవ్వకాలతో సమీప రైతులు ఇబ్బందులు పడకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జలందర్‌రావు, హరీశ్‌రావు, చైతన్య, అమరేందర్, కృష్ణ, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

డయాలసిస్ సెంటర్ ఏర్పాటుపై హర్షం

చేర్యాల(సిద్దిపేట):

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు హర్షణీయమని ఎంపీపీ మేడిశెట్టి శ్రీధర్ అన్నారు. శుక్రవారం స్థానిక కార్యాలయంలో మండలాధ్యక్షుడు అంకుగారి శ్రీధర్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాకు డయాలసిస్ కేంద్రాన్ని మంజూరు చేయించిన మంత్రి హరీశ్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కేంద్రం ఏర్పాటుతో కిడ్నీ వ్యాధి గ్రస్తులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. గతంలో కిడ్నీ వ్యాధి గ్రస్తులు చికిత్స కోసం కార్పొరేట్ ఆస్పత్రుల్లో వైద్యం కోసం లక్షల రూపాయలు ఖర్చు చేసి ఇబ్బందుల పాలయ్యేవారన్నారు. సమావేశంలో ఎంపీటీసీ ఫోరం మండలాధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, టీఆర్ఎస్వీ మండలాధ్యక్షుడు మంగోలు చంటి, నాయకులు హరి, సతీశ్‌గౌడ్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

'పరిహారం చెల్లింపులో వ్యత్యాసమా?'

చిన్నకోడూరు(సిద్దిపేట): రంగనాయకసాగర్ ప్రాజెక్టు నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లింపులో వ్యత్యాసం చూపుతున్నారని, భూములు కోల్పోయిన రైతులందరికి ఒకే విధమైన పరిహారం చెల్లించాలని చంద్లాపూర్ గ్రామానికి చెందిన భూ నిర్వాసితులు శుక్రవారం డిప్యూటీ తహసీల్దార్ రాజిరెడ్డికి వినతిపత్రం అందించారు. తమ భూములను గతంలో 123 జీఓ ప్రకారం తీసుకుని తక్కువ నష్టపరిహారం అందించారని రైతులు వాపోయారు. పక్కగ్రామమైన లింగారెడ్డిపల్లిలో భూములు కోల్పోయిన రైతులకు రూ. 13 లక్షల నష్టపరిహారం చెల్లించారన్నారు. పక్కపక్కనే ఉన్న తమకు ఇంత వ్యత్యాసం చూపడం సరికాదన్నారు. ప్రభుత్వం స్పందించి రంగనాయకసాగర్‌లో భూములు కోల్పోతున్న రైతులందరికి ఒకే విధమైన నష్టపరిహారం చెల్లించాలన్నారు. తమకు జీవనోపాధి కల్పించే ఈత, తాటి వనాలు కోల్పోతున్నామని, చట్టప్రకారం జీవనోపాధి కోసం నష్టపరిహారం లేదా ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు.



డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న రైతులు

పాపన్న జయంతి వేడుకలు



సిద్దిపేటఅర్బన్: సిద్దిపేట మండలం ఇర్కోడులో శుక్రవారం సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో టీఆర్ఎస్ నేత మారెడ్డి రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

బెజ్జంకి(సిద్దిపేట): సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను బెజ్జంకి మండలంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బెజ్జంకి, గుండారం, దాచారం, గుగ్గిల్ల, గాగిల్లాపూర్ గ్రామాలలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేశారు. కేక్ కట్ చేసి ఆయన సేవలను గౌడ సంఘం నాయకులు కొనియాడారు. కార్యక్రమాల్లో గౌడ సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

'నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలి'

కొమురవెల్లి(సిద్దిపేట): వడగండ్ల వానతో నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం అందించాలని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి గన్నబోయిన నర్సింహులు, బీజేవైఎం మండలాధ్యక్షుడు స్వామిగౌడ్ అన్నారు. శుక్రవారం ఐనాపూర్‌లో నిర్వహించిన మండల కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ వడగండ్ల వానతో నష్టపోయిన ఐనాపూర్, గురువన్నపేట, పోసానిపల్లి, తపాస్‌పల్లి, కొమురవెల్లి రైతులకు పరిహారం అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే స్పందించకపోతే ఆందోళన చేస్తామన్నారు. కార్యక్రమంలో ప్రశాంత్, కరుణాకర్, వెంకట్‌గౌడ్, రాందాస్, రాజు, కిషన్, నర్సింహారెడ్డి, కిషన్, భాస్కర్, పరశురాములు, యశ్వంత్, ఆంజనేయులు, రమేశ్ పాల్గొన్నారు.



ఇంటర్వ్యూ





వినోద్
అంశం: వైద్య సూచనలు
వైద్యాధికారి

సాక్షి: ఆరోగ్యకేంద్రంలో ప్రసవాలు ఎన్ని జరిగాయి? సంఖ్య పెరిగేలా ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

వైద్యాధికారి: ఇప్పటి వరకు ఐదు సాధారణ ప్రసవాలు జరిగాయి. గ్రామాల్లో ఆస్పత్రి సిబ్బందితో గర్భిణుల ఇళ్లకు వెళ్లి ఆస్పత్రిలోని వసతులు, ప్రభుత్వ పథకాలను వివరిస్తున్నాం.

సాక్షి: సాధారణంగా ఓపీ సంఖ్య ఎలా ఉంది? సరిపడా మందులున్నాయా?

వైద్యాధికారి: రోజూ వంద నుంచి 150 వరకు ఓపీ ఉంటుంది. అన్ని మందులూ ఉన్నాయి.

సాక్షి: సీజనల్ వ్యాధులపై ప్రజలకు ఎలా అవగాహన కల్పిస్తున్నారు?

వైద్యాధికారి: వైద్య సిబ్బంది గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి సూచనలు చేస్తున్నారు. మురుగునీరు నిలువ ఉన్న చోట్లను గుర్తించి పారిశుద్ధ్య చర్యలపై సూచిస్తున్నారు. ఆహారం, తాగునీటి విషయంలో జాగ్రత్తలను సూచిస్తున్నారు.

సాక్షి: ఎంఆర్ వ్యాక్సిన్స్ వేసేందుకు ఎంత మంది పిల్లలను గుర్తించారు?

వైద్యాధికారి: బెజ్జంకి ఆరోగ్య కేంద్రం పరిధిలో 6వేల400 పిల్లలను గుర్తించగా 900మందికి వ్యాక్సినేషన్ పూర్తయింది. అందరికీ వ్యాక్సిన్ వేస్తాం.

-బెజ్జంకి(సిద్దిపేట)

అంబులెన్స్ బోల్తా: ముగ్గురికి గాయాలు

బెజ్జంకి(సిద్దిపేట): బెజ్జంకి క్రాసింగ్ వద్ద రాజీవ్ రహదారిపై శుక్రవారం కరీంనగర్ వైపు వెళ్తున్న ప్రైవేట్ అంబులెన్స్ ప్రమాదవశాత్తు అదుపు తప్పి బోల్తాపడింది. ఈ సంఘటనలో డ్రైవర్‌తో పాటు మరో ఇద్దరికి స్వల్ప గాయాలు కాగా చికిత్స నిమిత్తం కరీంనగర్ ఆస్పత్రికి తరలించారు. కరీంనగర్ జిల్లా పెగడపల్లి మండలం రాములపల్లెకు చెందిన రాజయ్య ఇటీవల దుబాయిలో మృతిచెందారు. స్వదేశానికి వచ్చిన ఆయన మృతదేహాన్ని హైదరాబాద్ నుంచి ప్రైవేటు అంబులెన్స్‌లో ఆయన బంధువులు లక్ష్మీనారాయణ, రాజేశం స్వగ్రామానికి తరలిస్తుండగా బెజ్జంకి క్రాసింగ్ వద్ద అంబులెన్స్ బోల్తాపడింది. లక్ష్మీనారాయణ చేయి విరగగా.. రాజేశం, డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయని స్థానికులు తెలిపారు.

అభివృద్ధి పనుల కోసమే ఇసుక రవాణా

బెజ్జంకి(సిద్దిపేట): ఇసుక అక్రమంగా రవాణా చేయడం లేదని, అభివృద్ధి పనులు, గృహ అవసరాల కోసమే అనుమతులు తీసుకుని వినియోగిస్తున్నట్లు టీఆర్ఎస్ నాయకుడు, బెజ్జంకి ఎంపీటీసీ సభ్యుడు లింగాల లక్ష్మణ్ స్పష్టంచేశారు. శుక్రవారం బెజ్జంకిలో విలేకరులతో మాట్లాడారు.

ఉపాధ్యాయ సమస్యలపై నిరంతర పోరాటం

నంగునూరు(సిద్దిపేట): ఉపాధ్యాయుల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తామని తపస్ రాష్ట్ర బాధ్యుడు వంగ నర్సిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం సభ్యత్వ నమోదు సందర్భంగా నర్సిరెడ్డి మాట్లాడుతూ పాత పింఛన్ విధానం, సర్వీస్ రూల్స్ అమలు చేయకపోవడంతో ఉపాధ్యాయులకు నష్టం వాటిల్లుతోందన్నారు.





రాయపోలు(దుబ్బాక): హరితహారం కింద నాటుతున్న మొక్కలు ఎండిపోతున్నాయి. మండలంలోని వీరారెడ్డిపల్లి–వడ్డేపల్లి మధ్య నాటిన మొక్కలలో దాదావు యాభై మొక్కల వరకు ఎండిపోయాయి. మొక్కలు నాటిన వెంటనే నీరు పెట్టకపోవడంతో మొక్క లు వాడిపోతున్నాయని ప్రజలు చెబుతున్నారు. –రాయపోల్

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9989066762

ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య

ఎమ్మెల్యే రామలింగారెడ్డి



విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న రామలింగారెడ్డి

దుబ్బాక:దుబ్బాక ఆస్పత్రిలో 5.5 కిలోల బరువుతో జన్మించిన బాల భీముడికి నిష్ణాతులైన వైద్యుల పర్యవేక్షణలోనే వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారని రాష్ట్ర శాసన సభ అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి తెలిపారు. శుక్రవారం ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న తల్లిబిడ్డలను ఎమ్మెల్యే పరామర్శించి, బాల భీముడు యోగా క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అధిక బరువుతో జన్మించిన బాలునికి జన్యుపరమైన లోపాలేమైనా ఉన్నాయన్నా దానిపై ఎమ్మెల్యే ఆరా తీశారు. అలాంటివేమి లేవని డాక్టర్లు తెలిపారని, తల్లిబిడ్డలు ఆరోగ్యంగా ఉన్నారని పేర్కొన్నారు. తల్లిబిడ్డలకు అవసరమైతేనే మెరుగైన వైద్య సేవలు అందించడానికి ఇక్కడి డాక్టర్లు సిద్ధంగా ఉన్నారని, ఆస్పత్రిలో ప్రసవించిన బాలింతలు, ఇతర శస్త్ర చికిత్సలను చేయించుకున్న రోగులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్న డాక్టర్లను ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గుండవెల్లి ఎల్లారెడ్డి, నాయకులు రొట్టె రాజమౌళి, బండి రాజు, కోమటిరెడ్డి భాస్కర్‌రెడ్డి, పడాల నరేశ్ తదితరులు ఉన్నారు.

తొగుట(దుబ్బాక):గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషిచేస్తుందని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, దుబ్బాక ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి తెలిపారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో శుక్రవారం విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యాభివృద్ధికి సీఎం కేసీఆర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని చెప్పారు. అందులో భాగంగా నియోజక వర్గానికి బీసీ గురుకుల పాఠశాలతో పాటు ఉర్దూ మీడియం గురుకుల పాఠశాలలు ప్రారంభించారన్నారు. ఆల స్యంగానైనా మండలానికి కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని మంజూరు కావడంపై సంతోషం వ్యక్తం చేశారు. ఇంగ్లిష్ మీడియంలో విద్యార్థులు పట్టుసాధించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించారు. రోజు తాజా ఆకు కూరలు, కూరగాయలతో బాలికలకు పౌష్టికాహారం అందించాలని ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మికి సూచించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బక్క కనకయ్య, తహసీల్దార్ శ్రీనివాస్‌రావు, ఎంపీడీఓ రాజిరెడ్డి, సర్పంచ్ శ్రీనివాస్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చిలువేరి మల్లారెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ యాదగిరి, నాయకులు తౌడ శ్రీనివాస్, సుతారి రమేష్, దార ప్రకాష్, చిప్ప నర్సింలు, బాలమల్లు ఉన్నారు.

అర్హులందరికి డబుల్ బెడ్ రూం ఇళ్లు

తొగుట(దుబ్బాక):అర్హులైన నిరు పేదలకు ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇళ్లు నిర్మించి అందజేస్తుందని ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి తెలిపారు. మండలంలోని తుక్కాపూర్ మదిర కాశవాడలో ఆయన శుక్రవారం పర్యటించారు. కాశవాడలో సీసీ రోడ్లు నిర్మించేందుకు నిధులు మంజూరు చేశామని వివరించారు. ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు ఇళ్లు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన వివరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్‌రావు, ఎంపీడీఓ రాజిరెడ్డి, సర్పంచ్ శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ కనకయ్య, ఈజీఎస్ ఏపీఓ కిషన్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్లారెడ్డి, నాయకులు నరేందర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వైద్యులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామలింగారెడ్డి

న్యూస్ బాక్స్

బీడీ ప్యాకర్లకు జీవనభృతి చెల్లించాలి



దుబ్బాక:రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న జీవనభృతి పథకాన్ని బీడీ కంపెనీల్లో పని చేస్తోన్న బీడీ ప్యాకర్లకు వర్తింపజేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి గొడ్డుబర్ల భాస్కర్ అన్నారు. శుక్రవారం దుబ్బాక నగర పంచాయతీ పరిధిలోని దేశాయి బ్రదర్స్ కంపెనీలో పని చేస్తోన్న బీడీ ప్యాకర్లతో కలిసి ఆయన నగర పంచాయతీ కార్యాలయంలో జీవనభృతి ఇవ్వాలని వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో తడ్క శ్రీనివాస్, బత్తుల రాజు, అజ్జ కిషన్, బల్ల రమేశ్, చీర్లంచ శ్రీనివాస్, గుండ్ల ఎల్లేందర్, బల్ల కిషన్, రాపెల్లి రవి, గోరింటాల ఆంజనేయులు, బల్ల బాలకృష్ణ, బండారి మహేష్ తదితులు పాల్గొన్నారు.

మోతెలో సుదర్శన యాగం



మిరుదొడ్డి(దుబ్బాక): మండల పరిధిలోని మోతె వేంకటేశ్వరాలయంలో శ్రావణ మాసం 4వ శుక్రవారం సందర్భంగా ఆలయ నిర్వాహకుల ఆధ్వర్యంలో విష్ణు సహస్రనామ సహిత సుదర్శన యాగం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా స్వామి వారికి కుంకుమార్చన, దీపారాధన నిర్వహించారు. అనంతరం జ్ఞాన సరస్వతీ మాత పల్లకీ సేవ చేశారు.

మట్టిరోడ్డును దున్నిన వారిపై చర్యలు తీసుకోవాలి

తొగుట(దుబ్బాక):మహాత్మగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో నిర్మించిన మట్టి రోడ్డును దున్నేసిన వారిపై చర్యలు తీసుకోవాలంటూ ఎంపీడీఓ రాజిరెడ్డికి లింగాపూర్ గ్రామస్తులు శుక్రవారం ఫిర్యాదు చేశారు. గ్రామానికి చెందిన కొత్తపల్లి నర్సయ్య పొలం నుంచి తిమ్మక్కపల్లి రోడ్డు వరకు గతంలో ఉపాధి హామీ పథకంలో మట్టిరోడ్డు నిర్మించారు. అదే గ్రామానికి చెందిన మేడిశెట్టి శ్రీనివాస్ జేసీబీతో రోడ్డును తొలగించి తన భూమిలో కలుపుకున్నాడన్నారు. రైతుల సౌకర్యం కోసం నిర్మించిన రోడ్డును పాడు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.

సర్దార్ పాపన్నను ఆదర్శంగా తీసుకోవాలి



నివాళి అర్పిస్తున్న గౌడ సంఘం నాయకులు

మిరుదొడ్డి(దుబ్బాక):సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకోవాలని సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు బుర్ర లింగంగౌడ్, మిరుదొడ్డి గౌడ సంఘం అధ్యక్షుడు నేరండ్ల వెంకట్ గౌడ్ అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని శుక్రవారం గౌడ సంఘం కమ్యూనిటీ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. పాపన్న చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రజాకారుల నుంచి తెలంగాణ విముక్తి కోసం పోరాటం చేసిన పాపన్నగౌడ్ చిరస్థాయిగా నిలిచిపోతాడని కొనియాడారు. కార్యక్రమంలో వార్డు మెంబర్ నేరండ్ల శ్రీకాంత్ గౌడ్, గౌడ సంఘం నాయకులు చెప్యాల నర్సాగౌడ్, నేరండ్ల యాదాగౌడ్, నేరండ్ల అంజాగౌడ్, నేరండ్ల కిష్టా గౌడ్, నేరండ్ల లింగం గౌడ్, పర్శరాములు గౌడ్, చెన్నె లక్ష్మణ్ ఉన్నారు.

'అభినందన' సభకు తరలిన కుమ్మరులు

దుబ్బాక:శాతవాహనుడైన(కుమ్మరి) తాడూరి శ్రీనివాస్‌కు ఎంబీసీ చైర్మన్‌గా ప్రకటించిన సందర్భంగా సీఎం కేసీఆర్‌కు హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో అభినందన సభను శుక్రవారం నిర్వహిస్తున్నారు. అభినందన సభకు దుబ్బాక మండలం నుంచి వందలాది మంది శాతవాహనులు తరలి వెళ్లారు.భినందన సభకు తరలివెళ్లిన వారిలో సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు దుద్దెడ నర్సింలు, నాయకులు కుమ్మరెంకుల శ్రీనివాస్, కుమార్, రమేష్, తిరుపతి, లింగం, ఉప్పలయ్య తదితరులు ఉన్నారు.

లోకల్ వాయిస్

నిరంతర కరెంట్‌ను సద్వినియోగం చేసుకోవాలి

రాయపోలు(దుబ్బాక):వ్యవసాయరంగానికి ప్రభుత్వం నిరంతర విద్యుత్‌ను అందిస్తుంది. 24 గంటల విద్యుత్ కొన సాగించడం రైతులకు మేలు చేకూర్చే అంశం. కాగా దీన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి. నీరు అవసరమున్నంత సేపు వ్యవసాయ పంపుసెట్లను నడిపించి .. అవసరం లేకుంటే మోటారును బంద్ చేయాలి. లేకపోతే విద్యుత్ వృథాతో పాటు పంపుసెట్లు కూడా పాడైపోతాయి. దీన్ని గుర్తించి రైతులు మసులుకోవాలి.



– కే.శ్రీనివాస్‌రెడ్డి, లైన్‌మెన్, ఆరెపల్లి

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో...



వెండితెర



దుబ్బాక:జయ జానకి నాయక (శ్రీనివాస11.00,2.00,6.009.00
గజ్వేల్:జయ జానకి నాయక 11.00,2.00,6.0,9.0 –సంతోష్
గజ్వేల్: 11.00,2.00,6.00, 9.00 నేనేరాజు నేనే మంత్రి(యాదగిరి)

న్యూస్ బాక్స్

హరితహారాన్ని మరింత వేగవంతం చేయాలి



రాయపోలు(దుబ్బాక):తెలంగాణకు హరిత హారం కార్యక్రమాన్ని మరింత వేగవం తంగా పూర్తిచేయించాలని దౌల్తాబాద్ వ్యవ సాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రణం జ్యోతి అన్నారు. తన దత్తత గ్రామమైన రాయపోలు కొత్తపల్లిలో ఎంపీపీ మంగమ్మ, జెడ్పీటీసీ వీరమణిలతో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో సర్పంచ్ మౌనిక, మండల టీఆర్ఎస్ అధ్యక్షుడు రణం శ్రీనివాస్‌గౌడ్, రాయపోలు కన్వీనర్ వెంకటే శ్వరశర్మ, నాయకులు తిరుపతి, రామస్వా మి గౌడ్, నర్సింలు ఉన్నారు.

పీఆర్టీయూ కార్యవర్గం ఏర్పాటు



రాయపోలు(దుబ్బాక):

పీఆర్టీయూ తెలంగాణ రాయపోలు మండల శాఖ నూతన కార్యవర్గం ఏర్పా టయింది. శుక్రవారం రాయపోలులో ఏర్పాటు చేసిన కార్యవర్గ సమావేశంలో ఈ మేరకు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకు న్నారు. మండలశాఖ అధ్యక్షుడిగా ఎం.ము త్యంరెడ్డి (ఆరెపల్లి, పీఎస్) నియామకమ య్యారు. ప్రధాన కార్యదర్శిగా రాజశేఖర్, అసోసియేట్ అధ్యక్షుడిగా సుభాష్‌చందర్ రెడ్డి, మహిళా ఉపాధ్యక్షురాలిగా శోభారాణి, కార్యదర్శిగా కరుణాకర్‌రెడ్డి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సత్యనా రాయణరెడ్డి, నాయకులు భాగ్యరెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, కరీమొద్దీన్ తదితరులు ఉన్నారు.

జీవాల కనువిందు



తెలంగాణ ప్రభుత్వం గొర్రెల కాపరులకు రాయితీపై జీవాలు అందజేస్తుంది. తొలివిడతలో గ్రామానికి ఆరుగురు చొప్పున ఎంపిక చేసి వారికి జీవాలు అందజేసింది. కాగా పల్లెల్లో ఇదివరకున్న జీవాలతో కలిసి కొత్తగా కొనుగోలు చేసి తీసుకు వచ్చిన జీవాలు కనువిందు చేస్తు న్నాయి. మేతకు అన్నీ కలిసి వెళ్లి ఇలా సందడి చేస్తున్నాయి.
–రాయపోలు(దుబ్బాక)

టీఆర్ఎస్ నాయకుల స్వచ్ఛ భారత్



స్వచ్ఛ భారత్‌లో పాల్గొన్న ఎంపీపీ కవిత

మిరుదొడ్డి(దుబ్బాక): బీజేపీ నాయకుల తీరును నిరసిస్తూ దుబ్బాక ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి ఆదేశాల మేరకు టీఆర్ఎస్ ప్రజాప్రతిని ధులు, కార్యకర్తలు శుక్రవారం మిరుదొడ్డిలోని బొమ్మరాజు చెరువు కట్టపై స్వచ్ఛ భారత్, స్వచ్ఛ తెలంగాణ కార్యక్రమం నిర్వహించారు. చెరువు కట్టపై బీజేపీ పాలక వర్గం వేయించిన చెత్తా చెదారాన్ని తొలగించారు. తట్టలు, పారలు చేతబట్టి చెత్తా చెదారాన్ని తొలగించారు. తొలగించిన చెత్తను ట్రాక్టర్ల ద్వారా సుదూర ప్రాంతాలకు తరలించారు. చెరవు కట్టపై హరితహారంలో నాటిన మొక్కలకు పాదులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ పంజాల కవిత, మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నంట బాపురెడ్డి మాట్లా డుతూ.... దేశ ప్రధాని మోదీ స్వచ్ఛ భారత్ పేరుతో గ్రామా లను శుభ్రంగా ఉంచాలని పిలుపునిస్తే గ్రామాల్లో అధి కారంలో ఉన్న బీజేపీ పాలకులు మాత్రం అపరిశుభ్రంగా మారుస్తున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తుమ్మల బాల్‌రాజు, ఏఎంసీ వైస్ చైర్మన్ వంజరి శ్రీనివాస్, ఉమ్మడి జిల్లాల టెలికం అడ్వయిజరీ కమిటీ సభ్యుడు వల్లాల సత్యనారాయణ, పాలక వర్గం సభ్యులు మొగుళ్ల ఐయ్యేల్లం, ఎంపీటీసీలు గొట్టం భైరయ్య, ధార స్వామి, టీఆర్ఎస్ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

‘డబుల్’తో పేదల జీవితాల్లో వెలుగు



మాట్లాడుతున్న ఎంపీపీ పద్మ

దుబ్బాకరూరల్(దుబ్బాక):అర్హులైన నిరుపేదలందరికి ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇళ్లను నిర్మించి ఇస్తుందని ఎంపీపీ ర్యాకం పద్మ తెలిపారు. శుక్ర వారం దుబ్బాక ఎంపీపీ కార్యాల యంలో సర్వసభ్య సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఇళ్లు లేని వారికి ప్రభు త్వం డబుల్ బెడ్ రూం ఇళ్లను నిర్మించి ఇస్తుందని, దసర పండగకు నూతన ఇళ్లలోకి ప్రవేశం జరుగుతుందన్నారు. మండలంలో పదిహేను గ్రామాల్లో డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణాలను చేపడుతున్నామని తెలిపారు. తహసీల్దార్ అరుణ మాట్లాడుతూ ఈపాస్ ద్వారా అర్హులైన వారికి రేషన్ బియ్యం అందిస్తున్నామన్నారు. భూముల విషయంలో ఏవైన సమస్యలు ఉంటే తహసీల్దార్ కార్యాలయంలో దర ఖాస్తు చేసుకుంటే పరిష్కరిస్తామని తెలిపారు. అదే విధంగా దసర, బతుకమ్మ పండగలకు మహిళలకు ప్రభుత్వం రేషన్ కార్డు ద్వారా చీరలు పంపిణీ చేస్తుందన్నారు. విద్యుత్ ఏఈ సత్యం మాట్లాడుతూ ఎక్కడైన విద్యుత్ సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. కొన్ని చోట్ల రోడ్లు మర మ్మతులు జరగడం వల్ల కరెంట్ స్తంభాలను మార్చడంతో విద్యుత్‌కు అంతరాయం ఏర్పడుతుందన్నారు. విద్యుత్ వైర్లకు చెట్ల కొమ్మలు తగలడం వల్ల విద్యుత్ సమస్యలు వస్తు న్నాయన్నారు. ప్రమాదకరంగా ఉన్న చెట్లకొమ్మలు తొలగిస్తు న్నామన్నారు. ఎక్కడైన విద్యుత్ వైర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు ప్రమా దకరంగా ఉంటే వాటిని అక్కడ నుంచి తొలగించి వేరే చోటుకు మార్చుతామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ లక్ష్మ ణరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్లారెడ్డి, ఆత్మకమిటీ చైర్మన్ సంజీవరెడ్డి, ఎంపీపీ ఉపాధ్యక్షుడు బాణాల శ్రీనివాస్, స్పెషల్ ఆఫీసర్ శ్యామ్‌సుందర్, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

Zone Guide

నేడు మండల సర్వసభ్య సమావేశం

మిరుదొడ్డి(దుబ్బాక): మండల సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీఓ మధు సూదన్ తెలిపారు. శుక్రవారం మిరుదొడ్డిలో ఆయన విలే కరులతో మాట్లాడుతూ... ఉదయం 11 గంటలకు తహసీ ల్దార్ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగే మండల సర్వసభ్య సమావేశానికి ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

నేడు శ్రీ ఎర్రన్నేశ్వరస్వామి దేవాలయ వార్షికోత్సవం

దుబ్బాకరూరల్(దుబ్బాక):దుబ్బాక నగర పంచాయతీ పరిధి లచ్చపేటలో శనివారం శ్రీ ఎర్రన్నేశ్వరస్మామి పునరు ద్ధరణ తృతీయ వార్షికోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వహకులు తెలిపారు. వార్షికోత్సవానికి మండలంలోని భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

నేడు ఫర్నిచర్ అందజేత

మిరుదొడ్డి(దుబ్బాక): మండల పరిధిలోని మోతె ప్రభుత్వ పాఠశాలలకు శనివారం ఈ ఫాం ఇండియా లిమిటెడ్ ఆధ్వ ర్యంలో ఆ సంస్థ సభ్యులు ఉద్యోగుల సహాయ నిధి నుంచి రూ. 2.5 లక్షల విలువైన స్కూల్ ఫర్నీచర్‌తో పాటు విద్యా ర్థులకు స్కూల్ యూనిఫాంలు, టై బెల్టులు, షూలు, నోట్ బుక్స్, క్రీడా సామగ్రి అందించడం జరుగుతుందని మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వంజరి శ్రీనివాస్, సర్పంచ్ కోరంపల్లి విజయలక్ష్మి నాయకులు వెంకట్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఈ కార్యక్రమానికి దుబ్బాక ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు.

ఇంటర్వ్యూ



అబ్బగాని మంగమ్మ
అంశం : మండల అభివృద్ధి
ఎంపీపీ దౌల్తాబాద్



ప్రశ్న: మండల పరిషత్ పరిధిలో అభివృద్ధి ఎలా ఉంది.?

జవాబు: మా పరిధిలోని దౌల్తాబాద్, రాయ పోలు మండలాల్లోని గ్రామాల్లో అభివృద్ధి పనులు జోరుగా సాగు తున్నాయి. ప్రభుత్వం పలు పథకాలతో పల్లెల ప్రగతికి శ్రీకారం చుట్టింది.

ప్రశ్న: మి గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి పనులు జరుగుతు న్నాయి.

ఎంపీపీ: అన్ని గ్రామాల్లో ప్రత్యేక అభివృద్ధి నిధి నుంచి సీసీ రోడ్లు నిర్మిస్తున్నాం. వీటితో పాటు జాతీయ గ్రామీణ ఉపాధిహామీ నిధుల నుంచి సీసీ రోడ్లు వేస్తున్నాం. అలాగే మిషన్‌కాకతీయ, మిషన్ భగీరథ పనులు అన్ని గ్రామాల్లోనూ జరుగుతున్నాయి.

ప్రశ్న: మీరు మండల పరిషత్ నుంచి ప్రత్యేకంగా చేసిందేమిటీ.?

ఎంపీపీ: మండల పరిషత్‌కు కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించడం లేదు. 13వ ఆర్థిక సంఘం కింద తొలి ఏడాది వచ్చిన నిధులతో పలు పాఠశాలల మరమ్మతు, పంపుసెట్లు అందజేశాం. ఆ తర్వాత మండల పరిషత్ నిధులు రాకపోవడంతో ఏమీ చేయలేకపోతున్నాం.

ప్రశ్న: మీరు చైర్మన్‌గా వ్యవహరించే ప్రభుత్వ ఆస్పత్రుల అభివృ ద్ధి తీరు ఎలా ఉంది.?

ఎంపీపీ: మా పరిధిలో రాయపోలు, దౌల్తాబాద్, ఇందుప్రియాల్ పీహెచ్‌సీలు ఉన్నాయి. ఎన్ఆర్‌హెచ్‌ఎం కింద మంజూరైన ఆస్ప త్రి అభివృద్ధి నిధులతో పనులు చేయిస్తున్నాం. రోగులకు ఇబ్బం దులు తలెత్తకుండా వసతుల కల్పనకు కృషిచేస్తున్నాం.

ప్రశ్న: హరితహారం, స్వచ్ఛభారత్‌లలో మీ పాత్ర ఏమిటీ.?

ఎంపీపీ: మొదటి విడత హరితహారం నుంచి మేము ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతున్నాం. ఈ ఏడాది కూడా మొక్కలు నాటించి వాటిని సంరక్షించడంలో ముందుకు సాగుతు న్నాం.
–రాయపోల్(దుబ్బాక)



సిద్దిపేట నుంచి సిర్సనగండ్ల మీదుగా కొండపాక నుంచి హైదరాబాద్ వెళ్లేందుకు ఉన్న బీటీ రోడ్డు ఇటీవల కురిసిన వర్షాలకు గుంతల మయంగా మారింది. ఈ గుంతల్లో వర్షం నీరుతో పాటు పక్కనున్న పొలాల నుంచి నీరు బీటీ రోడ్డుపై ఏర్పడిన గుంతల్లో నిలుస్తోంది. దీంతో జనం తిప్పలు పడుతున్నారు. – కొండపాక

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9010144459

న్యూస్ బాక్స్

డిటెన్షన్ విధానం వద్దు

జగదేవ్‌పూర్(గజ్వేల్):డిటెన్షన్ విధానం వద్దని యూటీఎఫ్ మండలాధ్యక్షులు రాంచంద్రం అన్నారు. శుక్రవారం జగదేవ్‌పూర్‌లో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన డిటెన్షన్ విద్య గ్రామాల్లో పేద విద్యార్థులకు అందని ద్రాక్షని చెప్పారు. 6, 7, తరగతి విద్యార్థులకు డిటేన్షన్ విద్య వల్ల తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. ఈ విధానంతో నష్టపోయేది బడుగు బలహీన వర్గాల విద్యార్థులేనని చెప్పారు. ఫెయిలైనా తర్వాత మళ్లీ చదువాలన్న లక్ష్యం ఏ విద్యార్థులో ఉండదని వివరించారు. ఈ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

'అభినందన' సభకు తరలివెళ్లిన కుమ్మరి సంఘం నాయకులు

గజ్వేల్‌రూరల్ : రాష్ట్ర ఎంబీసీ చైర్మన్‌గా తాడూరి శ్రీనివాస్‌ను నియమించినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కు హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో అభినందన సభ ఏర్పాటు చేశారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమానికి గజ్వేల్ మండల కుమ్మరి సంఘం నాయకులు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. అభినందన సభకు తరలివెళ్లిన వారిలో కుమ్మరి సంఘం గజ్వేల్ మండల అధ్యక్షులు సత్యనారాయణ, రమేష్, యాదగిరి, స్వామి, సంతోష్, చంద్రం, కరుణాకర్, చందు, కృష్ణ, బాల్‌రాజ తదితరులు ఉన్నారు.

మూడో రోజు దీక్షలో 'గ్రామీణ డాక్ సేవక్'లు

గజ్వేల్‌రూరల్ : తపాలా శాఖలో పనిచేస్తున్న గ్రామీణ డాక్ సేవకులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గజ్వేల్ పట్టణంలో చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం మూడో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాలీ చాలని వేతనాలతో తాము ఏళ్ల తరబడి భద్రతలేని ఉద్యోగంలో విధులు నిర్వర్తిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. జీడీఎస్‌లకు 8గంటల పని వర్తింపజేయడంతో పాటు సర్వెంట్ హోదా కల్పించాలని, ఏఐజీడీఎస్‌యూ సూచించిన సవరణలతో సహా జీడీఎస్ కమిటీ రిపోర్టు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా విధుల్లో టార్గెట్‌లు, బలవంతపు పనులు చేయించకూడదన్నారు. ప్రభుత్వం స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో...

'డబుల్' స్లో

- తుప్పుపట్టిన స్టీల్
- ఇష్టారాజ్యంగా కాంట్రాక్టర్లు
- స్థలం సాకుతో పనులు మొదలు పెట్టని అధికారులు
- నీరుగారుతున్న సర్కారు లక్ష్యం

నిలువ నీడలేని నిరుపేదలకు సర్కారు చేయూత నిచ్చేందుకు ప్రతిష్టాత్మకంగా డబుల్ బెడ్ రూం పథకాన్ని ప్రవేశ పెట్టింది. కాని అధికారుల నిర్లక్ష్యం, కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యంతో పనులు ముందుకు కదలడం లేదు.దీంతో డబుల్ పేదలకు అందని ద్రాక్షగానే మిగిలిపోతోంది. సర్కారు అనుకున్న లక్ష్యం నెరవెరడం లేదు. కొన్ని చోట్ల స్థలం దొరక్క పనులు ప్రారంభం కాకపోగా, మరికొన్ని చోట్ల స్థలం అప్పగించినా పనులు ముందుకు సాగడం లేదు. ఇంకొన్ని చోట్ల స్థలం ఫైనల్ చేయడంలో తీవ్ర జాప్యం జరుగుతుంది. –వర్గల్(గజ్వేల్)



అనంతగిరిపల్లిలో 'డబుల్' కోసం తీసిన గోతులు

వర్గల్ (గజ్వేల్):డబుల్ బెడ్‌రూం పథకం అమలు కోసం తొలి విడతగా వర్గల్ మండలంలోని అనంతగిరిపల్లి, గోవిందాపూర్, తున్కిఖాల్సా, సింగాయపల్లి, నాచారం గ్రామాలు ఎంపిక చేశారు. ఇందులో అనంతగిరిపల్లికి 16, గోవిందాపూర్‌కు 8, తున్కిఖాల్సాకు 98, సింగాయపల్లికి 11, నాచారం గ్రామానికి 50 డబుల్ బెడ్ రూం ఇళ్లు మంజూరు చేశారు. మంజూరైన గ్రామాల్లో వెంటనే స్థలం సేకరించి ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలని సీఎం కేసీఆర్ అధికార యంత్రాంగానికి దిశా నిర్దేశం చేసినప్పటికి క్షేత్ర స్థాయిలో అమలుకు నోయుకోలేదు. అనంతగిరిపల్లిలో ఇళ్ల నిర్మాణం కోసం తారురోడ్డు పక్కనే 354 సర్వే నెంబర్‌లో 31 గుంటల ప్రభుత్వ భూమిని సంబంధిత హౌసింగ్ విభాగానికి రెవెన్యూ అధికారులు అప్పగించారు. దాదాపు ఏడాది దాటుతున్నా ఇక్కడ నిర్మాణ పనులు గోతులకే పరిమితమయ్యాయి. పనులు ఇక వేగంగా చేపడతామన్నట్లు కొద్దిపాటి స్టీల్‌ను పడేసి చేతులెత్తేశారు. దీంతో స్టీల్ తుప్పు పట్టి, గడ్డి మొలిచి, పునాది కోసం తవ్విన గోతులు పూడుకుపోయి అధికారుల నిర్లక్ష్యాన్ని కట్టికి కట్టిన్నట్లు చూపెడుతున్నాయి. గోవిందాపూర్‌లో సర్వేనంబర్ 112లో 28 గుంటల స్థలం ఫైనల్ చేసి అప్పగించారు. ఇక్కడ సైతం పనులు మార్కింగ్‌కే (ముగ్గు) పరిమితమయ్యాయి. తున్కిఖాల్సాలో స ర్వే నెంబర్ 671లో 2.37 ఎకరాల భూమిని అప్పగించారు. అక్కడ పనులు ముందుకు సాగడం లేదు. సింగాయపల్లిలో సర్వే నెంబర్ 58లో 30 గుంటల స్థలం ఎంపిక చేసినప్పటికి జిల్లా కలెక్టర్ తిరస్కరించడంతో తాజాగా సర్వే నెంబర్ 35లో ఒక ఎకరం స్థలం ఎంపిక చేశారు. నాచారంలో సర్వేనెంబర్ 141లో 2.30 ఎకరాలు ఎంపిక చేసినప్పటికి ఆ స్థల ం గుండ్లు, బండలతో ఉన్నందున నిర్మాణానికి యోగ్యం కాదని గృహ నిర్మాణ అధికారులు తిరస్కరించారు.



పిచ్చిమొక్కలు పెరిగి తుప్పుపట్టిన స్టీల్

వేగం పెంచుతాం



వర్గల్ మండలంలో తొలివిడతగా 5 గ్రామాల్లో 'డబుల్'ను ప్రభుత్వం మం జూరు చేసిం ది. నాచారంలో అనువైన స్థల ం లేక పోవడంతో అక్కడ ఇళ్ల నిర్మాణానికి అవకాశం లేకుం డా పోయింది. వా రం రోజుల్లో నాచారం మినహా అన్ని గ్రామాల్లో 'డబుల్'నిర్మాణం వేగవంతం చేస్తాం.
–శ్రీనివాస్‌రెడ్డి
(డిప్యూటీ ఈఈ,టీఎస్ ఐడీసీ వర్గల్)

త్వరగా ప్రారంభించాలి



పేదల కోసం నిర్మించే 'డబుల్' ఇళ్లను వేగంగా నిర్మిం చాలి సింగాయపల్లిలో మొదటి విడత 11 ఇళ్లు మంజూరయ్యాయి.
–నర్సింహారెడ్డి(సర్పంచ్, గౌరారం)

మండల టాపర్‌కు మంత్రి సన్మానం



శ్రీనితకు ప్రశంసాపత్రం అందజేస్తున్న మంత్రి హరీశ్‌రావు

కొండపాక(గజ్వేల్):మండలంలోని సిర్సనగండ్ల గ్రామ ప్రభుత్వ హైస్కూలుకు చెందిన విద్యార్థి అంబటి శ్రీనిత 2016–2017 సంవత్సరంలో 10వ తరగతిలో 9.7 జీపీఏను సాధించి మండల టాపర్‌గా నిలిచింది. దీంతో మంత్రి హరీశ్‌రావు శ్రీనితకు ప్రశంసాపత్రం అందజేశారు. ఈ సందర్భంగా హైస్కూల్ ఇన్‌చార్జి హెచ్‌ఎం కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ మండల పరిధిలోని మర్పడ్గ గ్రామానికి చెందిన విద్యార్థి శ్రీనిత సిర్సనగండ్ల గ్రామంలోని హైస్కూల్లో 10వ తరగతి విద్యనభ్యసించి పరీక్షలు రాశారన్నారు. దీంతో మండలంలోని అన్ని ప్రభుత్వ హైస్కూల్ అన్నింటిలో కంటే 9.7 జీపీఏను సాధించి మండల టాపర్‌గా ఉత్తీర్ణతను సాధించారన్నారు. ఈ విషయం తెలుసుకున్న మంత్రి హరీశ్‌రావు శ్రీనితకు ప్రశంసాపత్రం అందజేశారన్నారు. కార్యక్రమంలో విద్యార్థిని తండ్రి శ్రీనివాస్, ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

24 గంటల కరెంట్ వద్దు



కొండపాక(గజ్వేల్):వ్యవసాయ రంగానికి 24 గంటల పాటు త్రీ ఫేస్ కరెంట్ సరఫరా చేయడం వల్ల బోరు మోటార్లు దెబ్బతింటున్నాయి. దీంతో రైతులు అదనపు భారాన్ని మోయాల్సి వస్తోంది. భ ప్రస్తుత భూగర్భజలాలు బట్టి వ్యవసాయ రంగానికి 12 గంటల కరెంట్‌ను రెండు ధఫాలుగా సరఫరా చేస్తే సరిపోతుంది. **–తాటిపాముల భూమాగౌడ్ రైతు . (సిర్సనగండ్ల)**

12
మన గజ్వేల్
సాక్షి
సిద్దిపేట
శనివారం | ఆగస్టు | 19 | 2017



వెండితెర



దుబ్బాక:జయ జానకి నాయకి
(శ్రీనివాస11.00,2.00,6.009.00
గజ్వేల్:(సంతోష్)
జయ జానకి నాయకి
11.00,2.00, 6.00, 9.00
గజ్వేల్: 11.00,2.00,6.00, 9.00
నేనేరాజు నేనే మంత్రి (యాదగిరి)

న్యూస్ బాక్స్

వైభవంగా బొడ్రాయి ప్రతిష్ఠ

జగదేవ్‌పూర్(గజ్వేల్):బొడ్రాయి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం తెల్లవారు జామున తిగుల్‌నర్సాపూర్‌లో బొడ్రాయిని వేద మంత్రాల మధ్య ప్రతిష్ఠ చేశారు. గత రెండు రోజులుగా గ్రామంలో బొడ్రాయి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం తెల్లవారుజామున గ్రామస్తులు ఊరి మధ్యలోని బొడ్రాయిని ప్రతిష్ఠించారు. అనంతరం ఊరి చుట్టూ బలిజల్లారు. బొడ్రాయి ఉత్సవాల్లో సర్పంచ్ రజిత రమేష్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు దేశాయిరెడ్డి లక్ష్మీనరసింహ్మారెడ్డి, మహేశ్, అనిల్, రాజు, శ్రీనివాస్, స్వామి ఉన్నారు.

విద్యార్థులకు మెరుగైన ఉపాధి అవకాశాలు

గజ్వేల్‌రూరల్ : కామర్స్ విద్యార్థులకు రానున్న రోజుల్లో ఉపాధి అవకాశాలు మెరుగ్గా ఉన్నాయని వాణిజ్య పన్నుల సహాయ అధికారి శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం గజ్వేల్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కామర్స్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు జీఎస్టీ(గూడ్స్ అండ్ సర్వీస్ ట్యాక్స్)పై ఒకరోజు వర్క్‌షాప్ నిర్వహించారు. కార్యక్రమంలో సీఏ క్రాంతికుమార్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ. వెంకటేశ్వర్‌రావు, వాణిజ్య విభాగ అధ్యాపక బృందం కరుణ, బాలచంద్రం, లక్ష్మీనర్సయ్య, గోపి, నవీన్, నరేష్‌లతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

మోడల్‌స్కూల్‌లో ప్రవేశాలు

గజ్వేల్‌రూరల్ : గజ్వేల్ పట్టణంలోని బాలికల ఎడ్యుకేషన్ హబ్‌లో గల ఆదర్శ పాఠశాల(మోడల్ స్కూల్)లో 9, 10, ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం తరగతులలో బాలికల విభాగంలో ఖాళీలు ఉన్నాయని పాఠశాల ప్రిన్సిపాల్ గోపి శుక్రవారం తెలిపారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2017–18 విద్యాసంవత్సరానికి గానూ మోడల్‌స్కూల్‌లో ఖాళీగా ఉన్న సీట్లలో అదనపు సంచాలకులు(ఆర్‌ఎంఎస్‌ఏ) ఆదేశానుసారం విద్యార్థినులకు ప్రవేశం కల్పిస్తున్నట్లు తెలిపారు. 9, 10, ఇంటర్ ప్రథమ, ద్వితీయ తరగతులలో ఖాళీగా ఉన్న సీట్లలో రోస్టర్ పద్ధతిలో విద్యార్థులను చేర్చుకోవడం జరుగుతుందని... ఆసక్తిగల విద్యార్థినులు ఈనెల 22లోగా పాఠశాలలో చేరేందుకు ఖాళీగా ఉన్న సీట్లకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. పాఠశాలలో సంప్రదించాలని కోరారు.

మురుగుతో అవస్థలు



నగర పంచాయతీలోని 3వ వార్డు రాజిరెడ్డిపల్లిలోని పోచమ్మగుడి వద్ద మురుగు నీరు వచ్చి చేరడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తుండటంతో మురుగు కాల్వ వ్యవస్థ లేక నీరంతా చేరి కుంటను తలపించేలా తయారవుతోందని... ఈ విషయంలో నగర పంచాయతీ దృష్టి సారించాలని కోరుతున్నారు. –గజ్వేల్‌రూరల్

కేజీవీబీ పాఠశాలలను సందర్శించిన డీఈఓ



విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈఓ కృష్ణారెడ్డి

వర్గల్(గజ్వేల్):వర్గల్ మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల గురుకుల పాఠశాలను శుక్రవారం రాత్రి డీఈఓ కృష్ణారెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. భోజనం తయారీకి వినియోగిస్తున్న కూరగాయల నాణ్యత పరిశీలించారు. భోజనం చేస్తున్న బాలికలతో మాట్లాడారు. వంటలు బాగుంటున్నాయా, చదువు బాగా చెబుతున్నారా అని ఆరా తీశారు. బాగా చదువుకుని గురుకులానికి వన్నె తేవాలని సూచించారు. గురుకుల ప్రత్యేకాధికారిణి రాధికతో మాట్లాడి ఉపాధ్యాయుల వివరాలు, ఇతర అంశాలు తెలుసుకున్నారు. భోజన నాణ్యత, విద్యా భోదనలో ఎంత మాత్రం నిర్లక్ష్యం వహించొద్దని సూచించారు.

ములుగు(గజ్వేల్):మండలంలోని తున్కిబొల్లారం కేజీవీబీ పాఠశాలను సిద్దిపేట జిల్లా విద్యాధికారి(డీఈఓ) కృష్ణారెడ్డి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలోని విద్యార్థులను చదివించి, రాయించి వారి చదువుల తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ పేద విద్యార్థుల అభ్యున్నతి కోసం ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ వెంకటేశ్వర్‌గౌడ్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వాడివేడిగా సర్వసభ్య సమావేశం

జగదేవ్‌పూర్(గజ్వేల్):మండల సర్వసభ్య సమావేశం మధ్యాహ్నం 1:30 గంటలకు సభకు 8 మంది ఎంపీటీసీలు సభకు హాజరయ్యారు. 10 నిమిషాల అలస్యంగా ఎంపీపీ రేణుక సభకు వచ్చారు. ఎంపీపీ రాగానే సభలో ఉన్నా తిగుల్‌నర్సాపూర్ ఎంపీటీసీ శకుంతల లేచి తమకు ఎంపీపీ అన్యాయం చేసిందని దీనికి నిరసనగా సభ నుంచి వెళ్లిపోతనని చెప్పాగా ఆమెకు తొడుగా మిగతా సభ్యులు కూడా మద్దతు పలుకుతూ సభ నుంచి వెళ్లిపోయారు. సభలో అధికారులు తప్పా ప్రజాప్రతినిధుల సీట్లన్నీ ఖాళీగా వెలవెలబోయాయి. వేదికపై ఉన్నా జెడ్పీటీసీ రాంచంద్రం కూడా ఎంపీటీసీ నిరసనకు మద్దతుగా సభను నుంచి బయటకు వచ్చారు. ఎంపీపీ ఉపాధ్యక్షులు వెంకటయ్య, ఎంపీటీసీలు మమత, భాగ్యమ్మ, కోటయ్య, వెంకటయ్య, బాలేషంగౌడ్, మధుసూధన్‌రెడ్డి, కో అప్షన్ సభ్యులు మునీరులు ఉన్నారు. ఈసందర్భంగా రాజీనామ చేసే ప్రసక్తే లేదని ఎంపీపీ చెప్పారు..

విద్యార్థులు క్రీడల్లోనూ సత్తా చాటాలి

గజ్వేల్‌రూరల్ : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ సత్తా చాటాలని లయన్స్ క్లబ్ ఆఫ్ గజ్వేల్‌స్నేహ అధ్యక్షులు ఉప్పల మధు, జోనల్ చైర్మన్ పరమేశ్వరచారి సూచించారు. వరంగల్‌లో జరుగనున్న తెలంగాణ రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ టోర్నమెంటుకు ఉమ్మడి మెదక్‌జిల్లా నుంచి ఎంపికైన విద్యార్థులకు శుక్రవారం నగర పంచాయతీ పరిధిలోని సేయింట్ మేరీస్ పాఠశాలలో లయన్స్‌క్లబ్ ఆఫ్ గజ్వేల్ స్నేహ ఆధ్వర్యంలో క్రీడా దుస్తులు అందజేశారు.కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఇన్నారెడ్డి, లయన్స్‌క్లబ్ జీఎస్‌టీ మెంబర్ గోలి సంతోష్‌కుమార్, వైస్ ప్రెసిడెంట్ విజయభాస్కర్, పీఈటీ సంతోష్, వెంకటేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

సులభ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులను అడ్డుకున్న స్థానికులు

గజ్వేల్‌రూరల్ : గజ్వేల్ పట్టణంలోని సంగాపూర్ రోడ్డు మార్గంలో నిర్మిస్తున్న సులభ్ కాంప్లెక్స్ పనులను స్థానికులు శుక్రవారం అడ్డుకున్నారు. నివాస గృహాల మధ్య సులబ్ కాంప్లెక్స్ నిర్మాణంవల్ల దుర్వాసన వెదజల్లడంతో పాటు వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశముందని ఆరోపించారు. నగర పంచాయతీ అధికారులు ఈ విషయంలో స్పందించి సులభ్ కాంప్లెక్స్‌ను మరోచోట నిర్మించాలని కోరారు. ఈ సందర్భంగా సులభ్ కాంప్లెక్స్‌ను నివాస గృహాల మధ్య నిర్మించవద్దంటూ 'గడా' ఓఎస్డీ హన్మంతరావుకు ఫిర్యాదు చేశారు.

ఈ-పాస్ విధానంలోనే సరుకులు పంపిణీ చేయాలి

గజ్వేల్ : రేషన్ డీలర్లు ఈ–పాస్ విధానంలోనే సరుకులు పంపిణీ చేయాలని డీఎస్‌వో వెంకటేశ్వర్లు సూచించారు. శుక్రవారం గజ్వేల్ మండలం పిడిచెడ్‌లో పౌరసరఫరాల దుకాణంలో ఈ–పాస్ విధానం అమలుతీరును ఆయన పరిశీలించారు. అనంతరం గజ్వేల్‌లోని తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పౌరసరఫరాల శాఖలో ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా ప్రభుత్వం ఈ–పాస్ విధానం తీసుకువచ్చిందన్నారు. ప్రజలకు ఈనెల 25వ తేదీ వరకు రేషన్ దుకాణాల్లో బయోమెట్రిక్ పద్ధతిలో సరుకులు పంపిణీ చేయాలని రేషన్ డీలర్లను ఆదేశించారు. అదే విధంగా 'దీపం' కనెక్షన్లపై ఆరా తీశారు. కార్యక్రమంలో తహసీల్దార్ భిక్షపతి, పలువురు రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

Zone Guide

నేడు డయల్ యువర్ డీఎం

గజ్వేల్‌రూరల్ : జీపీపీ ఆర్టీసీ పరిధిలో ప్రజా రవాణా విషయంలో ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలియజేసేందుకు 'డయల్ యువర్ డీఎం' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న గజ్వేల్–ప్రజ్ఞాపూర్ ఆర్టీసీ డిపో అసిస్టెంట్ మేనేజర్ సురేఖ తెలిపారు. శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ జీపీపీ డిపో పరిధిలో ప్రయాణికులు తమ గమ్యస్థానాలకు రాకపోకలు సాగిస్తున్న సమయంలో ఎదురవుతున్న సమస్యలను ఈ కార్యక్రమం ద్వారా తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. శనివారం ఉదయం 11గంటల నుంచి 12గంటల వరకు 9959226270 నంబరుకు ఫోన్ ద్వారా సమాచారం అందించాలని సూచించారు.

ఆదర్శ పాఠశాల/కళాశాలలో దరఖాస్తుల ఆహ్వానం

కొండపాక(గజ్వేల్):మండల కేంద్రమైన కొండపాకలోని ఆదర్శ పాఠశాల / కళాశాలలో విద్యనభ్యసించేందుకు వివిధ తరగతుల్లో ఖాళీలుగా ఉన్న సీట్లకు దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ వన్నీసా బేగం తెలిపారు. 6వ తరగతిలో 07 ఖాళీలు, 7వ తరగతిలో 12 ఖాళీలు, 8వ తరగతిలో ఏమి లేవు, 9వ తరగతిలో 03 ఖాళీలు, 10 వ తరగతిలో ఏమి లేవు, ఇంటర్‌మీడియట్ ఎంపీసీలో 19 ఖాళీలు, బైపీసీలో 18 ఖాళీలు, సీఈసీలో 09 ఖాళీలు , ఎంఈసీలో 36 ఖాళీలు ఉన్నాయని తెలిపారు. ఆర్ఎంఎస్ఏ ఆదేశాల మేరకు ఆగస్టు 21 వరకు ఆదర్శ పాఠశాలలో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు.

ఇంటర్వ్యూ



పట్టాభిరామారావు
అంశం : అభివృద్ధి పనులు
ఎంపీడీఓ, జగదేవ్‌పూర్

సాక్షి: మండలంలోని ఎన్ని గ్రామలో వైకుంఠధామాల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి.

అధికారి: మండలంలోని 23 గ్రామ పంచాయతీలకు 23 వైకుంఠ ధామాలు మంజూరయ్యాయి. ఒక్కో వైకుంఠధామానికి రూ.20 లక్షల నిధులు విడుదల చేశారు. ఈ నిధులతో వైకుంఠధామం నిర్మాణం, చుట్టూ ప్రహరీ నిర్మాణం చేపట్టడం జరుగుతుంది.

సాక్షి: ఇప్పటి వరకు ఎన్ని గ్రామాల్లో పూర్తి చేశారు. ఎన్ని గ్రామాల్లో పనులు జరుగుతున్నాయి.

అధికారి: మండలంలోని ఇప్పటి వరకు వరదరాజ్‌పూర్, మునిగడప గ్రామాల్లో పూర్తయ్యాయి. మిగతా గ్రామాల్లో నిర్మాణ దశలో ఉన్నాయి. అన్ని గ్రామాల్లో పనులు ప్రారంభించాం. పనుల వేగవంతానికి తగిన చర్యలు తీసుకుంటున్నాం.

సాక్షి: పాఠశాలలో వంట గది నిర్మాణ పనులు జరుగుతున్నాయా.

అధికారి: మండలంలోని మొత్తం 34 ప్రభుత్వ పాఠశాలలకు ఈజీఎస్ ద్వారా వంట గదుల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. చాలా వరకు నిర్మాణ దశలో ఉన్నాయి. కొన్ని చోట్ల పూర్తయ్యాయి. అలాగే పాఠశాలలో నీటి సమస్యపై ప్రత్యేక దృష్టి సారించాం.

సాక్షి: రైతులకు పశువుల పాక పనులు ఎలా నడుస్తున్నాయి.

అధికారి: మండలంలోని పశువుల పాక నిర్మాణ పనులు బాగానే నడుస్తున్నాయి. ఇప్పటి వరకు 35 పశువుల పాక నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. అన్ని గ్రామాల రైతులు పశువుల పాక నిర్మాణం కోసం ఈజీఎస్ అధికారులను సంప్రదించాలి. ఆడిగినా ప్రతి రైతుకు నిధులు మంజూరు చేస్తాం.

సాక్షి: మండలంలో అభివృద్ధి ఎలా ఉంది.

అధికారి: మండలంలోని ప్రస్తుతం సీసీ రోడ్లు, మురుగు కాల్వలు, సీసీ రోడ్ల మరమ్మతు పనులు కొనసాగుతున్నాయి.

–జగదేవ్‌పూర్ (గజ్వేల్)

పారిశుద్ధ్యంపై పట్టింపేది?

పాలకులు మారుతున్నారు. కానీ పల్లెల్లో పారిశుద్ధ్య నిర్వహణ మాత్రం ఎప్పటిలాగే 'చెత్త'గానే ఉంది. ఏ వీధిలో చూసినా గుంతలు, అందులో మురికి నీరే దర్శనమిస్తోంది. వీధుల్లో చెత్త, గడ్డి పేరుకు పోయి విష పురుగులకు, దోమలకు నిలయాలుగా మారుతున్నాయి. పైపు లైన్లు లీకై మంచి నీరు కలుషితమై ప్రజలు రోగాల పాలవుతున్నా మరమ్మతు చేసే నాథుడే కరువయ్యాడు. ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడి ప్రజల ప్రాణాలు కోల్పోతున్నా వైద్య సిబ్బంది గ్రామాల వైపు కన్నెత్తి కూడా చూడటం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

–హుస్నాబాద్‌రూరల్



గాంధీనగర్ బీసీ కాలనీలో వీధికి ఇరువైపుల పెరిగిన గడ్డి

- బజార్ల నిండా గుంతలు, బురద, ఇరువైపులా పిచ్చిమొక్కలు
- రాత్రయితే దోమల వీరంగం
- రోగల బారిన పడుతున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు, పాలక వర్గాలు

పారిశుద్ధ్య నిర్వహణ మరిచిన పాలకులు..

పక్షం రోజులకు ఒకసారి వీధులను శుభ్రం చేయించాలి ్సన పాలకులు ఆ విషయాన్ని పట్టించుకోకపోవడంతో పల్లె వీధుల్లో చెత్త, గడ్డి పేరుకుపోయాయి. అనేక పల్లెల్లో రోడ్లపై గుంతలు పడి బురదమయం అవడంతో నడిచే పరిస్థితి లేదు. పల్లె వాడల్లో వీరంగం చేస్తున్న దోమలతో జ్వరాల భారిన పడిన ప్రజలు వైద్యం కోసం ప్రైవేట్ ఆస్పత్రుల చుట్టూ తిరిగి జేబులు గుల్ల చేసుకుంటున్నారు. గతంలో ఎప్పుడో ఒక సారైనా దోమల నివారణ మందును స్ప్రే చేసిన అధికారులు ఇప్పుడు ఆ విషయాన్నే మరిచి పోయారు. పల్లెల్లోని మురికి కాల్వలను శుభ్రం చేయడం మరిచి పోవడంతో దుర్వాసనతో వీధులు కంపుకొడుతున్నాయి. అధికారులు, పాలక వర్గాలు స్పందించి పల్లెల్లో పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. వైద్య సిబ్బంది సైతం పల్లెలను సందర్శించి ప్రజలకు సలహాలు, సూచనలు ఇచ్చి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది.



రోడ్డు పక్కన నిలిచిన నీరు

బజార్లల్ల ఊడ్చినోళ్లు లేరు..



మా ఇంటి దగ్గరి రోడ్డును ఎన్నాడు ఊడ్వంగ చూడలె. మోకాళ్ళ వరకు గడ్డి పెరిగినా ఎవరు పట్టించుకుంటలె. ఈ వాడల ఉండేటోళ్లం అందరం కలిసి మేమే తేటగ చేసుకుంటున్నం. ఊల్లె ఉన్నా అడవిల ఉన్నట్లే ఉంటన్నం. నల్లా నీళ్లను శుద్ధి చేసుడు అయితే మరిచే పోయిర్రు.

–బాలయ్య, బీసీ కాలనీ

పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టాం..



పల్లెలో పారిశుద్ధ్య పనులు చేపిస్తున్నాం. తాగునీరు ప్రతీవారం పరీక్షించి సరఫరా చేయాలని సిబ్బందికి సూచించాం. నిర్లక్ష్యం వహిస్తే గ్రామ అధికారులపై చర్యలు తీసుకుంటాం. పైపు లైన్లు లీకేజీ అయిన చోట మళ్లీ మర్మతులు చేసి ప్రజలకు సురక్షిత తాగు నీరు అందిస్తాం.

–కొత్త అశోక్‌రెడ్డి, ఎంపీడీఓ

బోరు పోసేదెన్నడు?



హుస్నాబాద్‌రూరల్: మండలంలోని నాగారంలోని ఉమ్మాపూర్ రోడ్డులో ఉన్న బోరు మోటారు ఆరు నెలల నుంచి పని చేయడం లేదు. దీంతో స్థానికులు తాగునీటికి ఇబ్బంది పడుతున్నారు. అధికారులు స్పందించి బోరుకు మరమ్మతులు చేపట్టాలని వారు కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9440945276

న్యూస్ బాక్స్

రైతులకే సబ్సిడీ ట్రాక్టర్లు అందించాం

హుస్నాబాద్: ప్రభుత్వం సబ్సిడీపై అందించిన ట్రాక్టర్లను భూమి ఉండి వ్యవసాయం చేసే రైతులకే అందించామని, అవి వ్యవసాయ, వాటి అనుబంధ పనులకే వినియోగిస్తున్నారని వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ లింగాల సాయన్న శుక్రవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో తెలిపారు. ప్రాజెక్టుల జాప్యం వెనుక కాంగ్రెస్ పెద్దల కుట్రపూరిత ఆలోచన ఉందని, కేసులు వేసిన నలుగురు కాంగ్రెస్ చేసిన కుట్రలో ఇరుక్కున్నారని మాత్రమే మంత్రి హరీశ్‌రావు అన్నారన్నారు. ప్రాజెక్టుకుపై కోర్టుకు వెళ్లిన నలుగురిలో గురాల రాజిరెడ్డి కాంగ్రెస్ పార్టీకి చెందిన విషయం ప్రజలందరికీ తెలుసన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి రూ.1500 కోట్ల ఖర్చు విషయంలో ఎంత మాత్రం అబద్ధం లేదన్నారు. ప్రజాస్వామ్యంలో ఓ టీఆర్ఎస్, ఇంకోసారి కాంగ్రెస్ అధికారంలోకి రావచ్చని, కానీ అంతిమంగా పనిచేసే ప్రభుత్వాలనే ప్రజలు గుర్తుంచుకుంటారన్నారు. గండిపల్లి, గౌరవెల్లి ప్రాజెక్టులను పూర్తి చేయడానికి అన్ని రకాల సహాయ, సహకారాలు అందించాలని ప్రతిపక్ష పార్టీలను కోరారు. ప్రకటన ఇచ్చిన వారిలో టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వంగ వెంకట్రాంరెడ్డి, పట్టణాధ్యక్షుడు అన్వర్, నాయకులు ప్రభాకర్‌రెడ్డి, గాల్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, రవీందర్ ఉన్నారు.

ఉచిత కుట్టు శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

హుస్నాబాద్: స్వామిరామానందతీర్థ గ్రామీణ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు శిక్షణ తరగతులు ప్రారంభించనున్నట్లు ఇన్‌స్ట్రక్టర్ వీ. సునిత శుక్రవారం తెలిపారు. హుస్నాబాద్ పట్టణ, పరిసర గ్రామాల మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఆసక్తి గల మహిళలు 9676612184 నంబర్‌ను సంప్రదించగలరని సూచించారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో...

మాట ఇవ్వండి.. మరుగు దొడ్లుకట్టిస్తాం

- అంగీకార పత్రం ఇస్తే మరుగుదొడ్డి నిర్మించి ఇస్తాం
- ఎంపీపీ భూక్య మంగ
- ప్రజా ప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాలతో సమావేశం



మాట్లాడుతున్న ఎంపీపీ భూక్య మంగ

హుస్నాబాద్‌రూరల్: ఇంటింటికి మరుగు దొడ్లు కట్టుకోనేందుకు మహిళలు ముందుకు రావాలని ఎంపీపీ భూక్య మంగ పిలుపునిచ్చారు. ప్రతీ గ్రామంలో వంద శాతం మరుగు దొడ్లు నిర్మించుకొని హుస్నాబాద్ మండలాన్ని సిద్దిపేట జిల్లాలో ఆదర్శంగా నిలుపాలన్నారు. శుక్రవారం మరుగు దొడ్ల నిర్మాణాలపై హుస్నాబాద్ ఉమ్మడి మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, స్వశక్తి సంఘాల అధ్యక్షులు, సీఏలకు అవగహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ..మరుగు దొడ్డి నిర్మించుకున్న లబ్ధిదారులకు బిల్లులు వెంటనే చెల్లిస్తామని హామీ ఇచ్చారు. మరుగు దొడ్లు నిర్మించుకోని లబ్ధిదారులు అంగీకార పత్రాలు రాసిస్తే అధికారులే స్వయంగా నిర్మించి ఇస్తారన్నారు. ప్రభుత్వం ఇచ్చే రూ. 12,500 ప్రోత్సాహకంలో రూ. 6,500లతో మరుగు దొడ్డి నిర్మాణానికి కావల్సిన సామాగ్రిని సరఫరా చేస్తామన్నారు. మహిళలు మరుగు దొడ్ల నిర్మాణంకు ముందుకు రావాలని చెప్పారు. అనంతరం పలువురు స్వశక్తి సంఘాల మహిళలు మాట్లాడుతూ..గతంలో మరుగుదొడ్లు నిర్మించుకున్న వారికి బిల్లుల చెల్లింపుల్లో నిర్లక్ష్యం చేయడంతో ఎవరూ మరుగు దొడ్లు కట్టుకోవడానికి ముందుకు రావడం లేదన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కొత్త అశోక్‌రెడ్డి, అక్కన్నపేట తహసీల్దార్ రాంచందర్, ఏపీఎంలు శ్రీనివాస్, రాజు, ఏపీఓ వేణుమాధవ్, ఈసీ ప్రభాకర్ పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

అంగన్‌వాడీ కేంద్రాలను పర్యవేక్షించాలి



హుస్నాబాద్‌రూరల్: ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లోని నర్సరీ, ఎల్‌కేజీ పిల్లలనే అంగన్‌వాడీ కేంద్రాల్లో నమోదు చేసి వారికి ఇవ్వాల్సిన బిల్లులను కాజేస్తున్నారు. అధికారులు స్పందించి పిల్లల లెక్క చూసి ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలకు అందిస్తున్న సరుకులు పక్కదారి పట్టకుండా చర్యలు తీసుకోవాలి.

–జీ. శివరాజ్, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు




మన హుస్నాబాద్

సాక్షి సిద్దిపేట

శనివారం | ఆగస్టు | 19 | 2017

వెండితెర



వెంకటేశ్వర థియేటర్:
గౌతమ్‌నంద
వెంకటేశ్వర కళామందిర్:
మాయామాల్
(భీమదేవరపల్లి)
అన్నపూర్ణ టాకీస్:
నక్షత్రం
(ముల్కనూర్)



పొట్లపల్లిలో..
సామూహిక వ్రతాలు..

పొట్లపల్లి స్వయంభూ రాజేశ్వరస్వామి ఆలయంలో శ్రావణ మాసం సందర్భంగా శుక్రవారం ఘనంగా సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ చుక్క శ్రీనివాస్, ఆలయ కమిటీ వైస్ చైర్మన్ మార్క చంద్రయ్య పాల్గొన్నారు.

– హుస్నాబాద్‌రూరల్

రసాభాసగా సర్వసభ్య సమావేశం

- ఎంపీడీఓను కలెక్టర్‌కు సరెండర్ చేస్తూ సభ్యుల తీర్మానం
- సమస్యలు పరిష్కరించాలని సమావేశ మందిరంలోకి చొచ్చుకెళ్లిన సీపీఎం శ్రేణులు



ఎంపీడీఓ కార్యాలయ గుమ్మం వద్ద పడుకొని ఆందోళన చేస్తున్న సీపీఎం నేతలు

మద్దూరు(హుస్నాబాద్): శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వైస్ ఎంపీపీ చల్లా లక్ష్మినర్సింహ్మారెడ్డి అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశం ఆద్యంతం రసాభసగా సాగింది. సమావేశం ప్రారంభం అయిన వెంటనే ఇందిరమ్మ ఇళ్ల నిర్మించుకున్న వారికి ఇప్పటి వరకు బిల్లులు రాలేదని ధర్మారం సర్పంచ్ ఊట్ల నర్సింహ్మారెడ్డి ప్రస్తావించారు. గృహ నిర్మణ శాఖ అధికారులను వేరే శాఖకు బదిలీ చేశారని ఆ అంశం ఇప్పుడు మా పరిధిలో లేదని ఎంపీడీఓ సమాధనం ఇచ్చారు. ఇంతా నిర్లక్ష్యంగా సమాధానం ఎలా ఇస్తవని ఎంపీడీఓపై పలువురు సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం పంచాయతీ రాజ్ ఏఈ వినయ్, ఇన్‌చార్జి ఏపీఓ గణేష్ డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణాలు, ఉపాధి హామీ పనులపై సభకు వివరించారు. ఇసుక కొరతతో మరుగుదొడ్ల బిల్లులు ఆగిపోయాయని, ఉపాధి హామీ కూలీలకు బిల్లులు రావడం లేదని పలువురు సభ్యులు ఇన్‌చార్జి ఏపీఓను నిలదీశారు. అనంతరం ఎంపీడీఓను కలెక్టర్‌కు సరెండర్ చేస్తూ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మాణించారు. ఇంతలోనే మండలంలో నెలకొన్న అనేక సమస్యలను పాలకులను పట్టించుకోవడం లేదని ఆరోపిస్తూ సమావేశ ప్రాంగణంలోకి చొచ్చుకొని వచ్చారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయానికి తాళం వేసి ఆందోళన వ్యక్తం చేశారు. పోలీసుల జోక్యంతో తాళం తీసినా గుమ్మానికి అడ్డంగా పడుకొని నిరసన తెలిపారు. ఎమ్మెల్యే స్పందించాలని డిమాండ్ చేశారు. అనంతరం 21 సమస్యల పరిష్కారాన్ని కోరుతూ ఎంపీడీఓకి వినతి పత్రం అందించారు. వాటి పరిష్కారానికి హామీ ఇవ్వాలని అధికారులతో వాగ్వాదం దిగడంతో ఆందోళన కారులను పోలీసులు బయటకి లాక్కెళ్లారు.

పోలీసులకు ఫిర్యాదు..

అనుమతి లేకుండా సమావేశ మందిరంలోకి వచ్చి సమావేశానికి ఆటంకం కలిగించిన సీపీఎం నాయకులపై చర్యలు తీసుకోవాలని వైస్ ఎంపీపీ చల్లా లక్ష్మినర్సిహ్మారెడ్డి, పలు గ్రామాల సర్పంచ్‌లు ఎంపీటీసీ సభ్యులతో కలిసి ఫిర్యాదు చేశారు. కేసును దర్యప్తు చేస్తున్నామని ఏఎస్‌ఐ విల్సన్ తెలిపారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

హుస్నాబాద్: మండలంలోని పోతారం(ఎస్)లో శుక్రవారం పేకాట ఆడుతున్న రాములు, సతీష్, సదానందం, అయిలయ్య, శంకర్, శ్రీనివాస్‌ను అదుపులోకి తీసుకొని వారి వద్ద ఉన్న రూ. 2,630ను స్వాదీనం చేసుకున్నట్లు ఎస్సై సంజయ్ తెలిపారు. ఎస్‌ఐ వెంట హెడ్‌కానిస్టేబల్ కుమారస్వామి, సిబ్బంది ఉన్నారు.

రేషన్ షాప్‌లో ఇక ఈ పాస్

మద్దూరు(హుస్నాబాద్): మండలంలోని లద్నూర్‌లోని రేషన్ దుకాణాల్లో ప్రభుత్వం ఇటీవల నూతనంగా తీసుకు వచ్చిన ఈ పాస్ విధానాన్ని సర్పంచ్ రజితవెంకటరమణారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు రాపాక పుష్పాబుచ్చిరెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..ఈ విధానం ద్వారా రేషన్ వినియోగదారులకు లబ్ధి చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాజు, వార్డు సభ్యులు బాలు, ఇర్రి రాజిరెడ్డి, పంగ ఎల్లయ్య, రాపెల్లి మంజుల, మరాటీ బాలమణి పాల్గొన్నారు.

ఆత్మవిశ్వాసంతో విజయం

హుస్నాబాద్: ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న విద్యార్థుల్లో అద్భుతమైన శక్తి సామార్థాలు కలిగిన వారున్నారని ప్రముఖ కవి, విమర్శకుడు, రిటైర్డు ప్రిన్సిపాల్ అన్నాడి గజేందర్ రెడ్డి అన్నారు. స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో శుక్రవారం వ్యక్తిత్వ వికాసంపై సమావేశం నిర్వహించారు. పట్టుదల, ఆత్మవిశ్వాసంతో నిరంతరం కృషి చేస్తే విజయశిఖరాలను అందుకొని జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకుంటారని గజేందర్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నల్ల రామ చంద్రారెడ్డి, డి. కరుణాకర్ పాల్గొన్నారు.

పీఆర్టీయూ మండల కార్యవర్గం

కోహెడ(హుస్నాబాద్): పీఆర్టీయూ మండల నూతన కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్షుడు మల్లుగారి ఇంద్రసేనారెడ్డి సమక్షంలో శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎల్లంకి భాస్కర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా దర్శనాల నారాయణ, అసోసియేట్ అధ్యక్షుడిగా బద్దం రాంమనోహర్‌రెడ్డి, మహిళ ఉపాధ్యాక్షుడిగా సంపతి భాగ్య, కార్యదర్శిగా జాలిగం బాబు ఎన్నికయ్యారు. ఎన్నికల పరిశీలకులుగా మల్లారెడ్డి, ఓదేలు కుమార్ వ్యవహరించారు.

ఘనంగా సర్దార్ పాపన్న జయంతి



కోహెడ: పాపన్న చిత్రపటానికి నివాళులర్పిస్తున్న గౌడ సంఘం నేతలు

కోహెడ(హుస్నాబాద్): శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సర్దార్ సర్వాయి పాపన్న 368వ జయంతిని మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముంజ తిరుపతిగౌడ్, ఉల్లి చంద్రమౌళి, ప్రకాశ్, అశోక్, పిల్లి నర్సయ్య, సంపత్, పొన్నం అంజయ్య, సత్యానారాయణ, రమేశ్ పాల్గొన్నారు.

కోహెడరూరల్(హుస్నాబాద్): మండలంలోని శనిగరంలో తాళ్ళపెల్లి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న 367వ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు.

అక్కన్నపేట(హుస్నాబాద్): శుక్రవారం సర్దార్ సర్వాయి పాపన్న 368 జయంతి ఉత్సవాలను మండలంలోని అంతకపేటలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కొయ్యాడ సృజన్‌కుమార్, బండి శ్రీనివాస్, క్రాంతికుమార్, చంద్రమౌళి, రాజయ్యగౌడ్, సత్తయ్య, సతీష్, పర్శరాములు పాల్గొన్నారు.

మద్దూరు(హుస్నాబాద్): మండలంలోని దూల్మిట్టలో జిల్లా కాంగ్రెస్ నేత నాచగోని వెంకట్‌గౌడ్ ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న 367వ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కృష్ణయ్య, పూల కనుకయ్య, రవి పాల్గొన్నారు.

Zone Guide

22 నుంచి మండల స్థాయి క్రీడా పోటీలు

హుస్నాబాద్: ఈ నెల 22 నుంచి 24 వరకు మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు హుస్నాబాద్ ప్రభుత్వ బాలుర ఉన్నత హెచ్‌ఎం బండారి మనీల తెలిపారు. శుక్రవారం పాఠశాలలో ఎస్‌జీఎఫ్ పోటీల నిర్వాహణపై హెచ్ఎంలు, పీఈటీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ..ఈ నెల 22న అండర్ 14, 17 విభాగాల్లో బాల బాలికలకు కబడ్డీ, 23న అండర్ 14, 17 విభాగాల్లో బాలబాలికలకు ఖోఖో, 24న అండర్ 14, 17 విభాగాల్లో బాల బాలికలకు వాలీబాల్ పోటీలను నిర్వహించనున్నట్లు చెప్పారు. 21 సాయంత్రంలోగా ప్రతి పాఠశాల నుంచి రూ.300 ఎంట్రీ ఫీజును బాలికల ఉన్నత పాఠశాల పీడీ వెంకట్‌రెడ్డికి చెల్లించాలని సూచించారు. సమావేశంలో బాలికల ఉన్నత పాఠశాల హెచ్‌ఎం అల్లెంకి రవీందర్, పీఈటీలు శ్రీధర్, శ్రీనివాస్, క్రిష్ణప్రసాద్, భాగ్య, కళావతి, రాజిరెడ్డి, వెంకటస్వామి పాల్గొన్నారు.

నేడు రెడ్డి సంఘం మండల సమావేశం

మద్దూరు(హుస్నాబాద్): మండలకేంద్రంలో రెడ్డి సంఘం కార్యాలయంలో శనివారం ఉదయం 11 గంటలకు మండల రెడ్డి ఐక్యవేదిక సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా రెడ్డి ఐక్యవేదిక సంఘం సలహాదారు ఊట్ల అనిల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ..సమావేశంలో మండల రెడ్డి ఐక్యవేదిక కార్యవర్గంతో పాటు మండల యువత కమిటీని ఎన్నుకోనున్నట్లు చెప్పారు. సమావేశానికి మండలంలోని రెడ్డి కులస్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఆయన కోరారు.

ఇంటర్వ్యూ



సంజయ్
అంశం : గణేష్ నవరాత్రులు
ఎస్‌ఐ, హుస్నాబాద్

ప్రశ్న: వినాయక చవితి ఉత్సవాల్లో శాంతి భద్రల నిర్వహణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

జవాబు: అల్లర్లు, గొడవలు జరుగకుండా అదనపు భద్రత ఏర్పాటు చేస్తున్నాం.

ప్రశ్న: ఉత్సవాల్లో డీజేకు అనుమతులు ఉన్నాయ..?

జవాబు: ప్రజలకు ఇబ్బందులు కలుగవద్దన్న కారణంతో డీజేలకు అనుమతులు ఇవ్వడం లేదు.

ప్రశ్న: ఉత్సవాలు అన్నప్పుడు భక్తి పాటలు వేసుకోవాలి కదా?

జవాబు: భక్తి పాటల కోసం మైక్ సెట్‌కు అనుమతులు ఇస్తాం. సిద్దిపేట ఏసీపీ నుంచి అనుమతి తీసుకోవాలి.

ప్రశ్న: వినాయక మండపాల వద్ద కరెంటు దీపాల ఏర్పాటు ఏమైన ఆంక్షలు ఉన్నాయా?

జవాబు: ఆంక్షలు అంటూ ఏమి లేవు, కానీ విద్యుత్ చౌర్యనికి పాల్పడొద్దు. విద్యుత్ శాఖ అనుమతులు తీసుకొని లైట్స్ ఏర్పాటు చేసుకోవాలి. లేకుంటే మండపాల సమీపంలోని ఇళ్ల నుంచి కరెంట్ తీసుకోవాలి.

ప్రశ్న: ఉత్సవ కమిటీలకు మీరిచ్చే సూచన?

జవాబు: పోలీసు స్టేషన్‌లో మండపం పేరు నమోదు చేసుకోవాలి. మండపాల వద్ద ఎల్లప్పుడు ఒకరు ఉండాలి. మండపాల వద్ద పేకాట ఆడినా, ఇతర ఎలాంటి అసాంఘిక కార్యకలాపలు జరిగినా కఠిన చర్యలు తీసుకుంటాం. ఉత్సవాలు ప్రశాంతంగా జరగడానికి యువత, ఉత్సవాల నిర్వాహకులు పోలీసులకు సహకరించాలి.

–హుస్నాబాద్‌రూరల్